అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

గురువారం 25-4-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 68 | Published from Karimnagar, Rangareddy, Hyderabad, Khammam | 12 పేజీలు | వెల : 6.50

ఈసీని నియంత్రించలేం

వీవీప్యాట్లపై తీర్పును రిజర్వ్ చేసిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ : వీవీప్యాట్ల వెరిఫికేషన్‌కు సంబంధించి దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు బుధవారం తన తీర్పును రిజర్వ్ చేసింది. మరో రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల కమిషన్ పరిధిలోకి వచ్చే ఎన్నికల నిర్వహణలో తాను జోక్యం చేసుకోలేనని స్పష్టం చేసింది. ఈవీఎంలలో నమోదయ్యే ఓట్లను పూర్తి స్థాయిలో వీవీప్యాట్లతో సరిపోల్చాలంటూ ...3లో



రాజీనామా జేబులో పెట్టుకో..



హరీశ్ సవాల్‌కు సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం

కేసీఆర్ మాదిరి మాట తప్పొద్దని సూచన

- ఆగస్టు 15లోగా రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతాం..
- మతం పేరిట రెచ్చగొట్టేటోళ్లకు గుణపాఠం చెప్పాలి
- 'కడియం' నిజాయితీని చూసి పార్టీలో చేర్చుకున్నం.. : సికింద్రాబాద్‌లో దానం నామినేషన్, హన్మకొండ కాంగ్రెస్ జనజాతర సభల్లో సీఎం

కాళేశ్వరం అద్భుతమైతే చర్చకు రా.. కేసీఆర్‌కు రేవంత్ సవాల్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి/ సిటీబ్యూరో/బేగంపేట్

"మామ, అల్లుళ్లు తోక తెగిన బల్లుల్లా ఎగిరిపడుతున్నారు.. రామప్పలోని శివుడి సాక్షిగా, వరంగల్ వేయిస్తంభాల గుడి సాక్షిగా, మేడారం సమ్మక్క సారలమ్మ సాక్షిగా పంద్రాగస్టులోపు రూ.2 లక్షల రుణమాఫీ చేసి తీరుతాం.. రాజీనామా చేయడానికి పత్రాన్ని జేబులో పెట్టుకోవాలి.. కేసీఆర్ మాదిరిగా మాట తప్పొద్దు.." అని మాజీ మంత్రి హరీశ్‌రావు సవాల్‌పై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. ఆనాడు పెట్రోల్ పోసుకున్న తనకు అగ్గిపెట్టె దొరకలేదని చెప్పినట్టు కాదని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం అద్భుతమైతే చర్చకు రావాలని మాజీ సీఎం కేసీఆర్‌కు సవాల్ విసిరారు. బీజేపీ నేతలకు మతపిచ్చి పట్టిందన్నారు. దేవుడు గుడిలో వుండాలె, భక్తి గుండెల్లో వుండాలె.. మతం పేరిట రెచ్చగొట్టేటోళ్లకు గుణపాఠం చెప్పాలన్నారు. బుధవారం సికింద్రాబాద్, హన్మకొండ జిల్లాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల నామినేషన్,జనజాతర సభల్లో సీఎం పాల్గొని ప్రసంగించారు. ప్రధాని మోడీ ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలిస్తాన్నన్నారు.. నేను ...2లో

కేసీఆర్ జైళ్లకు భయపడడు..

- రెండు లక్షల రుణమాఫీ ఎందుకు చేయలేదో చెప్పాలి
- హామీలు అమలు చేయని కాంగ్రెస్ ఓట్లు ఎలా అడుగుతది..?
- బీఆర్ఎస్ 14 సీట్లు గెలిస్తేనే రాష్ట్ర ప్రజలకు న్యాయం
- జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులూ దద్దమ్మలు..
- చక్కగా ఉన్న రాష్ట్రంలో ఉడుముల్లా వచ్చి అవస్థలు : మిర్యాలగూడ బస్సు యాత్రలో మాజీ సీఎం కేసీఆర్
- దారి పొడవునా రైతులతో ముఖాముఖి

...2లో

ఆస్తుల్ని పిల్లలకు దక్కనివ్వరు

- పిట్రోడా 'వారసత్వ పన్ను' వ్యాఖ్యలపై మోడీ విమర్శలు



అంబికాపూర్ (ఛత్తీస్‌గఢ్) : కాంగ్రెస్ నాయకుడు శ్యామ్ పిట్రోడా 'వారసత్వ పన్ను' వ్యాఖ్యల నేపథ్యంలో ఆ పార్టీపై ప్రధానమంత్రి మోడీ ...2లో

మా మ్యానిఫెస్టో చూస్తేనే మోడీకి దడ



...2లో

శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలు కరీంనగర్

IPE APRIL-2024 ఫలితాలలో "శ్రీ చైతన్య" ప్రభంజనం

అత్యధిక మార్కులతో విజయభేరి మ్రోగించిన మా విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలు

COURSES OFFERED: M.P.C | B.P.C | C.E.C | M.E.C

College Codes : 35207, 35222, 35358, 35359

M.RAMESH REDDY, CHAIRMAN

OUR CAMPUSES: CHRISTIAN COLONY | BHAGATHNAGAR | MANKAMMATHOTA | BSNL BUILDING | THIMMAPUR | RAMNAGAR

సీపీఐ(ఎం) వెంటే మేమంతా..

భువనగిరి పార్లమెంట్ అభ్యర్థికి ప్రజల ఘనస్వాగతం

- జనగామ నియోజకవర్గంలో సీపీఐ(ఎం) శ్రేణుల విస్తృత ప్రచారం
- ప్రజల సాధకబాధకాలు విన్న జహంగీర్
- అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా : సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ.జహంగీర్

నవతెలంగాణ-జనగామ/బచ్చన్నపేట

దేశంలో మతోన్మాద బీజేపీకి బుద్ధి చెప్పాలని భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు. బుధవారం జనగామ నియోజకవర్గ పరిధిలో బచ్చన్న పేట మండలం పోచన్నపేట, బచ్చన్నపేట మండల కేంద్రం, గోపాల్ నగర్, కొడ్వటూర్, కేశిరెడ్డిపల్లి, నర్మెట్ట మండల కేంద్రం, జనగామ మండలంలోని ఎర్రగుల్లపాడు, మరిగడి, గానుగు పహాడ్ వడ్లకొండ తదితర గ్రామాల్లో ఇంటింటా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పోచన్నపేటలో ...10లో



మాట్లాడుతున్న ఎండి. జహంగీర్

ఎట్టకేలకు అభ్యర్థుల ఖరారు

- ఖమ్మంకు రఘురామ్‌రెడ్డి,
- కరీంనగర్‌కు వెలిచాల రాజేందర్‌రావు,
- హైదరాబాద్‌కు వలిఉల్లా సమీర్

...10లో

కవిత బెయిల్‌పై తీర్పు రిజర్వ్

మే 7కు విచారణ వాయిదా

...10లో

కేంద్రం తీరుపై తమిళ రైతుల ఆగ్రహం

పంట ధరలపై ఢిల్లీలో ధర్నా

- చనిపోయిన అన్నదాతల పుర్రెలు, ఎముకలతో నిరసన
- డిమాండ్లు నెరవేర్చకపోతే వారణాసిలో మోడీపై పోటీ చేస్తామని హెచ్చరిక

వివరాలు 2లో

అమ్మాయిలదే హవా

ఇంటర్ ఫలితాల్లో వారిదే పైచేయి

- ఫస్టియర్‌లో 60.01 శాతం, సెకండియర్‌లో 64.19 శాతం ఉత్తీర్ణత
- మే 24 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ
- 2 వరకు ఫీజు చెల్లింపునకు అవకాశం

...11లో

TRINITY, The Exemplary of success in Inter Results

కేవలం కరీంనగర్ పట్టణం నుండి రాష్ట్ర స్థాయి అత్యుత్తమ ఫలితాలు సాధించిన.. ట్రినిటీ..

Jr. MPC 468 468 468 468 468 468 468 | Jr. BiPC 438 437 437 437 437 437 | Jr. CEC 487 | Jr. BiPC 485 | Jr. MEC 488

Sr. MPC 992 991 990 990 990 990 990 989 989 989 989 989 988 988 988 988

990 990 990 989 987 987 986 986 986 985 976 957 956 942

MPC : 465 & Above : 69 Students; BiPC : 435 & Above : 17 Students

COLLEGES CODE : 35209, 35217, 35235, 35243

KARIMNAGAR - PEDDAPALLY

Admissions Office : Trinity Prime A/C Campus, Opp: District Court, Karimnagar

For Admissions Contact : KNR : 83860 59999 & PDPL : 85209 11559

TRINITY A/C e-Techno-Colleges Junior Colleges

ALPHORES JUNIOR COLLEGES

SUCCESS always Stands Firm. It's proven A"GAIN" with TOP MARKS in IPE 1st & 2nd YEAR RESULTS 2024

MPC II YEAR 993 993 992 992 991 991 991 991 991 991 991 991 990 990 990 990

BIPC II YEAR 990 990 990 989 990 990 990 990

988 988 988 987 987 | MEC II YEAR 974 974 | CEC II YEAR 978 976 974 & Many More

MPC I YEAR 468 468 468 468 468 468 468 468 468 468 468 468 468 468 468 468

Congratulations ! Victorious ALPHORESIANS — MPC I YEAR 467: 64 ALPHORESIANS

BIPC I YEAR 438 437 437 437 437 437 437 437 437

MEC I YEAR 494 493 493 490 490 | CEC I YEAR 492 491 490

THANKS TO PARENTS & STAFF

KARIMNAGAR ✆ 91335 88857 | HANAMKONDA ✆ 91333 12830 | MANCHERIAL ✆ 91602 64443 | JAGTIAL ✆ 91602 74447 | NIRMAL ✆ 91602 94446 | HYDERABAD ✆ 92468 34441

ప్రమాణం చేద్దాం రా

- రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరిన మాజీ మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

'ఆగస్టు 15 లోపు ఏకకాలంలో రైతు రుణమాఫీ, ఆరు గ్యారంటీలను అమలు చేస్తే నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్త. మళ్లీ పోటీ చేయను. ఒక వేళ అమలు చేయలేకపోతే నువ్వు సీఎం పదవికి రాజీనామా చేస్తావా..?' అని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు. ఆగస్టు 14వ తేదీ అర్ధరాత్రి వరకు గడువు ఇస్తున్నామని స్పష్టం చేశారు. బుధవారం సంగారెడ్డి పట్టణంలోని రెడ్‌లాస్ హోటల్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ విషయాలపై ఎల్లుండి అసెంబ్లీ ఎదుట అమరవీరుల స్థూపం వద్దకు చర్చకు వస్తానని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా రావాలని, హామీలపై అక్కడే ప్రమాణం చేద్దామని అన్నారు. డిసెంబర్ 9న రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు దాటినా రణమాఫీ అమలు కాలేదన్నారు. రుణమాఫీకి సంబంధించిన విధివిధానాలను కూడా తయారు చేసిందిలేదన్నారు. రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేల చొప్పున ఇస్తామని ప్రకటించారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన రైతుబంధు పథకం డబ్బులే ఇంకా అందరికీ ఇవ్వలేదన్నారు. కనీసం కౌలు రైతుల్ని గుర్తించే ప్రక్రియ కూడా జరగట్లేదన్నారు. ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి యాసంగీ సీజన్‌లో రైతుల్ని మోసం చేశారన్నారు. నిరుద్యోగులకు రూ.4 వేల భృతి మాట నీట మూట అయిందన్నారు. రైతుల్ని మోసం చేసిన రేవంత్‌రెడ్డి వారికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ బాధ్యతను గుర్తు చేస్తున్న ప్రతిపక్షాలపై దాడి చేయడం రేవంత్‌రెడ్డి తొండి రాజకీయానికి నిదర్శమన్నారు. ఇచ్చిన హామీల్ని అమలు చేయ చేతకాకపోతే తప్పును ఒప్పుకుని పదవి నుంచి వైదొలగాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జహీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్, జెడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, డీసీసీ వైస్ చైర్మెన్ పట్నం మాణిక్యం, కాసర్ల బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

కేసీఆర్‌ది గోబెల్స్ ప్రచారం

- పదే పదే అబద్ధాలు చెబుతున్నారు : ఉత్తమ్, కోమటిరెడ్డి విమర్శ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

మాజీ సీఎం కేసీఆర్ ఎన్నికల్లో పదే పదే అబద్ధాలు చెబుతూ గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విమర్శించారు. పదేండ్లు ముఖ్యమంత్రిగా పనిచేసి ప్రజలకు తప్పుడు సమాచారాన్ని పంపడం సరికాదని వ్యాఖ్యానించారు. బుధవారం హైదరాబాద్‌లోని సెంట్రల్ కోర్టు హోటల్‌లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఎమ్మెల్యేలు బీఎల్ఆర్ బాలునాయక్, జయవీర్‌రెడ్డి తదితరులతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. కేసీఆర్ అబద్ధాలు చెప్పినా,మంత్రులుగా నిజాలు చెప్పాల్సిన బాధ్యత మాపై ఉందని అభిప్రాయపడ్డారు. పదేండ్లల్లో కేవలం భద్రాద్రి పవర్ ప్లాంట్‌ను మాత్రమే ప్రారంభించి పూర్తిచేశారని అన్నారు. అది కూడా నాసిరకంగా ఉందని ఆరోపించారు. విద్యుత్ విషయంలో ఏడు వేల మెగావాట్ల నుంచి 12 వేల మెగావాట్లకు పెంచామని చెప్పడం పచ్చిఅబద్ధమని చెప్పారు. కాళేశ్వరంకు రిపేర్ చేయిస్తారని కేసీఆర్ అన్నాడనీ, అది ఆయన హయాంలోనే నాశనమైందని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు ఇప్పటివరకు రూ.95 వేల కోట్లు ఖర్చు చేశారనీ, ఇంకా డబ్బు కావాలని అన్నారు. మేడిగడ్డ 2023 అక్టోబరు 21న కుంగిందనీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది డిసెంబరు ఏడున అని గుర్తు చేశారు. కుంగిన 45 రోజులకుగానీ కేసీఆర్ నోరు మెదపలేదని చెప్పారు. ప్రాజెక్టు కుంగిన తర్వాత నీళ్లు వదిలింది బీఆర్ఎస్ ప్రభుత్వమేననీ, కానీ మాపై నెపం నెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 104 ఎమ్మెల్యేల నుంచి 39కి పడిపోయారని వివరించారు. అందులో నుంచి 25 మంది కాంగ్రెస్‌లోకి వస్తున్నారని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క ఎంపీ సీటునూ గెలవలేదని అన్నారు. కృష్ణాజలాల విషయంలో కేసీఆర్ తెలంగాణ ప్రజలను దారుణంగా మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఏపీలో కృష్ణా 811 టీఎంసీలలో ఉంటే, రాష్ట్ర విభజన తర్వాత 299 టీఎంసీలకు ఒప్పుకుని తెలంగాణకు తీరని అన్యాయం చేశారని వివరించారు. కేసీఆర్ ఒప్పందంతో ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాలకు నష్టం జరిగిందన్నారు. కేసీఆర్ హయాంలో 7031 వరి కొనుగోలు కేంద్రాలు పెడితే, కాంగ్రెస్ ప్రభుత్వం 7200 కేంద్రాలు ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. గతేడాది కంటే 15 రోజుల ముందే కొనుగోళ్లు ప్రారంభించినట్టు వివరించారు. ఈ సందర్భంగా పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కేసీఆర్ విమర్శలకు పాయింట్ల వారీగా మంత్రులు మీడియాకు వివరణ ఇచ్చారు.

30న టెన్త్ ఫలితాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో వార్షిక పరీక్షల ఫలితాలు ఈనెల 30న విడుదల కానున్నాయి. గతనెల 18 నుంచి ఈనెల రెండో తేదీ వరకు పదో తరగతి వార్షిక పరీక్షలు జరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా 5,08,385 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. ఇందులో 2,57,952 మంది అబ్బాయిలు, 2,50,433 మంది అమ్మాయిలున్నారు. పదో తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించి విద్యార్థుల జవాబుపత్రాల మూల్యాంకనం (స్పాట్ వాల్యుయేషన్) ప్రక్రియ ఈనెల నాలుగో తేదీ నుంచి ప్రారంభమైంది. రాష్ట్రంలో 18 జిల్లాల్లో 19 మూల్యాంకన కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. ఈనెల 30న పదో తరగతి ఫలితాలను విడుదల చేస్తామని బుధవారం ఇంటర్ వార్షిక పరీక్షల ఫలితాల సందర్భంగా విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం స్పష్టం చేశారు.

మా మ్యానిఫెస్టో చూస్తేనే మోడీకి దడ

(మొదటిపేజీ తరువాయి)

న్యూఢిల్లీ : కాంగ్రెస్ 'విప్లవాత్మక' మ్యానిఫెస్టో చూసి మోడీ భయపడుతున్నారని ఆ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ విమర్శించారు. బుధవారం ఢిల్లీలో కాంగ్రెస్ నిర్వహించిన సామాజిక న్యాయ సదస్సులో గాంధీ మాట్లాడారు. 'కాంగ్రెస్ మ్యానిఫెస్టో మీకు నచ్చిందా? ప్రధాని మోడీ భయాందోళనకు గురికావడం మీరు చూస్తున్నారు. ఇది ఒక విప్లవాత్మక మ్యానిఫెస్టో' అని రాహుల్ అన్నారు. ఎన్నికల సభల్లో అబద్ధాలు చెప్పడం ద్వారా చరిత్ర మారదని రాహుల్ స్పష్టం చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కోట్లాది రూపాయలను కార్పొరేట్లు, కోటీశ్వర్లుకు బదిలీ చేసిందని, ఆ డబ్బులో కొంత మొత్తాన్ని అట్టడగున ఉన్న పేదలకు తిరిగి పంపిణీ చేయాలని కాంగ్రెస్ మ్యానిఫెస్టో చెబుతుందని రాహుల్ వివరించారు. మోడీ కేవలం 22 మందికి ఇచ్చిన 16 లక్షల కోట్లు రూపాయలను దేశంలోని 90 శాతం ప్రజలకు కాంగ్రెస్ తిరిగి ఇస్తుందని రాహుల్ చెప్పారు. దేశంలో ధనవంతుల జాబితాలో ఒబిసి వారు ఎవ్వరూ లేరని గాంధీ గుర్తు చేశారు. 'కుల గణన నాకు రాజకీయం కాదు. నా జీవిత లక్ష్యం' అని రాహుల్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముందుగా కులగణన నిర్వహిస్తామని మరోసారి ఆయన హామీ ఇచ్చారు.

కేంద్రం తీరుపై తమిళ రైతుల ఆగ్రహం

న్యూఢిల్లీ : పంటల ధరలు, నదుల అనుసంధానంపై కేంద్రంలోని మోడీ సర్కారుకు వ్యతిరేకంగా తమిళనాడుకు రైతులు దేశరాజధాని న్యూఢిల్లీలో ఆందోళనకు దిగారు. సుమారు 200 మంది రైతులు జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపారు. ఆందోళనకారులు.. ఆత్మహత్యలకు పాల్పడిన రైతుల పుర్రెలు, ఎముకలను తీసుకెళ్లి నిరసనలో ప్రదర్శించారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని మోడీ సర్కారు హామీ ఇచ్చినా.. పంటలకు మాత్రం ధరలు పెంచటం లేదని రైతులు ఆరోపించారు. 2019 ఎన్నికల సమయంలో పంటల లాభాలను రెట్టింపు చేస్తామనీ నదులను అనుసంధానం చేస్తామని ప్రధాని ప్రకటించారని నేషనల్ సౌత్ ఇండియన్ రివర్ ఇంటర్‌లింకింగ్ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అయ్యకన్ను ఒక ఆంగ్ల వార్త సంస్థతో మాట్లాడుతూ చెప్పారు. "మేము ప్రధానికి వ్యతిరేకం కాదు. ఏ రాజకీయ పార్టీతోనూ సంబంధం కలిగి లేము. మాకు ప్రధాని సహాయం కావాలి" అని అయ్యకన్ను అన్నారు. ముందుగా తమను నిరసనకు అనుమతించలేదనీ, తర్వాత కోర్టు నుంచి అనుమతి పొందామని రైతులు ఆరోపించారు. "మనం ప్రజాస్వామ్య దేశంలో జీవిస్తున్నాం. తమిళనాడుకు చెందిన రైతులు గతంలోనూ జంతర్ మంతర్ వద్ద ఇదే తరహాలో నిరసనలు చేపట్టారు. పుర్రెలు, ఎముకలతో రైతులు చేపట్టిన ఆందోళన ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

రాజీనామా జేబులో పెట్టుకో..

(మొదటిపేజీ తరువాయి)

పార్లమెంటులో ప్రశ్నిస్తే 7 లక్షల ఉద్యోగాలిచ్చినట్టు చెప్పిండ్రు. విదేశాల్లో నల్లధనముంది, దాన్ని తెచ్చి ప్రతి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తానన్నడు.. వరంగలోళ్లకు ఎవరి ఖాతాలోనన్న రూ.15 లక్షలు పడ్డయా ?" అని వరంగల్ సభలో సీఎం ప్రశ్నించారు. లేదు.. లేదంటూ సభికులు సమాధానమిచ్చారు. నల్ల చట్టాలు తెచ్చి రైతులను అదానీకి తాకట్టు పెట్టే ప్రయత్నం చేస్తే ఢిల్లీ సరిహద్దుల్లో రైతులంతా పెద్దఎత్తున ఉద్యమిస్తే జాతికి మోడీ క్షమాపణ చెప్పాల్సి వచ్చిందని గుర్తు చేశారు. రాష్ట్ర విభజన చట్టంలో కాజీపేటకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఖమ్మానికి బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ మంజూరు చేస్తే మోడీ వచ్చాక అమలు చేయలేదన్నారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీని మహారాష్ట్ర లాతూరుకు తరలించారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేండ్లలో ఏమీ చేయలేని బీజేపీ నేతలు ఇప్పుడు ఓట్లు అడగటానికి వస్తున్నారని, జాగ్రత్తగా ఉండాలని ఓటర్లకు సూచించారు.

కాళేశ్వరంపై చర్చకు రా..

కాళేశ్వరం ప్రాజెక్టు అద్భుతమైతే చర్చకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్‌కు సవాల్ విసిరారు. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ మందేసి గీశాడో.. మందు దిగాక గీశాడోగానీ అది కూలిపోయిందన్నారు. అసెంబ్లీకి రాని ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ నిన్న నాలుగు గంటలు టీవీ స్టూడియోలో కూర్చున్నారని, సిగ్గుండాలన్నారు. "నీవు కట్టిన మేడిగడ్డ మేడిపండైంది, సుందిళ్ల సున్నమైంది.. కాంగ్రెస్ కట్టిన నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు చూడండి ఎలా వున్నాయో" అని అన్నారు.

భూములను మింగే అనకొండ 'అరూరి'

బీఆర్ఎస్ నుంచి పోటీ చేసి మొన్న చిత్తుగా ఓడిపోయిన మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్.. వేషం మార్చుకొని బీజేపీ అభ్యర్థిగా వస్తున్నారని.. మళ్లీ ఆయన్ను గెలిపిస్తే అనకొండై మీ భూములను మింగుతారని సీఎం ఎద్దేవా చేశారు. భూములు ఆక్రమించే అరూరి రమేష్ కావాలో, పేదలకు వైద్యం అందించే కడియం కావ్య కావాలో తేల్చుకోవాలని పిలుపునిచ్చారు.

'కడియం' నిజాయితీని చూసే చేర్చుకున్నం..

కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీని సంప్రదించలేదని, తానే స్వయంగా ఆయన్ను సంప్రదించానని, అలాంటి నిజాయితీపరుడుంటే ఆయన అనుభవాన్ని రంగరించి మంచి పాలన అందించొచ్చని కాంగ్రెస్‌లో చేర్చుకున్నామని సీఎం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తే వరంగల్ ప్రజలు కొండా సురేఖను ఎమ్మెల్యేగా గెలిపించారని, మరో ఆదివాసీ ఆడబిడ్డ సీతక్కను ఎమ్మెల్యేగా చేశారని, ఇప్పుడు వారిద్దరూ మంత్రులుగా వున్నారన్నారు. అదేవిధంగా మరో ఆడబిడ్డ డాక్టర్ కడియం కావ్యను ఆశీర్వదించి పార్లమెంటుకు పంపితే ప్రజల తరపున తన గళాన్ని విప్పి ఏం చేయనుందో ఈ సభలో ఆమే స్వయంగా చెప్పారని అన్నారు. రాహుల్‌గాంధీ ప్రధానయ్యే అవకాశం వచ్చిందని, ఇక్కడ కావ్యను ఎంపిగా గెలిపించి రాహుల్‌గాంధీని ప్రధానిని చేయాలని కోరారు.

వరంగల్‌కు వరాల జల్లు

వరంగల్ నగరానికి ఇండస్ట్రియల్ కారిడార్, చెత్త నుంచి విద్యుదుత్పత్తి ప్లాంట్ ఏర్పాటు, మామునూరు విమానాశ్రయం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేస్తానని సీఎం హామీ ఇచ్చారు. కడియం శ్రీహరి అనుభవంతో ఎస్సారెస్పీ మొదటి, రెండో దశ, దేవాదుల ప్రాజెక్టు పనులు పూర్తి చేసి ప్రతి ఎకరాకూ సాగునీరందిస్తామన్నారు. టెక్స్‌టైల్స్ పార్కును అభివృద్ధి చేసి చేనేత కార్మికులకు ఉపాధి కల్పిస్తామన్నారు. హన్మకొండ జిల్లా మడికొండలో నిర్వహించిన జనజాతర సభకు హన్మకొండ డీసీసీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అధ్యక్షత వహించగా.. మంత్రులు శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, సీతక్క, సీఎం సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, యశస్వినీరెడ్డి, కెఆర్.నాగరాజు, సిట్టింగ్ ఎంపి పసునూరి దయాకర్, మహ్మద్ రియాజ్, తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి.శ్రీనివాసరావు, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు సిహెచ్.రంగయ్య, హన్మకొండ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి, సింగారపు ఇందిర, ఝాన్సీరెడ్డి, ఇనుగాల వెంకట్రాంరెడ్డి, దొమ్మాటి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే మూసీలో వేసినట్టే..

2004 సికింద్రాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో దత్తాత్రేయను ఓడించి అంజన్ కుమార్‌ను ఎంపీగా గెలిపించారని, అప్పటి చరిత్రను పునరావృతం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి దానం నాగేందర్ నామినేషన్ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే రాబోతున్నదన్నారు. సికింద్రాబాద్ నుంచి ఎంపీగా ఏ పార్టీ గెలుస్తదో అదే పార్టీ కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసే ఆనవాయితీ ఉందని చెప్పారు. ఆనాడు సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ జెండా ఎగరడంతో కేంద్రంలో సోనియమ్మ నాయకత్వంలో తమ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. మళ్లీ 20 ఏండ్ల తర్వాత ఆనాటి రోజులను పునరావృతం చేయడానికి దానం నాగేందర్ గెలవబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. దానం గెలిచి కేంద్ర ప్రభుత్వంలో కీలక బాధ్యత నిర్వహిస్తారని చెప్పారు. సికింద్రాబాద్‌లో బీజేపీ అభ్యర్థులు గెలిచినా, కేంద్ర మంత్రులైనా హైదరాబాద్‌కు చేసిందేమీ లేదన్నారు. గోదావరి, కృష్ణా జలాలను హైదరాబాద్‌కి తీసుకొచ్చింది కాంగ్రెస్సేనని, ఈ విషయంపై చర్చపెడదామని.. ఇందుకు కేటీఆర్ సిద్ధమా అన్ని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు మంచోడే కానీ, కేసీఆర్‌ను నమ్ముకుంటే ఆయన మునిగినట్టేని, అతని పరువు తీయడానికే సికింద్రాబాద్ అభ్యర్థిగా నిలబెట్టారన్నారు. పద్మారావు నామినేషన్‌కు కేసీఆర్, కేటీఆర్ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. సికింద్రాబాద్ టికెట్‌ను బీజేపీకి తాకట్టుపెట్టారని ఆరోపించారు. బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే మూసీలో వేసినట్టేనన్నారు. మత చిచ్చుపెట్టి ఎన్నికల్లో గెలువాలని బీజేపీ చూస్తోందని విమర్శించారు.

బీఆర్ఎస్ రెండు ఎంపీ సీట్లు గెలిచినా.. పదవికి రాజీనామా

- కేసీఆర్ జగన్‌తో కుమ్మక్కై ప్రాజెక్టులను ఎండబెట్టిండు
- పంద్రాగస్టులోపు రుణమాఫీ చేయకుంటే తప్పుకుంటా..
- మాట నిలబెట్టుకుంటే డొక్కు కారును అమ్మి షెడ్లో కూర్చుంటావా కేసీఆర్ : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సవాల్
- రఘువీర్‌రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపు
- ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ మనుగడ ప్రశ్నార్థకం : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ప్రజా సమస్యలు పరిష్కరించడంలో బీజేపీ విఫలం
- ఇండియా కూటమిలో భాగంగా కాంగ్రెస్‌కు మద్దతు : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి
- సీపీఐ(ఎం), సీపీఐ మద్దతు కోరిన రఘువీర్ రెడ్డి
- ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ రెండు ఎంపీ సీట్లు గెలిచినా తన మంత్రి పదవికి రాజీనామా చేస్తా. కేసీఆర్ జగన్‌తో కుమ్మక్కై ప్రాజెక్టులను ఎండబెట్టిండు. పంద్రాగస్టులోపు రుణమాఫీ చేయకుంటే రాజీనామా చేస్తా.. మేము మాట నిలబెట్టుకుంటే డొక్కు కారును అమ్మి షెడ్డులో కూర్చుంటావా కేసీఆర్" అని రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాజీ సీఎం కేసీఆర్‌కు సవాల్ విసిరారు. నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గడియారం చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం కమీషన్ల కోసం కాళేశ్వరం కట్టి ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రాజెక్టులను ఎండబెట్టిందని విమర్శించారు. నెహ్రూ, ఇందిరాగాంధీ లాంటివారు నాగార్జునసాగర్, శ్రీశైలం లాంటి ప్రాజెక్టులను కట్టి లెఫ్ట్ కెనాల్ ద్వారా నీరు అందించి ఆదుకుంటే.. జగన్మోహన్ రెడ్డితో కుమ్మక్కైన కేసీఆర్ ప్రాజెక్టులను ఎండబెట్టారని ఆరోపించారు. 10 సంవత్సరాలు మంత్రిగా పనిచేసిన పైసా పని చేయని పనికిమాలిన వాని గురించి మాట్లాడానని మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని ఉద్దేశించి ఫైర్ అయ్యారు. టీన్యూస్ ఛానల్‌లో ఎవరూ చూడాలని టీవీ9కి వచ్చి నాలుగు గంటలసేపు కేసీఆర్ మాట్లాడారని ఎద్దేవా చేశారు. బిడ్డ కడిగిన ముత్యంలా బయటికి వస్తుందంటున్న కేసీఆర్.. అసలు ఆడవాళ్లు మద్యాన్ని అమ్ముతారా అని ప్రశ్నించారు.

10 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు, ఇల్లు అయినా ఇచ్చారా అని ప్రశ్నించారు. ఆగస్టు 15లోపు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, మహిళలకు 2500 రూపాయలను ఇవ్వబోతున్నామని తెలిపారు. సీఎంతో పాటు మంత్రులమంతా టీమ్‌గా పని చేస్తున్నామని, పదేండ్లు అధికారంలో ఉంటామని, సీఎం రేవంత్ రెడ్డినే ఉంటారని అన్నారు. రెండేండ్లలో ప్రతి ఊరునూ బంగారంలా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఇక్కడ పోటీలో ఎవరూ లేరని, పోటీ అంటే స్వర్గంలో ఉన్న రావి నారాయణరెడ్డినే అని వ్యాఖ్యానించారు. గతంలో ఆయనకు పట్టం కట్టినట్టు అత్యధిక మెజార్టీతో రఘువీర్ రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు.

పౌరసరఫరాలు, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి సీఎం అర్హత ఉందంటూ భువనగిరిలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో తాను ఏకీభవిస్తున్నట్టు చెప్పారు. మంత్రి కోమటిరెడ్డి కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చి రూ.700 కోట్లతో రింగ్ రోడ్డు నిర్మాణం, రూ.280 కోట్లతో ఆర్ అండ్‌బీ రోడ్ల నిర్మాణం, రూ.400 కోట్లతో నల్లగొండ మున్సిపాలిటిని అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. నల్లగొండలో బీఆర్ఎస్, బీజేపీకి డిపాజిట్ దక్కదన్నారు. మోడీ నాయకత్వంలో ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ మనుగడ ప్రశ్నార్థకమేనన్నారు. కేసీఆర్ హయాంలో నిర్లక్ష్యానికి గురైన ఎస్ఎల్బీసీ, డిండి, బీ వెల్లెంలతో పాటు పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చెప్పారు. ఎన్నికల తర్వాత అవసరమైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు ఇస్తామని తెలిపారు. మిల్లర్లు తక్కువ ధరకు వడ్లను కొనుగోలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ.. ఇండియా కూటమిలో భాగంగా బీజేపీ ఓటమి లక్ష్యంగా.. కాంగ్రెస్‌కు ఇక్కడ మద్దతు ఇస్తున్నామని చెప్పారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో బీజేపీ పూర్తిగా విఫలమైందని, ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటీకరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలలో మార్పులు చేసిందని, ఉపాధి హామీ నిధులను తగ్గించిందని చెప్పారు. దేశ ప్రధాని స్వయంగా మతాల మధ్య విద్వేషాలు పెంచేలా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటన్నింటినీ ప్రజలు గమనించి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

నామినేషన్ సందర్భంగా ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి సీపీఐ(ఎం), సీపీఐ మద్దతు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కుందూరు జానారెడ్డి, రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు బాలు నాయక్, బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జైవీర్ రెడ్డి, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, సూర్యాపేట జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, నల్లగొండ మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ జైళ్లకు భయపడడు..



(మొదటిపేజీ తరువాయి)

నవతెలంగాణ-మిర్యాలగూడ

జైళ్లకు, తాటిమట్టలకు కేసీఆర్ భయపడడని, అలా భయపడితే ఈనాడు తెలంగాణ వచ్చేదా అని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేపట్టిన బస్సు యాత్ర (పోరుబాట) బుధవారం సాయంత్రం నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో ప్రారంభమైంది. పట్టణంలోని వై జంక్షన్ వద్ద కేసీఆర్ బస్సు యాత్రకు గులాబీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. రాజీవ్ చౌక్ వద్ద జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. 15 ఏండ్లపాటు పోరాడి తెలంగాణ తెచ్చుకున్నామని, నీళ్లు.. నిధులు.. నియామకాలపైనే ప్రధానంగా పోరాటం చేశామని అన్నారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు నీళ్ల కోసమే పోరాటం చేస్తున్నామని చెప్పారు. 1956 నుంచి ఇప్పటి వరకు తెలంగాణకు ప్రధాన శత్రువు కాంగ్రెస్ పార్టీనే అని విమర్శించారు. 58 సంవత్సరాల కాలంలో తెలంగాణ ఏపీలో కలిపి గోస పెట్టిందన్నారు. దారి పొడవునా అక్కడక్కడా రైతులతో ముచ్చటించారు. రైతుల సమస్యలను తెలుసుకున్నారు. రైతులు కేసీఆర్‌కు తమ బాధలు చెప్పుకున్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నాక 18 సార్లు పంటలు పండించుకున్నామని, ఏనాడూ నీళ్ల కోసం గోస పడలేదని, సాగర్ ప్రాజెక్టులో నీళ్లు లేకపోయినా కాళేశ్వరం ద్వారా నీళ్ళు తెచ్చుకుని పంటలు పండించుకున్నామని కేసీఆర్ చెప్పారు. సక్కగా ఉన్న తెలంగాణలో ఉడుముల్లా వచ్చి మనకు అవస్థలు తెచ్చిపెడుతున్నారని అన్నారు. అధికారం నుంచి కేసీఆర్ పక్కకు పోగానే కాంగ్రెస్ ప్రభుత్వం నాగార్జున్ సాగర్ ప్రాజెక్టును కేఆర్ఎంబీకి అప్పగించి తెలంగాణ రైతులకు తీరని అన్యాయం చేసిందని విమర్శించారు. జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు దద్దమ్మలుగా ఉన్నారని ప్రాజెక్టును కేఆర్ఎంబీకి అప్పగిస్తున్నా కనీసం మాట్లాడ లేదని ఆరోపించారు. తెలంగాణ వచ్చాక మొదటిసారి పంటలు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అడ్డగోలుగా 420 హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, ఆ హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులు పెడుతోందని విమర్శించారు. రైతుబంధు ఉంటదో.. ఊడుతదో తెలియదని, గతంలో రెప్పపాటు పోని కరెంటు ఇప్పుడు ఉండటం లేదని అన్నారు. మిషన్ భగీరథను ఎందుకు నడిపించలేకపోతున్నారో ప్రజలకు చెప్పాలన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ డిసెంబర్ 9న చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రకటించిందని, ఇప్పటి వరకు ఎందుకు చేయలేదో చెప్పాలని అన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామని ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి మాట మారుస్తున్నారన్నారు. హామీలు అమలు చేయని, నీళ్లు ఇవ్వలేని కాంగ్రెస్ ఓట్లు ఎలా అడుగుతదని ప్రశ్నించారు. ప్రజలకు, కాంగ్రెస్‌కు మధ్య పంచాయితీ జరుగుతోందని, అది కేసీఆర్ ద్వారానే పరిష్కారం అవుతుందని చెప్పారు. మళ్లీ మన రాజ్యమే వస్తుందని బంగారు తెలంగాణ సాధించుకున్నంత వరకు నిద్రపోనని చెప్పారు.

పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ 14 ఎంపీ సీట్లు గెలిస్తే ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిస్తేనే ప్రభుత్వం మెడలు వంచి హామీలు అమలు చేయిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కరావు, కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లగొండ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పర్యటనలో ప్రమాదం

- ముందు కారు బ్రేక్ వేయడంతో ఒకదానినొకటి ఢీకొన్న వాహనాలు
- పాక్షికంగా దెబ్బతిన్న బీఆర్ఎస్ శ్రేణుల కార్లు

నవతెలంగాణ-వేములపల్లి

మాజీ సీఎం కేసీఆర్ మిర్యాలగూడ పర్యటన సందర్భంగా ముందు కారు అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో ఒకదానినొకటి ఢీకొని ఎనిమిది కార్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఈ ఘటన నల్లగొండ జిల్లా వేములపల్లి మండల కేంద్రంలో అద్దంకి నార్కట్‌పల్లి రహదారిపై బుధవారం జరిగింది. వివరాల్లోకి వెళితే.. మిర్యాలగూడ రోడ్‌షోలో పాల్గొనేందుకు కేసీఆర్ బయలుదేరిన క్రమంలో.. ఆయన వెనకాలే వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణుల వాహనాల్లో ముందు ఉన్న కారు సడన్ బ్రేక్ వేయడంతో వెనుకగా వస్తున్న ఎనిమిది కార్లు ఒకదానినొకటి ఢీకొన్నాయి. దాంతో కార్ల ముందు భాగం పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు.

మిమ్మల్ని వదలరు..

(మొదటిపేజీ తరువాయి)

తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ప్రజల ఆస్తులు, హక్కులు హరించాలని కాంగ్రెస్‌కు 'ప్రమాదకరమైన ఉద్దేశాలు' ఉన్నాయని, పిట్రోడా వ్యాఖ్యలతో ఇవి బయటకు వచ్చాయని మోడీ ఆరోపించారు. ఛత్తీస్‌గఢ్‌లోని సుర్గుజా జిల్లాలో అంబికాపూర్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో బుధవారం మోడీ పాల్గొన్నారు. 'కాంగ్రెస్ యొక్క ప్రమాదకరమైన ఉద్దేశాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ఇప్పుడు వారి నుంచి 'వారసత్వపు పన్ను' ఆలోచన బయటకు వచ్చింది' అని విమర్శించారు. రాహుల్ గాంధీ సలహాదారే ఈ విషయాన్ని బహిరంగంగా వెల్లడించారని అన్నారు. 'మీరు బతికిఉన్నంతవరకూ పన్నులతో వేధించే కాంగ్రెస్, మీ జీవితం ముగిసిన తరువాత కూడా మిమ్మల్ని వదిలి పెట్టదు. వారసత్వ పన్ను విధించి మీ ఆస్తులను, మీ పిల్లల హక్కులను లాక్కోవాలనుకుంటుంది' అని మోడీ విమర్శించారు. 'సామాన్య భారతీయులు వారి వారి ఆస్తులను వారి పిల్లలకు ఇవ్వడం కాంగ్రెస్‌కు ఇష్టం లేదు' అని మోడీ చెప్పారు. 'వారి నుంచి నిన్ననే ఈ ప్రకటన వచ్చినా.. వారికి ఈ ఆలోచన ఎప్పటి నుంచో ఉంది' అని మోడీ ఆరోపించారు. 'కాంగ్రెస్ దృష్టి కేవలం మీ రిజర్వేషన్‌పైనే కాదు, మీ సంపాదన, మీ ఇండ్లు, దుకాణాలు, భూములపై కూడా ఉంది. ప్రతి ఒక్కరి ఆస్తులపై ఎక్స్‌రే నిర్వహిస్తామని కాంగ్రెస్‌కు చెందిన 'షెహజాదా' (రాహుల్ గాంధీని ఉద్దేశించి) చెప్పారు. మన తల్లులు, సోదరీమణులు కలిగి ఉన్న ఇల్లు, అల్మారాతో పాటు దేశంలోని ప్రతి కుటుంబాన్ని కాంగ్రెస్ పరిశీలిస్తుంది, మా ఆదివాసీలు గిరిజనుల ఆభరణా లను ధరిస్తారు. వారి నుంచి మంగళసూత్రం కూడా కాంగ్రెస్ నాయకులు లాగేసుకుంటారు' అని మోడీ విమర్శించారు.మన దగ్గర దోచుకుని ఎవరికి పంచుతారో తెలుసా?' అని మోడీ ప్రశ్నించారు.

బహిరంగ ప్రకటన
(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016 లోని సెక్షన్ 102 క్రింద)
వై.ఎస్.చౌధరి యొక్క రుణదాతలు శ్రద్ధ వహించుటకు

ఇందుమూలంగా ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016లోని సెక్షన్ 102 క్రింద ప్రచురణను ఇవ్వడమేమనగా మెసర్స్ స్ప్లెండిడ్ మెటల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ (కార్పొరేట్ డేటార్)కు వ్యక్తిగత హామీదారు విషయంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాచే దాఖలుచేసిన సిపి (ఐబి)నెం.118/95/హెచ్‌డిబి/2021 తేది.18.04.2024నాటి ఉత్తర్వు (కాపీ 22.04.2024న అందుబాటులోకలదు) ఆధారంగా శ్రీ.వై.ఎస్.చౌధరి తండ్రి జనార్దన్ రావు, ఇ.నెం.8-2-269/5/29, రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034 వారికి వ్యతిరేకంగా ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ప్రారంభమైనదిగా కోడ్ యొక్క సెక్షన్ 95 క్రింద ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ విషయంలో గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ ఆదేశించింది.

శ్రీ.వై.ఎస్.చౌధరి యొక్క రుణదాతలను వారి క్లెయింలను రుజువు మరియు మద్దతు పత్రాలతో ఎలక్ట్రానికల్లీ రూపంలో లేదా కొరియర్, స్పీడ్ పోస్టు లేదా రిజిస్టర్డు లెటర్ ద్వారా 16.05.2024న లేదా ముందుగా దిగువ ఇవ్వబడిన చిరునామాలో రిజొల్యూషన్ ప్రొఫెషనల్ వారికి దాఖలుచేయాలి.

క్ర.సం.	వ్యక్తిగత హామీదారు యొక్క వివరాలు	
1.	వ్యక్తిగత హామీదారు పేరు	శ్రీ వై.ఎస్.చౌధరి
2.	వ్యక్తిగత హామీదారు చిరునామా	ఇ.నెం.8-2-269/5/29, రోడ్ నెం.2, బంజారా హిల్స్, హైదరాబాద్-500034
3.	ఇన్సాల్వెన్సీ ప్రారంభ తేది	18.04.2024 (కాపీ 22.04.2024న అందుబాటులో ఉంది)
4.	వ్యక్తిగత ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ యొక్క ముగింపు అంచనా తేది	19-10-2024
5.	క్లెయింలు దాఖలుచేయుటకు చివరి తేది	16-05-2024
	రిజొల్యూషన్ ప్రొఫెషనల్ వివరాలు	
6.	రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌గా వ్యవహరిస్తున్న ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్ వారి పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబరు	మాగిలి మధుసూధన రెడ్డి Reg.No. IBBI/IPA-001/IP-P00843/2017-2018/11427 AFA: AA1/11427/02/291024/106193 Valid up to 29-10-2024
7.	బోర్డులో నమోదు చేసినట్లు రిజొల్యూషన్ ప్రొఫెషనల్ పేరు మరియు ఇ-మెయిల్	ఎంఎంఆర్ లయన్ కార్స్, 4వ అంతస్తు, హెచ్ఎస్ఆర్ ఉడెన్ రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. Email: mmreddyandco@gmail.com Mob. No. 9848271555
8.	రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌తో సంప్రదింపులకు ఉపయోగించబడు చిరునామా & ఇ-మెయిల్	ఎంఎంఆర్ లయన్ కార్స్, 4వ అంతస్తు, హెచ్ఎస్ఆర్ ఉడెన్ రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. Email: rppgsplendid@gmail.com

గమనిక: ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియు ఏదేని ఇతర వర్తించు చట్టాల యొక్క నియమాలను అనుసరించి తప్పుడు లేదా తప్పుత్రోవ పట్టించు క్లెయిం దాఖలుచేయుట జరిమానాలు విధించబడతాయి లేదా జైలు శిక్షకు దారితీయును.

మాలిగి మధుసూధన రెడ్డి
రిజొల్యూషన్ ప్రొఫెషనల్
తేది: 25-04-2024
ప్రదేశం: హైదరాబాద్
Reg.No. IBBI/IPA-001/IP-P00843/2017-2018/11427
AFA: AA1/11427/02/291024/106193 Valid up to 29-10-2024

బహిరంగ ప్రకటన
(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016 లోని సెక్షన్ 102 క్రింద)
శ్రీ శ్రీనివాస రాజా గొట్టుముక్కల యొక్క రుణదాతలు శ్రద్ధ వహించుటకు

ఇందుమూలంగా ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016లోని సెక్షన్ 102 క్రింద ప్రచురణను ఇవ్వడమేమనగా మెసర్స్ స్ప్లెండిడ్ మెటల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ (కార్పొరేట్ డేటార్)కు వ్యక్తిగత హామీదారు విషయంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాచే దాఖలుచేసిన సిపి (ఐబి)నెం.119/95/హెచ్‌డిబి/2021 తేది.18.04.2024నాటి ఉత్తర్వు (కాపీ 22.04.2024న అందుబాటులోకలదు) ఆధారంగా శ్రీ.శ్రీనివాస్ రాజా గొట్టుముక్కల్, తండ్రి క్రిష్ణంరాజు, ఫ్లాట్ నెం.405, వైట్ హౌస్ 8-2-674/2ఎ, రోడ్ నెం.13, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034 వారికి వ్యతిరేకంగా ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ప్రారంభమైనదిగా కోడ్ యొక్క సెక్షన్ 95 క్రింద ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ విషయంలో గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ ఆదేశించింది.

శ్రీ.శ్రీనివాస్ రాజా గొట్టుముక్కల్ యొక్క రుణదాతలను వారి క్లెయింలను రుజువు మరియు మద్దతు పత్రాలతో ఎలక్ట్రానికల్లీ రూపంలో లేదా కొరియర్, స్పీడ్ పోస్టు లేదా రిజిస్టర్డు లెటర్ ద్వారా 16.05.2024న లేదా ముందుగా దిగువ ఇవ్వబడిన చిరునామాలో రిజొల్యూషన్ ప్రొఫెషనల్ వారికి దాఖలుచేయాలి.

క్ర.సం.	వ్యక్తిగత హామీదారు యొక్క వివరాలు	
1.	వ్యక్తిగత హామీదారు పేరు	శ్రీ శ్రీనివాస్ రాజా గొట్టుముక్కల
2.	వ్యక్తిగత హామీదారు చిరునామా	ఫ్లాట్‌నెం.405, వైట్ హౌస్ 8-2-674/2ఎ, రోడ్ నెం.13, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034
3.	ఇన్సాల్వెన్సీ ప్రారంభ తేది	18.04.2024 (కాపీ 22.04.2024న అందుబాటులో ఉంది)
4.	వ్యక్తిగత ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ యొక్క ముగింపు అంచనా తేది	19-10-2024
5.	క్లెయింలు దాఖలుచేయుటకు చివరి తేది	16-05-2024
	రిజొల్యూషన్ ప్రొఫెషనల్ వివరాలు	
6.	రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌గా వ్యవహరిస్తున్న ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్ వారి పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబరు	మాగిలి మధుసూధన రెడ్డి Reg.No. IBBI/IPA-001/IP-P00843/2017-2018/11427 AFA: AA1/11427/02/291024/106193 Valid up to 29-10-2024
7.	బోర్డులో నమోదు చేసినట్లు రిజొల్యూషన్ ప్రొఫెషనల్ పేరు మరియు ఇ-మెయిల్	ఎంఎంఆర్ లయన్ కార్స్, 4వ అంతస్తు, హెచ్ఎస్ఆర్ ఉడెన్ రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. Email: mmreddyandco@gmail.com Mob. No. 9848271555
8.	రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌తో సంప్రదింపులకు ఉపయోగించబడు చిరునామా & ఇ-మెయిల్	ఎంఎంఆర్ లయన్ కార్స్, 4వ అంతస్తు, హెచ్ఎస్ఆర్ ఉడెన్ రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. Email: rppgsplendid@gmail.com

గమనిక: ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియు ఏదేని ఇతర వర్తించు చట్టాల యొక్క నియమాలను అనుసరించి తప్పుడు లేదా తప్పుత్రోవ పట్టించు క్లెయిం దాఖలుచేయుట జరిమానాలు విధించబడతాయి లేదా జైలు శిక్షకు దారితీయును.

మాలిగి మధుసూధన రెడ్డి
రిజొల్యూషన్ ప్రొఫెషనల్
తేది: 25-04-2024
ప్రదేశం: హైదరాబాద్
Reg.No. IBBI/IPA-001/IP-P00843/2017-2018/11427
AFA: AA1/11427/02/291024/106193 Valid up to 29-10-2024





మోడీ ప్రభుత్వ నయవంచక విశ్వరూపం

పదేండ్ల పాలనలో పది రంగాలలో వైఫల్యం బట్టబయలు చేసిన 'ఇద్దెలు కర్నాటక'

న్యూఢిల్లీ : పది సంవత్సరాల నరేంద్ర మోడీ పాలనలో బీజేపీ నయ వంచక విశ్వరూపం బయటపడింది. కాషాయ ప్రభుత్వం అన్ని రంగాలలో ప్రజలకు వైఫల్యాలనే రుచిచూపింది. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వారిని వెన్నుపోటు పొడిచింది. దేశాన్ని అథోగతిలోకి నెట్టేసింది. మోడీ ప్రభుత్వ పది సంవత్సరాల నిరంకుశ పాలనలో జరిగిన పది నమ్మకద్రోహాలపై 'ఇద్దెలు కర్నాటక' అనే స్వతంత్ర పౌర సమాజ వేదిక ఓ నివేదికను రూపొందించింది. బీజేపీ ప్రభుత్వ పాలనలో సామాన్యుల జీవితాలు దుర్భరంగా మారిపోయాయి. నిత్యావసరాల ధరలు ఆకాశంతో పోటీ పడుతూ పైపైకి ఎగబాకుతున్నాయి. అదే సమయంలో ప్రజల ఆదాయాలు పడిపోతున్నాయి. రుణభారం పెరుగుతోంది. భవిష్యత్తు అగమ్యగోచరంగా కన్పిస్తోంది. మోడీ కార్పొరేట్ స్నేహితులు అదానీ, అంబానీల సంపద మాత్రం ఇరవై రెట్లకు పైగా పెరిగింది. వారిద్దరూ ఇప్పుడు ప్రపంచ సంపన్నుల జాబితాలో స్థానం సంపాదించారు. అక్రమ సంపాదన ద్వారా బీజేపీ కూడా ప్రపంచంలో అతి పెద్ద సంపన్న పార్టీగా ఆవిర్భవించింది. నిరంకుశంగా వ్యవహరిస్తున్న కాషాయ పార్టీ కులం, మతం పేరుతో దేశ ప్రజాస్వామిక విలువలన్నింటినీ ధ్వంసం చేస్తోంది. విద్వేషాలను వ్యాపింపజేస్తూ, హింసకు పాల్ప డుతూ, వేధింపులకు దిగుతూ సమాజంలో వాతావరణాన్ని కలు షితం చేస్తోంది. దేశాన్ని పాలించాల్సిన వారే ఇప్పుడు జాతిని నాశనం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మోడీ ప్రభుత్వ పది సంవత్సరాల పాలనలో పది అతి పెద్ద నమ్మకద్రోహాలను ప్రజల ముందు ఉంచేందుకు 'ఇద్దెలు కర్నాటక' ప్రయత్నించింది. ఆ నయవంచనలు 'నవ తెలంగాణ' పాఠకుల కోసం ప్రతి రోజూ ఒక్కొక్కటిగా అందజేస్తున్నాము.



బీజేపీ హామీలు

తాను అధికారంలోకి వస్తే నల్ల ధనాన్ని వెలికితీస్తానని, ద్రవ్యోల్బణాన్ని తగ్గిస్తానని బీజేపీ హామీలు కురిపించింది. నిత్యావసరాల ధరలను కిందికి దించుతామని, ఇంధన ధరలు తగ్గిస్తామని, దారిద్ర్యరేఖకు దిగువనున్న అన్ని కుటుంబాలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందజేస్తామని వాగ్దానం చేసింది. అయితే ఈ హామీలలో ఏ ఒక్కటి అమలుకు నోచుకోలేదు.

జరిగిందేమిటి?

గత పదేండ్లలో నిత్యావసరాల ధరలు రెట్టింపయ్యాయి. కొన్నింటి ధరలు అంతకంటే ఎక్కువగానే పెరిగాయి. 2014లో రూ.410 ఉన్న వంటగ్యాస్ ధర ఇప్పుడు రూ.906కు చేరింది. లీటర్ డీజిల్ ధర రూ.62 నుండి రూ.93కు, పెట్రోల్ ధర రూ.72 నుండి రూ.106కు, పొద్దుతిరుగుడు నూనె ధర రూ.80 నుండి రూ.160కి, కిలో గోధుమ పిండి ధర రూ.35 నుండి రూ.60కి, కందిపప్పు ధర రూ.75 నుండి రూ.150కి పెరిగింది. ఇవి కేవలం కొన్ని ఉదాహరణలు మాత్రమే. అన్ని ధరలు ఆకాశాన్ని అంటుతుండడంతో సామాన్యులు దోపిడీకి, మోసానికి గురవుతున్నారు.

ప్రభుత్వం చెబుతున్న కారణాలు

అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు పెరిగాయని, అందుకే పెట్రోల్ ధరల పెంపు అనివార్యమైందని బీజేపీ చెబుతోంది. చమురు బాండ్లపై కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించాల్సి వస్తోందని, కోవిడ్ సమయంలో ఉచితంగా వ్యాక్సిన్ అందించామని, ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ ఆహార్ పథకం కింద బియ్యం పంపిణీ చేస్తున్నామని, వీటన్నింటి కారణంగా ధరలు పెరిగాయని అంటోంది.

వాస్తవాలు ఇవే

వాస్తవానికి అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధర తగ్గింది. పెట్రోల్, డీజిల్‌పై సెస్సును పెంచడం, సబ్సిడీలను తగ్గించడం, వినియోగ వస్తువులపై జీఎస్టీ విధించడం వల్లనే ధరలు పెరిగాయి. లీటరు పెట్రోలుపై పన్నును 9.48% నుండి 19.98%కి, డీజిల్‌పై 3.56% నుండి 15.58%కి పెంచారు. ప్రతి సిలిం డర్‌పై సబ్సిడీని రూ.500 తగ్గించారు. అన్ని వస్తువులపై 12% నుండి 18% జీఎస్టీ విధించారు. పెట్రోల్, డీజిల్ ధరలు, రవాణా ఛార్జీలు పెరగడంతో నిత్యావస రాల ధరలకు రెక్కలు వచ్చాయి. వస్తువు లను విక్రయించే కంపెనీలపై పన్ను విధించడానికి బదులు వినియోగదారులపై జీఎస్టీ విధించారు.

ఇదేం ఖర్చు బాబోయ్...!

- 'సంపన్నుల క్లబ్'గా లోక్‌సభ
- చట్టసభలో పెరుగుతున్న కోటీశ్వరులు
- సామాన్యులకు ప్రవేశం కలలో మాటే
- ఎన్నికల్లో మితిమీరుతున్న ధన ప్రభావం



న్యూఢిల్లీ : లోక్‌సభ క్రమేపీ సంపన్నుల క్లబ్‌గా మారుతోందా?. దీనికి అవుననే సమాధానమే వస్తుంది. 2009 లోక్‌సభ ఎన్నికల్లో విజేతలైన వారు సగటున రూ.30 లక్షలు ఖర్చు చేశారు. 2014 నాటికి అది రూ.40 లక్షలకు, 2019 నాటికి రూ.50 లక్షలకు పెరిగింది. ఇది అభ్యర్థులు చూపిన అధికారిక ఖర్చు మాత్రమే సుమా!. అధిక ఓటర్లు ఉన్న పెద్ద నియోజకవర్గాల్లో పోటీ చేసే అభ్యర్థులు రూ.95 లక్షల వరకూ ఖర్చు చేయవచ్చు. చిన్న నియోజకవర్గాల్లో ఈ ఖర్చు రూ.75 లక్షలు దాటకూడదు. ఇదంతా కాగితాల పైనే. వాస్తవంగా అయ్యే ఖర్చు కోట్లలోనే ఉంటుంది.

ఖర్చుతో కూడిన వ్యవహారం

ప్రచార ఖర్చు సరేసరి. ఇక ఓటర్లకు పంచే తాయిలాల కోసం పెద్ద మొత్తంలో అభ్యర్థులు ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఇదంతా లెక్కలోకి రాదు. ఎన్నికల కమిషన్ విధించిన పరిమితికి లోబడే అభ్యర్థులు తమ ఖర్చుల వివరాలు సమర్పిస్తారు. నామినేషన్ వేసినప్పటి నుండి పోలింగ్ ముగిసే వరకూ అభ్యర్థులు మంచినీళ్ల ప్రాయంగా డబ్బు ఖర్చు చేయాల్సి ఉంటుంది. సార్వత్రిక ఎన్నికల సమరంలో దర్యాప్తు సంస్థలు ఇప్పటికే అక్రమంగా తరలిస్తున్న రూ.4,650 కోట్లకు పైగా సొమ్మును స్వాధీనం చేసుకున్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో ఇంత పెద్ద మొత్తంలో సొమ్ము పట్టుబడడం ఇదే మొదటిసారి. సార్వత్రిక ఎన్నికల్లో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు రూ.1.2 ట్రిలియన్లు ఖర్చు చేస్తారని సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ (సీఎంఎస్) అంచనా వేసింది. ఎన్నికల్లో పోటీ చేయడం అంటే ఖర్చుతో కూడిన వ్యవహారమని, సామాన్యులు భరించలేరని దీనిని బట్టి అర్థమవుతోంది.

పరిమితి లేని పార్టీల వ్యయం

ఇక్కడ గమనించాల్సిన ముఖ్య విషయమేమంటే అభ్యర్థుల ఖర్చుపై పరిమితి ఉంటుంది కానీ పార్టీల వ్యయంపై ఉండదు. ఇదే ఎన్నికల ప్రక్రియలో అతి పెద్ద లోపం. ఉదాహరణకు ఓ పార్టీ అభ్యర్థి ప్రచారసభ వేదికపై కూర్చున్నాడని అనుకోండి. వేదికపై ఆయన ఫొటో కానీ, పేరు కానీ, నియోజకవర్గం ప్రస్తావన కానీ లేకపోతే ఆ కార్యక్రమం ఖర్చు యావత్తూ పార్టీ ఖాతాలోనే పడుతుంది. వాస్తవానికి ఆ ఖర్చంతా అభ్యర్థిదే. ఆర్థిక వనరులు పుష్కలంగా ఉన్న పార్టీలు ఈ లొసుగునే ఆసరాగా చేసుకొం టున్నాయి. 2019లో జరిగిన లోక్‌సభ, శాసనసభ ఎన్నికల్లో రూ.55,000 కోట్ల నుండి రూ.60,000 కోట్ల వరకూ ఖర్చు చేశారని సీఎంఎస్ తెలిపింది. అంటే ప్రతి నియోజకవర్గంలోనూ సుమారు రూ.100 కోట్లు ఖర్చయ్యాయి.

సభలో సంపన్నులు

ఏదేమైనా ఎన్నికలు సంపన్నులకే ప్రయోజనకరంగా ఉంటున్నాయి. ఎందుకంటే ఎన్నికల్లో పోటీ చేయడానికి, ఖర్చు చేయడానికి అవసరమైన ఆర్థిక వనరులు వారి వద్ద పుష్కలంగా ఉంటాయి. గత ఎన్నికల ఫలితాలను గమనిస్తే...ఆస్తుల విలువ రూ.5 కోట్లు, అంతకంటే ఎక్కువ ఉన్న అభ్యర్థుల్లో మూడో వంతు మంది 2019 ఎన్నికల్లో విజయం సాధించారు. ఆస్తుల విలువ రూ.10 లక్షల కంటే తక్కువ ఉన్న అభ్యర్థుల సక్సెస్ రేటు కేవలం 0.3 శాతం మాత్రమేనని అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) నివేదిక చెబుతోంది. లోక్‌సభలో కోటీశ్వరుల సంఖ్య నానాటికీ పెరుగుతోంది. 15వ లోక్‌సభలో (2009) 58 శాతం మంది ఎంపీలు కోటీశ్వరులు కాగా 16వ లోక్‌సభలో (2014) ఆ సంఖ్య 82 శాతానికి, 17వ లోక్‌సభలో (2019) 88 శాతానికి పెరిగింది. 2019 ఎన్నికల్లో విజేతలైన 539 మంది ఎంపీల ఆస్తులను ఏడీఆర్ విశ్లేషించింది. వీరిలో 475 మందికి కోటి రూపాయలు, ఆపై విలువ కలిగిన ఆస్తులు ఉన్నాయి. ఏదేమైనా ఎన్నికల్లో ధన ప్రభావం కాదనలేనిది. 17వ లోక్‌సభకు ఎన్నికైన 474 మంది ఎంపీల ఆస్తుల విలువ కోటి, అంతకంటే ఎక్కువే. అంటే సభలో వీరి సంఖ్య 88 శాతం. ఇక 18వ లోక్‌సభలో ఎంతమంది కోటీశ్వరులు అడుగు పెడతారో చూద్దాం !.

యువ ఓటర్లకు గాలం

- ప్రత్యేక వీడియో సాంగ్స్‌తో ఆకర్షించేందుకు యత్నం
- తన సోషల్ మీడియా ఖాతాల్లో పోస్టులు
- టాప్ గేమర్లతో ప్రధాని సమావేశం కూడా ఇందులో భాగమే
- మీమ్స్‌తోనూ ప్రచారమే
- కాషాయ పార్టీ ప్రచారం పట్ల అప్రమత్తత అవసరం
- యువ ఓటర్లకు విశ్లేషకులు, నిపుణుల సూచన

న్యూఢిల్లీ : దేశంలో పలు వర్గాల ఓట్లతో పాటు యువత ఓట్లు కూడా చాలా ముఖ్యం. పార్టీలు, అభ్యర్థుల గెలుపోటముల్లో యువత ఓటు చాలా కీలకం. అటువంటి యువత ఓటును ఒడిసిపట్టేందుకు పార్టీలు తీవ్రంగా శ్రమిస్తాయి. అందులో భాగంగా బీజేపీ కూడా వారికి గాలం వేసేందుకు సిద్ధమైంది. మార్గమేదైనా వారిని ఆకర్షించేందుకే తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. ఇందులో భాగంగా ప్రత్యేక పాటలను సిద్ధమ చేసి, చిత్రీకరించి.. ఆ వీడియోలను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తున్నది బీజేపీ. తన అధికారిక ఎక్స్ ఖాతాతో పాటు, ఫేస్‌బుక్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్‌లలో మోడీని పొగుడుతూ, కేంద్ర కార్యక్రమాలను వివరిస్తూ ఉన్న పాటకు అనుగుణంగా కొందరు యువతీ, యువకులు హావభావాలు వ్యక్తం చేయటం, డ్యాన్స్‌లు వేయటం వంటివి అందులో ఉన్నాయి. 1997 నుంచి 2012 మధ్య జన్మించినవారిని ముఖ్యంగా జనరేషన్ జెడ్ (జెన్ జెడ్)గా పరిగణిస్తారు. ఇప్పుడు ఈ వర్గం వారినే ఆకర్షించేందుకు ఇలాంటి ప్రచారాలకు దిగుతున్నదని విశ్లేషకులు అంటున్నారు.

బీజేపీ మోడీని మాత్రమే



నమ్ముకొని ఓట్లను అభ్యర్థించటానికి సిద్ధమైందని చెప్తున్నారు. అందులో భాగంగా ఆయన పేరు మీదనే పాటలు, వీడియోలు రూపొందిస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయటం చూస్తున్నామని అంటున్నారు. ప్రతి పాటలో మోడీని, ఆయన ప్రభుత్వాన్ని ఒక గొప్ప వ్యక్తిగా, వ్యవస్థగా కీర్తిస్తూ, స్తుతిస్తూ పాటలతో కూడిన వీడియోలుంటున్నాయని విశ్లేషకులు చెప్తున్నారు. అయితే, ఇందులో నిజానిజాలను పక్కనబెడితే, పాటలు, దానికి సరిపడే మ్యూజిక్‌తో మాత్రమే యువ ఓటర్లను ఆకర్షించాలనుకునేదే బీజేపీ ఆలోచనగా ఉన్నదని వివరిస్తున్నారు. ఎన్నికలు ప్రారంభమయ్యే కొన్ని రోజుల ముందు మోడీ 'భారత్‌లోని టాప్ గేమర్స్'తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలోనే ఆటగాళ్ళు అతనికి 'నమో ఓపీ' అని పేరు పెట్టారు. ఓపీ అంటే ఓవర్ పవర్డ్ (అధిక శక్తి) అని అర్థం. ఈ పదబంధాన్ని గేమర్‌లు, యూట్యూబర్‌లు తరచుగా ఉపయోగిస్తారు.

బీజేపీకి బిగ్ షాక్!

- ఆ పార్టీకి 219 సీట్లే
- మొత్తం ఎన్‌డీఏకి 259
- సొంతంగా ప్రభుత్వ ఏర్పాటుకు సరిపడ మెజార్టీ రాదు
- ఇండియా బ్లాక్‌కు 268 స్థానాలు
- కేంద్రంలో ఈ తడవ హంగ్
- పోటాపోటీగా ఎన్‌డీఏ, ఇండియా
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న యాక్సిస్ మై ఇండియా సర్వే

2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ కి 400 పైచిలుకు లోక్‌సభ స్థానాలొస్తాయని ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్‌షా, బీజేపీ అధ్యక్షుడు జెపి నడ్డా ఇత్యాది బీజేపీ అగ్రనేతలు డబ్బా కొడుతుండగా, అంత సీన్ లేదని పలు సర్వేలు కుండబద్దలు కొడుతున్నాయి. 'యాక్సిస్ మై ఇండియా' అనే సర్వే సంస్థ దేశ వ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో బీజేపీకి ఈమారు 208-219 సీట్లొస్తాయని అంచనా వేసింది. బీజేపీ మినహా ఎన్‌డీఏ పార్టీలకు 40 వరకు సీట్లొచ్చే అవకాశాలున్నాయని పేర్కొంది. కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతోపాటు ప్రీపోల్, ఎగ్జిట్ పోల్ సర్వేలన్నింటినీ ఏడవ దశ పోలింగ్ ముగిసే వరకు నిషేధించడంతో 'యాక్సిస్ మై ఇండియా' సర్వే ఫలితాలు బయట పెట్టలేదు. కానీ ఆ సర్వేలోని వివరాలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. కాగా ఈ సర్వే ఫేక్ అని సదరు సర్వే సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రదీప్ గుప్తా ప్రకటన చేసినట్లు కూడా సోషల్ మీడియాలో ప్రచారం అయింది. ఇప్పటికే యోగేంద్ర యాదవ్, వంటి స్వతంత్ర జర్నలిస్టులు, మేధావులు, నిపుణులు పలువురు ఈ తడవ బీజేపీకి 220 సీట్లు దాటబోవని బల్లగుద్ది చెబుతున్న తరుణంలో 'యాక్సిస్ మై ఇండియా' సర్వే కూడా అందుకు తగ్గట్టు రావడంతో అటువైపు ప్రజలకు ఆసక్తి పెరిగింది.

ఎన్‌డీఏకి మెజార్టీ రాదు

ఈ ఎన్నికల్లో బీజేపీకి 208-219 సీట్లొస్తాయని సర్వే అంచనా వేసింది. 2019 ఎన్నికల్లో ఆ పార్టీకి 303 సీట్లొచ్చాయి. బీజేపీ మినహా ఎన్‌డీఏ పార్టీలకు ఈ ఎన్నికల్లో గరిష్టంగా 40 సీట్ల వరకు రానున్నాయి. ఎన్‌డీఏకి గరిష్టంగా 259 సీట్లొస్తాం. గత ఎన్నికల్లో ఎన్‌డీఏ మొత్తానికీ కలిపి 353 సీట్లొచ్చాయి. లోక్‌సభలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే కనీస మెజార్టీ 273 సీట్లు ఉండాలి. ఈ సర్వే ప్రకారం ఎన్‌డీఏకి సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే మెజార్టీ వచ్చే పరిస్థితి లేదు. బీజేపీ ఆశించినట్టు 400 సీట్లు రావడం అసాధ్యమని కూడా సర్వే విశ్లేషించింది. గత ఎన్నికల్లో బీహార్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్, కర్నాటక, గుజరాత్, ఛత్తీస్‌గఢ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరాఖండ్, గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, గోవా.. ఈ 13 రాష్ట్రాల్లో బీజేపీకి గరిష్టంగా 93 శాతం సీట్లొచ్చాయి. ఈ రాష్ట్రాల్లో మొత్తం 256 సీట్లు ఉండగా 238 వచ్చాయి. ఇక ఈ రాష్ట్రాల్లో బీజేపీకి సీట్లు పెరిగే అవకాశం లేదు. ఇక గత ఎన్నికల్లో సగటున 60 శాతం వరకు సీట్లొచ్చిన ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, ఒడిశా, తెలంగాణ, అసోం, మిగిలిన ఏడు ఈశాన్య రాష్ట్రాలు. వీటిల్లో బీజేపీకి సీట్లు పెరిగితేనే 400 టార్గెట్ సాధ్యమవుతుంది. కానీ ఇక్కడ గతం కంటే బీజేపీకి సీట్లు తగ్గే అవకాశాలే కనిపిస్తున్నాయని సర్వే వెల్లడించింది. గత ఎన్నికలతో పోల్చితే ఢిల్లీ 4, బీహార్ 10, హర్యానా 6, రాజస్థాన్ 9, కర్నాటక 14, జార్ఖండ్ 5, పశ్చిమబెంగాల్ 7, మహారాష్ట్ర 13, యూపీ 8, మధ్యప్రదేశ్ 5 సీట్ల చొప్పున బీజేపీ, ఎన్‌డీఏ కి తగ్గనున్నాయి.

ఇండియా, ఎన్‌డీఏ మధ్య నువ్వా నేనా

ప్రస్తుత ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 115-120 సీట్లొస్తాయని 'యాక్సిస్ మై ఇండియా' సర్వే అంచనా వేసింది. గత ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 52 సీట్లే వచ్చాయి. ఈ తడవ ఆ పార్టీ సీట్లు రెట్టింపు కానున్నాయి. కాంగ్రెస్‌ను మినహాయించి ఇండియా బ్లాక్‌లోని పార్టీలకు 120-148 సీట్లొస్తాయని సర్వే తెలిపింది. ఎన్‌డీఏ కి గరిష్టంగా 259 సీట్లొస్తుండగా, ఇండియా బ్లాక్‌కు 268 సీట్లు రావొచ్చని తెలిపింది. కనిష్టంగా చూసుకుంటే ఎన్‌డీఏకు 243, ఇండియాకు 242 సీట్లు రావొచ్చని తెలిపింది. అలాగే బీజేపీకి 208, కాంగ్రెస్‌కు 123 వస్తాయి. మొత్తం సీట్లలో 44 శాతం ఎన్‌డీఏ కి, 43 శాతం ఇండియాకి, 13 శాతం ఇతరులకు రానున్నాయి. ఈ తడవ లోక్‌సభలో హంగ్ వచ్చే అవకాశాలున్నాయి. ఇదిలా ఉండగా దక్షిణాదిలో బీజేపీకి కొత్తగా వచ్చేదేమీ లేదు. ఎన్నికలు ముగిసిన తమిళనాడులో బీజేపీకి ఒక్క సీటు కూడా రాదు. కర్నాటక, తెలంగాణాలో స్వల్పంగానే ఆ పార్టీకి సీట్లొస్తాయి. ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ-జనసేన కూటమిలో బీజేపీ ఉన్నప్పటికీ బీజేపీకి ఒక్క సీటు కూడా రాదని సర్వే అంచనా వేసింది. అయితే ఈ సర్వే వివరాలు వాస్తవం కాదని ఆ సంస్థ ఎండీ తెలిపారు.

ఈసీని నియంత్రించలేం

(మొదటి పేజీ తరువాయి)

దాఖలైన పలు పిటిషన్లను జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాతో కూడిన సుప్రీంకోర్టు బెంచ్ విచారించింది. ఈవీఎంలపై ఈసీ తన వెబ్‌సైటులో ఇచ్చిన సమాధానాలలో కొంత గందరగోళం నెలకొని ఉన్నదని, అందువల్ల కొన్ని అంశాలపై తనకు వివరణలు అందజేయాలని గతంలో ఎన్నికల కమిషన్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈవీఎంలలో నమోదైన ఓట్లకు, వీవీప్యాట్లను లెక్కించగా వచ్చిన ఓట్లకు మధ్య తేడా ఉన్న ఉదంతాలు ఇప్పటి వరకూ కన్పించలేదని విచారణ సందర్భంగా జస్టిస్ దత్తా పిటిషనర్ల న్యాయవాది ప్రశాంత్ భూషణ్‌కు గుర్తు చేశారు. 'వీవీప్యాట్లలో ఐదు శాతం లెక్కించినప్పుడు అభ్యర్థి ఏదైనా తేడాను గుర్తిస్తే దానిని లేవనెత్తవచ్చు' అని ఆయన అన్నారు. అయితే ఈ రోజు వరకూ అలాంటి ఘటనలు జరగలేదని అంటూ మరో రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల కమిషన్‌ను తాము నియంత్రించలేమని చెప్పారు. వ్యవస్థలో ఏదైనా మెరుగుదలకు అవకాశం ఉంటే దానిని తాము తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకుంటామని జస్టిస్ ఖన్నా తెలిపారు. వీవీప్యాట్ల విషయంలో ఇప్పటికే తాము రెండుసార్లు జోక్యం చేసుకున్నామని గుర్తు చేశారు. ఓటింగ్ ప్రక్రియను పెంచేందుకు సూచనలు కోరిన ప్రతిసారీ మళ్లీ బ్యాలెట్ పత్రాలను ప్రవేశపెట్టాలని కోరుతున్నారని జస్టిస్ ఖన్నా చెప్పారు. ఎన్నికల కమిషన్ తరఫున అధికారి వాదనలు వినిపిస్తూ ఎన్నికల ప్రక్రియలో వినియోగించే సీయూ, బీయూ, వీవీప్యాట్‌లకు వేర్వేరుగా మైక్రోకంట్రోలర్లు ఉంటాయని, వాటికి భద్రత ఉంటుందని, వాటిని ఎవరూ తెరవలేరని వివరించారు.

సీపీఐ(ఎం) స్టార్ క్యాంపెయినర్లుగా 31 మంది

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో లోకసభ ఎన్నికల ప్రచారం నిమిత్తం సీపీఐ(ఎం) స్టార్ క్యాంపేయినర్లుగా 31 మందిని ఆ పార్టీ ప్రకటించింది. పార్టీ ఆల్ ఇండియా జనరల్ సెక్రటరి సీతారాం ఏచూరి, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్, సుభాషిణి అలీ, రాఘవులు, సెంట్రల్ కమిటీ సభ్యులు ఎస్.పుణ్యవతి, విజ్జూకృష్ణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్యతో పాటు మొత్తం 31 మంది పార్టీ నేతలు ప్రచారంలో పాల్గొంటారని తెలిపింది.

MANAPPURAM HOME FINANCE LTD

మనప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా తెలిసినది

CIN : U65923K12010PIC039179

రిజిస్టర్డ్ ఆఫీస్: IV/470A (OLD)W/ 638A (NEW), మణప్పురం హౌస్ వలపాడ్ త్రిస్సూర్, కేరళ-680567

కార్పొరేట్ ఆఫీస్: మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, మూడవ అంతస్తు, యూనిట్ నెం.301 నుండి 315, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబై 400093, మహారాష్ట్ర. ఫోన్ నెంబర్: 022-66211000, వెబ్‌సైట్: www.manappuramhomefin.com

డిమాండ్ నోటీసు

ఇందుమూలంగా దిగువ రుణగ్రహీత/లకు నోటీసు ఇవ్వడమేమనగా కంపెనీ నుండి వారిపొందిన రుణ వసతులకు సంబంధించి అసలు మరియు వడ్డీని తిరిగిచెల్లించుటలో డిఫాల్ట్ అయినారు మరియు వారి రుణాలు నాన్-పర్ఫార్మింగ్ అసెట్స్(ఎన్‌పిఏ)గా వర్గీకరించబడినవి. వారు కంపెనీకి అందించిన వారి చివరిగా తెలిసిన చిరునామాలకు బాకీపడిన బకాయిల రికవరీ కొరకుసెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 క్రింద సెక్షన్ 13(2) క్రింద వారికి డిమాండ్ నోటీసు జారీచేయబడినది, సదరు రుణగ్రహీలకు సమాచారం నిమిత్తం దీనికి అదనంగా, ఈ బహిరంగ ప్రకటన రూపంలో సదరు రుణగ్రహీతలకు తెలియజేయబడుతున్నది.

క్ర. సం	రుణగ్రహీత/సహా-రుణగ్రహీత పేరు/ లాన్/ బ్రాంచ్	క్రియేట్‌చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ	ఎన్‌పిఏ తేది	నోటీసు పంపిన తేదీ & బాకీపడిన మొత్తం
1	బొబ్బిలి రాధ బొబ్బిలి రాంచందర్ పెద్దింటి శ్రీనివాస్ /NLAP0111008565/ తిరుమల టాకీక్ × రోడ్	తణకలాన్ గ్రామం, యెడపల్లి మండలం, శివాలయం టెంపుల్ దగ్గర, యెడపల్లి, పి.ఓ., తణకలాన్ బి.ఓ., నిజామాబాద్, తెలంగాణ, పిన్-503202 లోని జి.పి.నెం.4 109/146/ 15 కలిగిన ప్రస్తుతమున్న టిన్ షెడ్ రూఫ్ ఇల్లు.	10-04-2024	12-04-2024 & Rs. 3,00,228/-

పై పేర్కొన్న రుణగ్రహీతలను సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ తేది నుండి 60రోజుల్లోపు బాకీపడిన మొత్తాలను చెల్లించమని కోరుతున్నారు, విఫలం చెందితే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 నియమాల ప్రకారం పైపేర్కొన్న తేదిన సెక్షన్13(2) క్రింద నోటీసు జారీ తేది నుండి 60 రోజుల గడువు ముగిసిన తరువాత తదుపరి చర్యలు చేపట్టబడును.

తేది: 25 ఏప్రిల్, 2024
ప్రదేశం: తెలంగాణ

సం/-
అధీకృత అధికారి
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్పొరేట్ కార్యాలయం: 167-169, రెండో అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015, తమిళనాడు, ఇండియా.
ప్రాంతీయ కార్యాలయం: హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, రెండో అంతస్తు, టి19 టవర్స్, కర్బలా మైదాన్, రాణిగంజ్, సికింద్రాబాద్, హైదరాబాద్-తెలంగాణ-500003. www.hindujahousingfinance.com

అనుబంధం-4 స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారు హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్) యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించమని దిగువ పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు కంపెనీ యొక్క అధీకృత అధికారిచే డిమాండ్ నోటీసు జారీచేయబడినది.
రుణగ్రహీత బకాయి మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందినందున, ఇందుమూలంగా రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్,2002లోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) మరియు దీనితో పాటుగా రూల్ 8 ప్రకారం సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకొని దిగువ పేర్కొన్న ఆస్తిని తమ స్వాధీనంలోకి తీసుకోవడం జరిగింది. ఇందుమూలంగా రుణగ్రహీతకు తెలియజేయడమేమనగా సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13 సబ్ సెక్షన్8 ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు లభ్యమయ్యే కాలపరిమితి తదితర వివరాలను పొందవచ్చును. ఇందుమూలంగా రుణగ్రహీతకు ప్రత్యేకించి మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు ఆస్తికి సంబంధించి ఎలాంటి లావాదేవీలు నిర్వహించకూడదు మరియు సదరు ఆస్తి హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ యొక్క ఛార్జికు లోబడి ఉంటుంది. పైన పేర్కొన్న డిమాండ్ చేయబడిన మొత్తాన్ని వడ్డీతో పాటుగా తిరిగి చెల్లించుటకు లోబడి ఉంటుంది.

క్ర. సం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారుడు యొక్క పేరు/ ఎల్ఏఎన్	డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం	స్వాధీనతా తేదీ
1	1) శ్రీ మ్యాకల గంగాధర్....రుణగ్రహీత, 2. శ్రీ మల్యాల సాయిఈశ్వరి, 3. శ్రీ మ్యాకల భరత్ కుమార్....సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం.5-1-366, జెమిని కాంప్లెక్స్, కోరుట్ల, జగిత్యాల, టిఎస్-505326, కోరుట్ల, సెమి అర్బన్, జగిత్యాల, ఆంధ్రప్రదేశ్, ఇండియా-505326. LAN: AP/KRM/JGTL/A000000047	20-07-2023& రూ.27,42,263/- (రూపాయలు ఇరవై ఏడు లక్షల నలభై రెండు వేల రెండు వందల అరవై మూడు మాత్రమే)	19/04/2024
	సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరాలు (స్థిరాస్తి) : ఆస్తికి సంబంధించి ఆర్‌సీసీ పైకప్పుతో కూడిన ఖాళీ స్థలం (గ్రౌండ్+మొదటి అంతస్తు) ఇంటి నెం.3-9-426, విస్తీర్ణం 64చ.గ. లేదా 53.51చ.మీ. దీని యొక్క ప్లింత్ ఏరియా 429.50చ.అ. గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు విస్తీర్ణం 429.50చ.అ. రంగారెడ్డి కాలనీ, హన్మకొండ, వరంగల్ అర్బన్ జిల్లా, జిడబ్ల్యుఎంసి లిమిట్స్, రిజిస్ట్రేషన్ జ్యూరిస్డిక్షన్, వరంగల్ జిల్లా రిజిస్ట్రార్ మరియు సబ్-డిస్ట్రిక్ట్ జ్యూరిస్డిక్షన్, జాయింట్ సబ్-రిజిస్ట్రార్, వరంగల్ రిజిస్ట్రేషన్ కార్యాలయం-506001 మరియు హద్దులు: స్థలం యొక్క విస్తీర్ణం: తూర్పు: 20-0" వెడల్పు రోడ్డు, పడమర: ఇంటి నెం.3-9-425, ఉత్తరం: ఇంటి నెం.369-425, దక్షిణం: ఇంటి నెం.3-9-427.		
2.	1) శ్రీ గమదాసు నమస్తే....రుణగ్రహీత, 2) శ్రీమతి గమదాసు స్వాతి......సహ-రుణగ్రహీత. నివాసం: పాత ఇంటి నెం.5-67/ఏ, గిర్మిజాని తొగర్రాయి, వరంగల్/ కొత్త ఇంటి నెం.3-9-426, రెడ్డి కాలనీ, హన్మకొండ, వరంగల్, రెడ్డి కాలనీ, హన్మకొండ, అర్బన్, వరంగల్, తెలంగాణ, ఇండియా-506001. LAN: AP/WGL/WRNG/A000000173	20-07-2023& రూ.09,65,441/- (రూపాయలు తొమ్మిది లక్షల అరవై ఐదు వేల నాలుగు వందల నలభై ఒకటి మాత్రమే)	19/04/2024
	సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరాలు (స్థిరాస్తి) : ఆస్తికి సంబంధించి ఆర్‌సీసీ పైకప్పుతో కూడిన ఖాళీ స్థలం (గ్రౌండ్+మొదటి అంతస్తు) ఇంటి నెం.3-9-426, విస్తీర్ణం 64చ.గ. లేదా 53.51చ.మీ. దీని యొక్క ప్లింత్ ఏరియా 429.50చ.అ. గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు విస్తీర్ణం 429.50చ.అ. రంగారెడ్డి కాలనీ, హన్మకొండ, వరంగల్ అర్బన్ జిల్లా, జిడబ్ల్యుఎంసి లిమిట్స్, రిజిస్ట్రేషన్ జ్యూరిస్డిక్షన్, వరంగల్ జిల్లా రిజిస్ట్రార్ మరియు సబ్-డిస్ట్రిక్ట్ జ్యూరిస్డిక్షన్, జాయింట్ సబ్-రిజిస్ట్రార్, వరంగల్ రిజిస్ట్రేషన్ కార్యాలయం-506001 మరియు హద్దులు: స్థలం యొక్క విస్తీర్ణం: తూర్పు: 20-0" వెడల్పు రోడ్డు, పడమర: ఇంటి నెం.3-9-425, ఉత్తరం: ఇంటి నెం.369-425, దక్షిణం: ఇంటి నెం.3-9-427.		
3.	1. శ్రీమతి శ్వేత తాళ్లపల్లి, భర్త: శ్రీ నాగరాజు వంగ, 2.శ్రీ దశరథ్ వంగ, తండ్రి: సోమయ్య, 3.శ్రీ నాగరాజు వంగా, తండ్రి: దశరథ్ వంగ....సహ-రుణగ్రహీత నివాసం: ఇంటి నెం.6-3-46/5, సూర్యాపేట్ రోడ్డు, జనగామ్, సూర్యాపేట్ రోడ్డు, జనగామ్, సూర్యాపేట్ రోడ్డు, అర్బన్, జనగామ్, తెలంగాణ, ఇండియా-506167, LAN : AP/WGL/KRNR/A000000040	09-09-2023 & రూ.34,52,298/- (రూపాయలు ముప్పై నాలుగు లక్షల యాభై రెండు వేల రెండు వందల తొంభై ఎనిమిది మాత్రమే)	19/04/2024
	సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరాలు (స్థిరాస్తి) : ఆస్తికి సంబంధించి ఇంటి నెం.6-3-46/5, ప్లాట్ నెం.106లోని నివాసం, సర్వే నెం.160, జనగామ్, విస్తీర్ణం 167.60 చ.గ. లేదా 140.11 చ.మీ. సూర్యాపేట్ రోడ్డు, జనగామ్ పట్టణం, జనగామ్ మున్సిపాలిటీ లిమిట్స్, జనగామ్ మండలం& జిల్లా-506167 మరియు హద్దులు: స్థలం యొక్క హద్దులు: తూర్పు: ఎండి హబీబ్ పాష యొక్క నివాసం, పడమర: విక్రేత యొక్క ప్లాట్, ఉత్తరం: పిడబ్ల్యుడి రోడ్డు, దక్షిణం: పి.సిద్ధార్థ యొక్క ఓపెన్ ప్లాట్.		
4.	1. శ్రీ కొండ్ర మహర్షి.......రుణగ్రహీత, 2. శ్రీ కొండ్ర లలిత...సహ-రుణగ్రహీత. నివాసం: ఇంటి నెం.1-3-42/1, శాంతి నగర్, పెద్దపల్లి, శాంతి నగర్, రామగుండం అర్బన్, తెలంగాణ, ఇండియా-505172. LAN: AP/KRM/PDPL/A000000021	17-07-2023 & రూ.16,08,807/- (రూపాయలు పదహారు లక్షల ఎనిమిది వేల ఎనిమిది వందల ఏడు మాత్రమే)	19/04/2024
	సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరాలు (స్థిరాస్తి) : ఆస్తికి సంబంధించి ఆర్‌సీసీ పైకప్పుతో కూడిన నివాసం యొక్క ఇంటి నెం.ఎల్-3-47/3/1/బి, విస్తీర్ణం 118.65చ.గ. లేదా 99.20 చ.మీ. ఆర్‌సీసీతో కూడిన నిర్మాణం యొక్క ప్లింత్ ఏరియా 345.00 చ.అ. ఏసీసీ షీట్ రోడ్డు టాయిలెట్ ప్లింత్ ఏరియా 33.75చ.అ. మరియు హద్దులు: స్థలం యొక్క హద్దులు: ఉత్తరం: ఎస్.భీమయ్య యొక్క నివాసం, దక్షిణం: గంధం పోచయ్య యొక్క నివాసం, తూర్పు:18 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ఇతరుల యొక్క ఖాళీ స్థలం.		
5.	1. శ్రీ తేలు సాయి శంకర్.......రుణగ్రహీత, 2. శ్రీమతి తేలు గౌతమి...సహ-రుణగ్రహీత. నివాసం: ఇంటి నెం.5-79, మెట్పల్లి మండలం, కథలాపూర్, కోరుట్ల, జగిత్యాల్, తెలంగాణ రాష్ట్రం. 505325. కోరుట్ల, అర్బన్, జగిత్యాల, తెలంగాణ, ఇండియా-505326. మరో చిరునామా:శ్రీ తేలు సాయి కుమార్, ఇంటి నెం.6-89/2/సి, సర్వే నెం.668,మెయిన్ రోడ్డు, మాదాపూర్,కోరుట్ల,జగిత్యాల జిల్లా, కోరుట్ల, అర్బన్,జగిత్యాల, తెలంగాణ, ఇండియా-505326. LAN : AP/KRM/JGTL/A000000180	15-09-2023 & రూ.28,70,581/- (రూపాయలు ఇరవై ఎనిమిది లక్షల డెబ్బై వేల ఐదు వందల ఎనభై ఒకటి మాత్రమే)	19/04/2024
	సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరాలు (స్థిరాస్తి) : ఆస్తికి సంబంధించి ఇంటి నెం.6-89/2/సి, విస్తీర్ణం 220.58చ.గ. సర్వే నెం.668, శివాజీ విగ్రహం దగ్గర, మాదాపూర్ గ్రామం, కోరుట్ల మండలం, జగిత్యాల జిల్లా, మాదాపూర్ జిపి పరిధి-502326. హద్దులు: స్థలం యొక్క హద్దులు: తూర్పు: కుంట లచ్చన్న యొక్క ఖాళీ స్థలం, పడమర: మిట్టపల్లి తిరుపతి యొక్క ఖాళీ స్థలం, ఉత్తరం: బాధినేని రమేష్ మరియు నరేష్ యొక్క ఖాళీ స్థలం, దక్షిణం: 66 అడుగుల వెడల్పు రోడ్డు.		
6.	1. శ్రీ చీకటి శివరాజు.......రుణగ్రహీత, 2. శ్రీమతి చీకటి గీత...సహ-రుణగ్రహీత. నెం.32-3-184, పలివెల్పుల, భీమారం, వరంగల్, పలివెల్పుల, సిఆర్‌పిఎఫ్ హెడ్ క్వార్టర్స్ దగ్గర, వరంగల్ అర్బన్, తెలంగాణ, ఇండియా-506015.... సహ-రుణగ్రహీత. మరో చిరునామా: శ్రీ చీకటి శివరాజు, శ్రీమతి చీకటి గీత, శ్రీమతి చీకటి విజయ, నెం.32-3-184, పలివెల్పుల, భీమారం, వరంగల్, పలివెల్పుల, సిఆర్‌పిఎఫ్ హెడ్ క్వార్టర్స్ దగ్గర, వరంగల్ అర్బన్, తెలంగాణ, ఇండియా-506015 LAN: AP/WGL/WRNG/A000000382	15-09-2023 & రూ.25,35,821/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల ముప్పై ఐదు వేల ఎనిమిది వందల ఇరవై ఒకటి మాత్రమే)	17/04/2024
	సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరాలు (స్థిరాస్తి) : ఆస్తికి సంబంధించి ఇంటి నెం.32-3-184, విస్తీర్ణం 175.00 చ.గ. లేదా 146.31చ.మీ. సర్వే నెం.32, లష్కర్ సింగారం గ్రామం, హన్మకొండ మండలం, వరంగల్ జిల్లా-506015. హద్దులు: స్థలం యొక్క హద్దులు: తూర్పు: 60' పలివెల్పుల రోడ్డు, పడమర:16' వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఎం.ప్రశాంతి యొక్క ప్లాట్, దక్షిణం: విక్రేత ద్వారా పి.కట్టమ్మకు అమ్మబడిన ప్లాట్.		
7.	1. శ్రీ రాము దామకూరి.......రుణగ్రహీత, 2. శ్రీ సర్వయ్య దామకూరి...సహ-రుణగ్రహీత. నివాసం:4-191/ 6, కుమ్మరికుంట, దంతాలపల్లి, వరంగల్, తొర్రూర్, మెయిన్ రోడ్డు, వరంగల్ రూరల్, తెలంగాణ, ఇండియా-506324. LAN: AP/WGL/WRNG/A000000133	20-07-2023& రూ.12,16,806/- (రూపాయలు పన్నెండు లక్షల పదహారు వేల ఎనిమిది వందల ఆరు మాత్రమే)	20/04/2024
	సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరాలు (స్థిరాస్తి) : ఆస్తికి సంబంధించి ఆర్‌సీసీతో కూడిన భవనం యొక్క ప్లింత్ ఏరియా 252.56చ.మీ. మొత్తం ప్లాట్ యొక్క విస్తీర్ణం 302.08చ.గ. జిపి యొక్క ఇంటి నెం.4-191/6, కుమ్మరికుంట గ్రామ పంచాయితీ, రెవెన్యూ గ్రామం దంతాలపల్లి మండలం, మహబూబాబాద్ జిల్లా, సబ్-రిజిస్ట్రార్ మహబూబాబాద్ జ్యూరిస్డిక్షన్ మరియు మహబూబాబాద్ డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, పిన్:506324. హద్దులు: స్థలం యొక్క హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.15 యొక్క ఓపెన్ ప్లాట్, పడమర: 15 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: 100 అడుగుల వెడల్పు ఆర్& బి రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.65 యొక్క ఓపెన్ స్థలం.		
8.	1. శ్రీమతి మలావత్ జమున, భర్త:మలావత్ నగేష్.......రుణగ్రహీత, 2. శ్రీ మలావత్ నగేష్, తండ్రి: స్వర్గీయ మలావత్ జగ్గీమల్ LAN: AP/WGL/NZBD/A000000022	26-04-2023 & రూ.4,80,153/- (రూపాయలు నాలుగు లక్షల ఎనభై వేల ఒక వంద యాభై మూడు మాత్రమే)	19/04/2024
	సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరాలు (స్థిరాస్తి) : ఆస్తికి సంబంధించి ఆర్‌సీసీ పైకప్పుతో కూడిన నివాసం యొక్క ఓపెన్ ప్లేస్, మున్సిపల్ నెం.4-22, విస్తీర్ణం 262.00 చ.గ. లేదా 219.05చ.మీ. మరియు ఆర్‌సీసీ పైకప్పుతో కూడిన నిర్మాణం యొక్క ఏరియా 1779.00.00 చ.అ. మణిక్ భండార్ తండా, మణిక్ భండార్ గ్రామం, మక్లూర్ మండలం, నిజామాబాద్ జిల్లా-503003 మరియు హద్దులు: స్థలం యొక్క హద్దులు: తూర్పు:20'-0" వెడల్పు జిపిసిసి రోడ్డు, పడమర:20'-0" వెడల్పు జిపిసిసి రోడ్డు, ఉత్తరం: ఎం.గంగారామ్ యొక్క నివాసం, దక్షిణం: ఎస్.రవిసింగ్ యొక్క నివాసం.		

తేది:25-04-2024, ప్రదేశం:కరీంనగర్

సం/- అధీకృత అధికారి, హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

సంపాదకీయం

చెరువులను కాపాడుకుందాం

'నీరు సమస్త ప్రకృతికి చోదక శక్తి' అనే నానుడి అందరికి తెలిసే ఉంటుంది. అంత ప్రాధాన్యత కలది నీరు. రాష్ట్రంలో చెరువులు, జలశాయాల పరిరక్షణపై మరోసారి ఉన్నతన్యాయస్థానం ఆందోళన వ్యక్తం చేసింది. పటిష్టమైన చర్యలు తీసుకోవడం ద్వారా భూఆక్రమణలను అడ్డుకోవడంతోపాటు తాగునీటి అవసరాలు తీరేలా వ్యవస్థీకృత మార్పులు అవసరమని వ్యాఖ్యానించింది. హైదరాబాద్ నగర శివార్లల్లోని జల్పల్లి, ఉమ్డాసాగర్‌తో పాటు ఇతర చెరువుల పరిరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలంటూ సర్కారుకు హైకోర్టు నోటీసులిచ్చింది. మెట్రో ప్రాజెక్టు రావడం, భూముల

కరువు గ్రామీణ పేదల జీవితాలను చిధ్రం చేస్తున్నది. రైతుల ఆత్మహత్యలు వలసలు, విపరీతంగా జరుగుతున్నాయి. ఇటు దేశంలోనూ, అటు గల్ఫ్ దేశాలకు కార్మికులు, కూలీలు వలసెళ్తున్నారు. రాష్ట్రంలో అధికారిక లెక్కల ప్రకారం 46,531 చెరువులున్నాయి. వీటిలో వేలాది చెరువుల ఎఫ్‌టీఎల్‌ను పాతరేసి భూబకాసురులు ఆక్రమించుకున్నారు. అయా చోట్ల ఇండ్లు వెలుస్తున్నాయి. ఇంకొన్ని చోట్ల రోడ్లు వేస్తున్నారు. ఎవరికివారే యమునాతీరే అన్నట్టుగా ఉంది పరిస్థితి.

ధరలు పెరగడంతో చెరువులపై దురాక్రమణ దారుల కన్నుపడిందనీ, వాటిని రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనంటూ కర్తవ్యభోధ చేసింది. నీటి వనరుల ఆక్రమణ సామాజిక దురాచారమంటూ వ్యాఖ్యానించింది. చెరువుల పరిరక్షణను అలక్ష్యం చేస్తే పౌరులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను ఉల్లంఘించడమేనని పేర్కొంది. రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మెన్ చెరువులపై రాసిన లేఖను ప్రజా ప్రయోజన వ్యాజ్యం(పిల్)గా స్వీకరించిన హైకోర్టు ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. హైకోర్టు చేసిన కీలక కామెంట్లు చెరువుల ప్రాధాన్యాన్ని చెప్పకనే చెబుతున్నాయి.

నిజానికి చెరువుల చరిత్ర అంతా ఇంతా కాదు. వీటి నిర్మాణం శాతవాహనుల కాలం నుంచే ఉంది. కాకతీయులు దీన్ని మరింతగా ప్రొత్సహించారు. దీంతో రామప్ప, పాకాల, లక్నవరం, ఘనపురం, బయ్యారం తదితర ప్రాచీన చెరువులు నేటికి మనుగడలో ఉన్నాయంటే వారి పుణ్యమే. కాకతీయుల సంప్రదాయాన్ని కుతుబ్‌షాహీలు, ఆసఫ్‌జాహీలు సైతం కొనసాగించారు. కాగా ప్రస్తుతం పరిస్థితులు మారాయి. ఆధునికకాలం. అడుగడుగునా సాంకేతికత పెరుగుతున్న సమయం. అనేక అంశాల్లో తీవ్రమైన మార్పులే చోటుచేసుకుంటున్న సందర్భం. సాధారణంగా చెరువులు గ్రామీణ ఉపాధి,




పేదరిక నిర్మూలన, వ్యవసాయాభివృద్ధికి తోడ్పాటు నందిస్తాయనడంలో సందేహమే లేదు. గత ప్రభుత్వాలు చెరువుల నిర్వహణపై నిర్లక్ష్యంగా ఉండటంతో ఇక్కట్లు తప్పడంలేదు. వాటి బాగోగులను పట్టించుకోక పోవడంతో ఆ ప్రభావం పలు రూపాల్లో ప్రజలపై పడుతున్నది. జీవన ప్రమాణాలు పడిపోవడానికి కారణమవుతున్నది. చెరువుల నిర్వహణా వ్యవస్థలు సరిగ్గా లేక చెత్తాచెదారం పేరుకుపోవడం, ఆక్రమణలకు గురికావడంతో అవి ధీనస్థితికి చేరాయి. ఆక్రమణకు గురికావడమే గాక భూగర్భజలాలు తగ్గిపోవడంతో పాటు సాగు, తాగునీటి ఎద్దడి తలెత్తుతున్నది. ఇది ప్రధానంగా సాధారణ గ్రామీణ ప్రజలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఇతరులపై అధికంగా ఉంటున్నది. ఇది ఇటు ప్రభుత్వాలు,అటు ప్రజలకు గుదిబండగా మారుతున్నది. సర్కార్లు చెరువులు, జలాశాయాల్లో పూడికతీత పనులు చేయక పోవడమూ ఇబ్బందులకు మూలమే. కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టినా ఫలితాలు సున్నానే. దీంతో గ్రామాలు కరువు నిలయాలుగా అవతారమెత్తాయి.

కరువు గ్రామీణ పేదల జీవితాలను చిధ్రం చేస్తున్నది. రైతుల ఆత్మహత్యలు వలసలు, విపరీతంగా జరుగుతున్నాయి. ఇటు దేశంలోనూ, అటు గల్ఫ్ దేశాలకు కార్మికులు, కూలీలు వలసెళ్తున్నారు. రాష్ట్రంలో అధికారిక లెక్కల ప్రకారం 46,531 చెరువులున్నాయి. వీటిలో వేలాది చెరువుల ఎఫ్‌టీఎల్‌ను పాతరేసి భూబకాసురులు ఆక్రమించుకున్నారు. ఆయా చోట్ల ఇండ్లు వెలుస్తున్నాయి. ఇంకొన్ని చోట్ల రోడ్లు వేస్తున్నారు. ఎవరికివారే యమునా తీరే అన్నట్టుగా ఉంది పరిస్థితి.

మిషన్ కాకతీయ పేరుతో బీఆర్ఎస్ సర్కారు హడావిడి చేసి రూ.వేల కోట్లు కుమ్మరించి కొంత పూడిక తీసినా, ప్రయోజనం అంతంతే. కార్యకర్తలకు ప్రజాధనాన్ని ఫలహారంగా బిల్లుల రూపంలో పంచి రాజకీయ లబ్ధి పొందారే తప్ప, సాధారణ పేదలకు ఒరిగిందేమీ లేదు. దీంతో భూగర్భజలాలు అధ:పాతాళానికి పడిపోయాయి. అది వర్షాభావ పరిస్థితులు ఏర్పడి కరువుకు మార్గం సుగమమం చేస్తున్నది. కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీల్లో పగుళ్లురావడం, సీపేజీలు ఏర్పడటంతో గత ఏడాది సెప్టెంబరులో చినుకుల పలకరింపు ఆశించినంతగా లేకపోవడం తెలిసిందే. చెరువులను చెర బట్టే అక్రమార్కులపై క్రిమినల్ కేసులు పెట్టి కఠినంగా శిక్షించకపోతే తప్పిదం సర్కారుదే అవుతుంది. తాజా నిర్ణయాల మూలంగా జలాశయాల్లో పూడిక తీత వ్యవహారాన్ని చక్కబెట్టేందుకు వెళ్లారు. రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ అధికారులు రాజస్థాన్‌లో అధ్యయనానికి వెళ్లారు. వచ్చిరాగానే తాగు, సాగునీటి వనరులను బాగుచేసి నీటిని ఒడిసిపట్టే ప్రాథమిక బాధ్యత వారితోపాటు సర్కారుది. ఈ గ్రహం మీద మాయాజాలం అంటూ ఉంటే, అది నీటిలోనే అనేది వేరేగా చెప్పాలా!

భగత్‌సింగ్ దార్శనికత



ఎస్ వినయ కుమార్
99897 18311

ఎన్నికల ప్రచారంలో అన్ని పరిధులను అతిక్రమించారు ప్రధాని నరేంద్ర మోడీ. ఇతర రాజ్యాంగబద్ధ సంస్థలతో పాటు ఎన్నికల సంఘాన్ని కూడా నిర్వీర్యం చేసిన మోడీ తాను ఏమి చేసినా, ఏమి మాట్లాడినా చెల్లుతుందని అబద్ధాల మీద అబద్ధాలు చెబుతున్నారు. గత ఆదివారం ఆయన రాజస్థాన్‌లో ఒక ఎన్నికల సభలో మాట్లాడుతూ అబద్ధాలతో మతప్రాతిపదికపై ఓటర్లను రెచ్చగొట్టారు. 'కాంగ్రెస్ గనక ఎన్నికల్లో గెలిస్తే మన తల్లుల మెడల్లోని మంగళసూత్రాలను లాగి ముస్లింలకు ఇచ్చేస్తారు. దేశంలోని ప్రజల ఆస్తులన్నింటికి ముస్లింలే యజమానులని కాంగ్రెస్ చెప్తుంది. కనుక ప్రజల ఆస్తులన్నీ ముస్లింలకు ధారబోస్తారని' ఆరోపించారు. దేశంలోని ఆస్తులపై, వనరులపై కష్టజీవులకు, ముస్లింలతో సహా బలహీన వర్గాలకు హక్కు ఉందని 18 ఏండ్ల క్రితం ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్ చేసిన వ్యాఖ్యలకు ఘోరమైన అబద్ధం జోడించి మన 'విశ్వగురువు' పైన చెప్పిన విధంగా వ్యాఖ్యనం చేశారు. 'ఎవరికి ఎక్కువ పిల్లలుంటారో వారికే సంపదను కట్టబెట్టారన్న మాట' అని అన్నారు. మత ఉద్రిక్తతలను రెచ్చగొట్టి గెలవడం ఒక్కటే మోడీకి తెలుసు ఈ సందర్భంగా గుజరాత్ అల్లర్ల తర్వాత మోడీ చేసిన వ్యాఖ్యలను గుర్తు తెచ్చుకోవాలి. నిరాశ్రయులైన ముస్లింల కోసం ఆ సమయంలో ఏర్పాటు చేసిన శిబిరంలో సౌకర్యాల గురించి అడిగితే ఇక్కడ పిల్లలు పుట్టించే యంత్రం ఏమైనా ఏర్పాటుచేయాలా? అని ముఖ్యమంత్రి మోడీ ఎదురు ప్రశ్న వేశారు. కుటుంబ సభ్యులను, ఆప్తులను, ఆస్తులను, సర్వస్వం కోల్పోయిన వారి విషయంలో కూడా ఆయన ఎంతటి నీచ రాజకీయం చేయగలరో ఆనాడే వెల్లడయింది. నిజానికి దేశంలో ఇతర జనాబాతో పోల్చినప్పుడు ముస్లింల జనాభా తగ్గుతోంది. ప్రధానిగా ఆ విషయం ఆయనకు స్పష్టంగా తెలుసు, అయినప్పటికీ రాజస్థాన్ సభలో ఆయన ముస్లింలు ఎక్కువమంది పిల్లల్ని పుట్టిస్తుంటారన్న అబద్ధంలా చెప్పేశారు. ప్రధాని వంటి అత్యున్నత స్థానంలోని వంటి వారు ఎవరూ ఇలాంటి దుర్మార్గానికి పూనుకొని ఉండరు. ఈ స్థాయికి దిగజారి ప్రచారం చేయడం చూస్తే ఆయనకు ఓటమి భయం పట్టుకున్నట్లు అనిపిస్తున్నది. ఎన్నికల నియమాల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఆయన ఇంత బరితెగించే వారు కాదు. ఎన్నికల సంఘం సభ్యుల ఎంపిక ప్రక్రియను మార్చిన నాడే బీజేపీ ఎన్నికల ప్రచార సరళి ఎలా ఉండబోతుందో వెల్లడయింది. సభ్యులను ఎంపిక చేసే కమిటీ నుంచి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని తొలగించి అత్యున్నత హోదాను మోడీ ఘోరంగా అవమానించారు. ఆ కారణంగా హోంమంత్రి అమిత్ షా ఎంపిక కమిటీలోకి వచ్చారు. తన ముందుకు వచ్చిన కేసుల్లో కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నించి నిలేసిన కొన్ని సందర్భాల్లో కేంద్రం నిర్ణయాలను రాజ్యాంగ వ్యతిరేకమంటూ కొట్టేసినందున మోడీ చీఫ్ జస్టిస్‌ను అవమానించడానికి పూనుకొన్నారన్నది స్పష్టం. ఒక దెబ్బకు రెండు పిట్టలన్నట్టుగా ఎన్నికల సంఘాన్ని తన చెప్పు చేతుల్లో ఉంచుకోవడానికి కూడా మోడీకి దాని వల్ల అవకాశం లభించింది. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి స్థానం పట్ల గతంలో ఏ ప్రభుత్వం ఇంత అవమానకరంగా ప్రవర్తించలేదు.

దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలర్పించిన అమరవీరుడు భగత్‌సింగ్ దాదాపు వందేళ్ల క్రితమే భారతదేశాన్ని ముమ్ముందు మతోన్మాదులు పాలించే అవకాశం ఉందని హెచ్చరించారు. 1928 ఆనాటి ప్రముఖ నాయకులైన సుభాష్ చంద్రబోస్, జవహర్‌లాల్ నెహ్రూల ఆలోచనల మధ్య ఉన్న వైవిధ్యాన్ని వివరిస్తూ 'కీర్తి' పత్రికలో ఒక వ్యాసం రాశారు. ఆ రెండు ప్రముఖ స్రవంతులు కాక మరో ప్రమాదకర స్రవంతి కూడా దేశ రాజకీయాల్లో ఉందని హెచ్చరించారు. ఆ స్రవంతి ఆనాటికి ప్రముఖమైంది కాకపోయినా అది సృష్టించగల ప్రమాదాన్ని భగత్ సింగ్ ఆనాడే అంచనా వేసి చెప్పారు. మార్క్స్, లెనిన్‌లతో పాటు ఆనాటి ప్రపంచ ప్రఖ్యాత రచనలను, ఇటలీ, ఫ్రాన్స్, రష్యాల్లో వచ్చిన ఉద్యమాలను లోతుగా చదివిన భగత్‌సింగ్ మన దేశంలోని రాజకీయ, సామాజిక స్థితిగతులపై స్పష్టమైన అంచనాలకు రాగలిగారు. భారతదేశాన్ని సుభాష్ వేదకాలం నాటి స్థితికి తీసుకెళ్లాలని భావిస్తారని, నెహ్రూ ఆధునిక దృక్పధం గలవాడని జాతీయ వాదం స్థాయిని దాటి అంతర్జాతీయ వాద సౌభ్రాతృత్వాన్ని కోరే వ్యక్తి అని అన్నారు. ఈ రెండు దృక్పధాలతో పాటు మరో దృక్పధం కూడా దేశంలో ఉందని వెల్లడించారు.

ఎన్నికల సంఘం సభ్యుల ఎంపిక ప్రక్రియను మార్చిన నాడే బీజేపీ ఎన్నికల ప్రచార సరళి ఎలా ఉండబోతుందో వెల్లడయింది. సభ్యులను ఎంపిక చేసే కమిటీ నుంచి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని తొలగించి అత్యున్నత హోదాను మోడీ ఘోరంగా అవమానించారు. ఆ కారణంగా హోంమంత్రి అమిత్ షా ఎంపిక కమిటీలోకి వచ్చారు. తన ముందుకు వచ్చిన కేసుల్లో కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నించి నిలేసిన కొన్ని సందర్భాల్లో కేంద్రం నిర్ణయాలను రాజ్యాంగ వ్యతిరేకమంటూ కొట్టేసినందున మోడీ చీఫ్ జస్టిస్‌ను అవమానించడానికి పూనుకొన్నారన్నది స్పష్టం. ఒక దెబ్బకు రెండు పిట్టలన్నట్లుగా ఎన్నికల సంఘాన్ని తన చెప్పు చేతుల్లో ఉంచుకోవడానికి కూడా మోడీకి దాని వల్ల అవకాశం లభించింది.



ఆనాటికి అంతగా ప్రముఖుడు గాని సాధు వాస్వానీ అనే వ్యక్తి గురించి భగత్ సింగ్ ప్రస్తావించారు. అతనికి భారత రాజకీయాల్లో ఎలాంటి ప్రత్యేక లేదు. అయినప్పటికీ భవిష్యత్తులో దేశ వ్యవహారాలను నడపవలసిన వారు ఆయన వల్ల ఆయన నడిపే 'భగతీ యువ సంఘ్' ఉద్యమం వల్ల ప్రభావితులవుతన్నారు అని భగత్ సింగ్ హెచ్చరించారు. అతని ఆలోచనలు పూర్తిగా భిన్నమైనవి. పూర్తి తిరోగామి దృక్పధం గలవి. దేవుడు జ్ఞానాన్నంతటినీ వేదాల్లో నిక్షిప్తం చేశారని ఆయన బోధనల సారాంశం. వేదాలకు మించిన అభివృద్ధి ఉండదు. ప్రపంచం ఎప్పుడూ వేదాలను మించి ముందుకెళ్లలేదు. వెళ్లదు కూడా అని అతని వాదన. నాయకులు మజ్జిని, వోల్టేర్లను తమ ఉపదేశకులుగా స్వీకరించారు. వారు లెనిన్ టాల్‌స్టాయ్ నుండి పాఠాలు నేర్చుకొన్నారు అంటూ ప్రపంచ విప్లవాలను వాస్వాని నిందించే వాడు. తన వ్యాసంలో వాస్వాని వాదనలను భగత్‌సింగ్ వివరిస్తూ భావి భారతంలో ఆయన వాదనలు ఎలాంటి ప్రమాదం సృష్టించగలవో సరిగ్గా అంచనా వేశారు. వాస్వాని భావనలు ఈనాటి దేశ రాజకీయ రంగంపై ఎలాంటి ప్రత్యక్ష ప్రభావం చూపకున్నా అవి యువకులను ప్రభావితం చేస్తాయి. ఆ యువకులే రేపటి భారతదేశ పగ్గాలు చేపట్టవచ్చు అని భగత్‌సింగ్ హెచ్చరించారు. ఆయన హెచ్చరించినట్లుగానే వాస్వాని శిష్య పరంపరలోని నరేంద్ర మోడీ నేడు దేశ ప్రధాని అయి కూర్చున్నారు. ఆయన భారతదేశ పురోగతిని కేవలం కొందరు ఆశ్రితుల పరం చేసి ప్రజలను తిరోగతిలోకి మళ్లించడానికి అతి తేలికగా అబద్ధాలు చెప్తూ మెజార్టీ ప్రజల భావాలను నియంతృత్వం నెలకొల్పగలరు.

అదే సంవత్సరం అంటే 1928 ఏప్రిల్ 11 నుండి 13 వరకు లాహోర్‌లో జరిగిన నౌ జవాన్ భారత్ సభ సమావేశాల్లో ఆమోదం పొందటానికి, భగవతి చరణ్ వోహ్రాతో కలిసి భగత్‌సింగ్ ఒక ప్రణాళికను రాశారు. అందులో మత విశ్వాసాల వల్ల మూఢనమ్మకాలు ఏ స్థాయిలో ఉన్నాయో చెప్పారు. హిందువుల్లోనే కాదు ముస్లింల్లోనూ అవి ఏ మోతాదులో ఉన్నాయో చెప్పారు. "మనదేశంలో ఎవడైనా రావిచెట్టు కొమ్మ నరికితేచాలు మా మనోభావాలకు దెబ్బ తగిలిందని హిందువులు గొడవ చేస్తారు. మోహర్రం లోని పీరుకు అంటించిన కాగితం ఒక మూలన చినిగిపోతే చాలు ముస్లింలు గొడవచేస్తారు. తమ అల్లా ఆగ్రహిస్తాడని అంటారు. జంతువులకంటే మనిషికి ప్రాధాన్యం దక్కాలి. కానీ మన భారతదేశంలో పవిత్ర జంతువుల పేర

తాను ఈ దేశానికి ప్రధాని అన్న స్పృహను గట్టున పెట్టి ఎన్నికల రంగాన్ని మతోన్మాదంతో కలుషితం చేయడానికి పూనుకున్నారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీ బ్యాంక్ అకౌంట్లను స్తంభింపజేయడం, ప్రత్యర్థులపై ఇడి, విజిలెన్స్, సిబిఐ, ఎన్ఐఎ ల చేత కేసులు పెట్టించడం. ఎన్నికలకు ముందు ఏకంగా ఇద్దరు ముఖ్యమంత్రులనే జైలుకు పంపడం. విచారణ లేకుండా మేధావులతో సహా అమాయకులైన దళితులను, ఆదివాసీలను ఏళ్ల తరబడిగా జైల్లో ఉంచడం. ఆదివాసీల కోసం పనిచేస్తున్న స్టాన్ స్వామి లాంటి వృద్ధుడు జైల్లో చనిపోతున్నా పట్టించుకోకపోవడం దయాబెటిక్ రోగి అయిన అరవింద్ కేజ్రీవాల్ ఆరోగ్యంతో ఆటాడుకోవడం వంటి దురాగతాలేన్నో మోడీ ప్రభుత్వంలో జరిగాయి, జరుగుతున్నాయి.

మత ప్రమాదాన్ని వందేండ్ల క్రితమే అంచనా వేసి చెప్పిన గొప్ప దార్శనికుడు భగత్‌సింగ్. దేశంలో ఈ దుస్థితికి రావడానికి కారణం స్వాతంత్ర్య పోరాట కాలం నుంచీ రాజకీయాల్లో ఉన్న అందులోని సాంప్రదాయ వాదులు, ఆధిపత్య వర్గాలు కారణం. ఆ ఆధిపత్య వర్గాలు నేడు బీజేపీలో ఉన్నాయి. అవకాశ వాదులు బీజేపీ దేశానికి తెస్తున్న ప్రమాదాన్ని విస్మరించి తమ ప్రయోజనాల కోసం ఆ పార్టీలో చేరుతున్నారు. దోస్తీ చేస్తున్నారు. బీజేపీతో పాటు అలాంటి ఆషాడ భూతులను ఈ ఎన్నికల్లో ఓడిస్తే తప్ప భారత దేశానికి భవిష్యత్తు ఉండదు.

మనుషులు తలలు పగలగొట్టుకొని చస్తారు" అని భగత్‌సింగ్ ఆవేదన వ్యక్తం చేశారు. "మత సంబంధ మూఢనమ్మకాలు మన పురోగతి ఆటంకమని ఎన్నోసార్లు రుజువైంది. ఆ ఆటంకాలను పక్కకు నెట్టేయాలి. మనిషి స్వేచ్ఛగా ఆలోచించడానికి అడ్డుపడేవన్నీ నాశనం కావాలి. అలాంటి ఎన్నో బలహీనతలను మనం అధిగమించాల్సి ఉంది. మన దేశంలో అన్ని మతాలకు ఉన్న సంకుచిత దృక్పధం వల్ల మనల్ని విదేశీ శత్రువు దోచుకుంటున్నాడు." అని భగత్ సింగ్ ఆ ప్రణాళికలో చెప్పారు. విదేశీ శత్రువు నుండి విముక్తి సాధించడానికి అన్ని మతాల్లోనే యువజనులు విప్లవోత్సాహంతో ముందుకు రావాలని ఆయన కోరారు.

వందేండ్ల క్రితం భగత్ సింగ్ ఎలాంటి పరిస్థితిని ఊహించి హెచ్చరించారో అదే స్థితి ఈ రోజు మనకు మరింత స్పష్టంగా కనిపిస్తుంది. విస్తృత ప్రజానీకంపై అన్ని రకాల భారం పెంచిన మోడీ ఎన్నికల ముందు కొత్త గ్యారంటీలతో ఊదరగొట్టారు. తాను ఎంత ఊదరగొట్టినా జనంలో సానుకూల స్పందన లేదని అర్థమయినట్లుంది. అన్ని హద్దులూ దాటి ముస్లింలపైకి హిందువులను రెచ్చగొట్టి ఆ ఉద్రిక్తతల మధ్య ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారు. తాను ఈ దేశానికి ప్రధాని అన్న స్పృహను గట్టున పెట్టి ఎన్నికల రంగాన్ని మతోన్మాదంతో కలుషితం చేయడానికి పూనుకున్నారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీ బ్యాంక్ అకౌంట్లను స్తంభింపజేయడం, ప్రత్యర్థులపై ఇడి, విజిలెన్స్, సిబిఐ, ఎన్ఐఎ ల చేత కేసులు పెట్టించడం. ఎన్నికలకు ముందు ఏకంగా ఇద్దరు ముఖ్యమంత్రులనే జైలుకు పంపడం. విచారణ లేకుండా మేధావులతో సహా అమాయకులైన దళితులను, ఆదివాసీలను ఏళ్ల తరబడిగా జైల్లో ఉంచడం. ఆదివాసీల కోసం పనిచేస్తున్న స్టాన్ స్వామి లాంటి వృద్ధుడు జైల్లో చనిపోతున్నా పట్టించుకోకపోవడం డయాబెటిక్ రోగి అయిన అరవింద్ కేజ్రీవాల్ ఆరోగ్యంతో ఆటాడుకోవడం వంటి దురాగతాలేన్నో మోడీ ప్రభుత్వంలో జరిగాయి, జరుగుతున్నాయి. 'న్యూస్ క్లిక్' డిజిటల్ చానెల్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పుర్కాయస్థపై ఉపా చట్టం కింద కేసు బనాయించి విచారణ పేరుతో 2021 నుంచి జైల్లో ఉంచింది. కొందరు జర్నలిస్టులు విదేశాలకు వెళ్లి తలదాచుకొన్నారు. మీడియాను తమ కబంధ హస్తాల్లోకి తీసుకొని స్వేచ్ఛను హరించారు. వృద్ధుడైన వరవరరావు కండిషనల్ బెయిల్ మీద ముంబాయి నుంచి కదలలేని స్థితిలో ఉన్నారు. మతంలోనే నిరంకుశ లక్షణం ఉంది. మతంలో హేతుబద్ధ ఆలోచనలకు అవకాశం లేదు. మతంతో పాటు నిరంకుశత్వం తప్పదు. మత ప్రమాదాన్ని వందేండ్ల క్రితమే అంచనా వేసి చెప్పిన గొప్ప దార్శనికుడు భగత్‌సింగ్. దేశంలో ఈ దుస్థితికి రావడానికి కారణం స్వాతంత్ర్య పోరాట కాలం నుంచీ రాజకీయాల్లో ఉన్న అందులోని సాంప్రదాయవాదులు, ఆధిపత్య వర్గాలు కారణం. ఆ ఆధిపత్య వర్గాలు నేడు బీజేపీలో ఉన్నాయి. అవకాశ వాదులు బీజేపీ దేశానికి తెస్తున్న ప్రమాదాన్ని విస్మరించి తమ ప్రయోజనాల కోసం ఆ పార్టీలో చేరుతున్నారు. దోస్తీ చేస్తున్నారు. బీజేపీతో పాటు అలాంటి ఆషాడ భూతులను ఈ ఎన్నికల్లో ఓడిస్తే తప్ప భారత దేశానికి భవిష్యత్తు ఉండదు. ■

మెయిల్ @ నవతెలంగాణ

రాముడి విగ్రహాలకు ముసుగులు తొడగరా?

మార్క్స్,లెనిన్ విగ్రహాల్ని చూస్తే కమ్యూనిస్టు పార్టీలకు, ఇందిరా, రాజీవ్ గాంధీ విగ్రహాల్ని చూస్తే కాంగ్రెస్ పార్టీకి, ఎన్టీఆర్ విగ్రహం చూస్తే టీడీపీకి, పెరియార్,అన్నాదురై విగ్రహాల్ని చూస్తే డిఎంకే పార్టీకి, కాన్షిరామ్ విగ్రహం చూస్తే బీఎస్పీకి, వైయస్సార్ విగ్రహం చూస్తే వైఎస్సార్‌సీపీకి జనాలు ఓట్లు వేస్తారా? అలాగైతే దేశంలో బీజేపీ వాళ్లు రాముడు, కృష్ణుడు, అయ్యప్పలను హిందూ దైవంగా భావిస్తూ, ఆరాధిస్తూ వారి పేరుతో రాజకీయాలు చేస్తున్నారు. ఆయా దేవుళ్ల పేరుతో గుళ్ళు, విగ్రహాలు నిర్మించారు. వారి పేరు మీద పెండ్లిళ్లు, జయంతి వేడుకలు జరుపుతూ వస్తున్నారు. ఇతర మత దేవుళ్లుగా ఆరాధిస్తూ ఉన్న ఏసుక్రీస్తు, అల్లాను నమ్ముకునే విశ్వాసులను, 'మీరు విదేశీయులు. మీది విదేశీ మతం. ఈ దేశం నుంచి వెళ్లిపొండి' అంటూ విద్వేష ప్రచారం చేస్తున్నారు. మరి ఈ సందర్భంలో దేవుళ్లనయితే ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారు కదా. దేశంలో ప్రతి గల్లీగల్లీలో ఆయా దేవుళ్లు అయిన రాముడు, కృష్ణుడు, అయ్యప్ప, ఆంజనేయ, సాయిబాబా వంటి దేవుళ్ల విగ్రహాలు, వారి పేరు మీద గుడులు కూడా ఉన్నాయి. అలాగే రోడ్డు మీద బాబాలు, స్వాములు, పీఠాధిపతులు, ప్రవచనకర్తలు, జ్యోతిష్య పండితులు రోడ్డు మీద బహిరంగంగానే తిరుగుతూ ఉన్నారు. సమాచార, ప్రసార మాధ్యమాల్లో భక్తి ఆధ్యాత్మిక ప్రచారం చేస్తూ ఉన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ వేసే కార్యక్రమానికి బయలు దేరడానికి ముహూర్తం చూసుకుంటున్నారు. జాతకం చూసే వాళ్లు పూజలు, ప్రార్థనలు చేస్తున్న మహానుభావులూ ఉన్నారు. వారిపైన ఎలాంటి చర్యలు ఉండవా? మత ప్రాతిపదిక జరుగుతున్న బీజేపీ ప్రచారం చూస్తే వారు ఆరాధించే విగ్రహాలకు కూడా ముసుగులు తొడగాలి. గుడులు, గోపురాలను కూడా ఎన్నికలయ్యే వరకు మూసేయాలి. ఎన్నికల సంఘం ఈ దృష్టితో ఆలోచన చేయాలి.

- మోతుకూరి అరుణ్‌కుమార్,
99480 24789

వృద్ధిరేటు ఆరాధన నిరర్థకం



ప్రభాత్ పట్నాయక్

ఆధునిక కాలంలోని ఉదారవాద మేధావులలో అగ్రగణ్యులలో జాన్ స్టువర్ట్ మిల్ ఒకరు. ఆర్థికశాస్త్రం గురించి, తత్వశాస్త్రం గురించి ఆయన చాలా ఎక్కువగా రచనలు చేశాడు. జీవితపు చివరిదశలో తన భార్య హారియట్ టైలర్ మిల్ ప్రభావంతో సోషలిజం వైపు దగ్గరయ్యారు. అయితే అతడిని ఎక్కువగా ఆకర్షించింది సహకార సోషలిజం. ఏదేమైనా, ఉదారవాద మేధావులలో అగ్రగణ్యుడిగా అతడిని పరిగణిస్తారు. మిల్ కాలం నాటి ఆర్థికవేత్తలను ఒక భయం వెంటాడుతూ వుండేది. పెట్టుబడిదారీ వ్యవస్థలో ఒక దశలో అనివార్యంగా ఉత్పత్తిలో వృద్ధి నిలిచి పోయి, అదే స్థాయిలో ఉత్పత్తి కొనసాగుతుంది అన్నదే వారి భయం. దానివలన అదనంగా పెట్టుబడి పోగుబడదు. అయితే మిల్ మాత్రం అటువంటి ఎదుగూ బొదుగూ లేని దశ గురించి పెద్ద ఆసక్తి చూపలేదు. దానికన్నా ఆర్థికవేత్తలు పెట్టుబడిదారీ వ్యవస్థలో ఆదాయాలను మరింత మెరుగుగా పంపిణీ చేయ డం మీద, కార్మికులకు ముట్టే ప్రతిఫలాన్ని అంతకంతకూ పెంచడం మీద దృష్టి పెట్టడం ప్రయోజనకరం అని అతడు సూచించాడు. దానిని పక్కనబెట్టి నిరంతరం ఉత్పత్తిలో వృద్ధి కొనసాగించడం మీదనే కేంద్రీకరించడం వలన ఉపయోగం ఉండదని భావించాడు.

ఆనాటి ఉదారవాద ఆర్థికవేత్తల వైఖరితో పోల్చితే అందుకు పూర్తి భిన్నంగా నేటి అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలు, భారతదేశంతో సహా వివిధ జాతీయ ప్రభుత్వాలు జీడీపీ వృద్ధిరేటు మీదనే దృష్టిని కేంద్రీ కరిస్తున్నాయి. ఒకపక్క పేదరికం వేగంగా పెరుగుతోందని అనుభవాలు తెలుపుతున్నా, ఆదాయాల పున:పంపిణీ గురించి కాని, వేతనాల పెంపుదల గురించి కాని ఆనాటి ఉదారవాద ఆర్థికవేత్తలు చేసిన సూచనలను కూడా ఏమాత్రమూ పట్టించుకోడం లేదు. ఒకప్పుడు మన వంటి దేశాలలో నిరుద్యోగాన్ని, పేదరికాన్ని తగ్గించడానికి అధిక వృద్ధిరేటు సాధించడం అవసరం అన్న అభిప్రాయం ఉండేది. ఉత్పత్తిలో పెరుగుదల సాధించడానికి, కార్మికుల వేతనాలను పెంచడానికి నడుమ ఎటువంటి ఘర్షణా లేదని భావించేవారు. అధిక వృద్ధిరేటు సాధిస్తే, అది ఉపాధి అవకాశాలు పెరగడానికి దారి తీస్తుందని, దానివలన నిరుద్యోగ సైన్యం తగ్గడమే గాక, కార్మికుల అవసరం పెరుగుతుందని, దాని ఫలితంగా కార్మికుల వేతనాలను కూడా పెంచవలసి వస్తుందని భావించేవారు.

అయితే ఈ అభిప్రాయంలో పస లేదు. ఉత్పత్తి వృద్ధిరేటు పెరడం అనేది మాత్రమే చూస్తే సరిపోదు. ఆ వృద్ధి స్వభావం ఏమిటన్నది కూడా చూడాలి. ఏ సరుకుల ఉత్పత్తిలో వృద్ధి ఉంది, ఏ రంగాలలో వృద్ధి ఉంది, ఏ వర్గాల డిమాండ్‌కు అనుగుణంగా ఆ వృద్ధి ఉంది అన్నది కూడా చూడాలి. ఒకవేళ వ్యవసాయం, చిన్న ఉత్పత్తుల రంగం వంటి రంగాలలో వృద్ధి గనుక జరిగితే అది గణనీయంగా ఉపాధి అవకాశాలను పెంచుతుంది. కాని నయా ఉదారవాద ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం, చిన్న ఉత్పత్తుల రంగం నిరంతరం సంక్షోభంలోనే కొట్టు మిట్టాడుతూ వుంటాయి. అంతే కాదు. అంతర్జాతీయ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా, దేశంలో ఆర్థిక మిగులు మీద బతికేవారి (సంపన్నులు) వినిమయ అవసరాలకు అనుగుణంగా వృద్ధి ఎక్కువగా ఉంటుంది. ఈ రంగాలలో ఉపాధి కల్పనకు అవకాశాలు తక్కువగా ఉంటాయి. పైగా నిరంతరం కొత్త కొత్త మోడల్స్ మార్కెట్ లోకి దిగుతూ, కొత్త టెక్నాలజీని వాడుతున్నందు వలన ఉపాధి అవకాశాలు క్రమంగా తగ్గుతూపోతాయి. అంటే నయా ఉదారవాద ఆర్థిక వ్యవస్థలో జీడీపీ వృద్ధిరేటు అధికంగా ఉన్నా, ఉపాధి అవకాశాలలో పెరుగుదల స్వల్పం గానే ఉంటుంది. ఒక్కోసారి ఉత్పత్తి పెరుగుదలలో స్వల్ప శాతం మేరకు కూడా ఉపాధి అవకాశాలు పెరగవు. దీనినే మనం ఉపాధి రహిత అభివృద్ధి అంటాం.

ఇంకోవైపు జనాభా పెరుగుతూ వుంటుంది. దానితోబాటు కార్మికజనం సంఖ్య పెరిగిపోతూ వుంటుంది. అందుచేత నయా ఉదారవాద వ్యవస్థలో వృద్ధి రేటు ఎక్కువగా ఉన్నా దానివలన కలిగే అదనపు ఉపాధి అవకాశాలు అత్యల్పంగా ఉండడంతో ఉన్న ఉద్యోగాల సంఖ్యతో పోల్చినప్పుడు నిరుద్యోగుల సంఖ్య సాపేక్షంగా తగ్గకపోగా మరింత పెరిగిపోతుంది. దాని ఫలితంగా పని చేస్తున్న కార్మికుల వేతనాలు సైతం పెరగకపోగా తగ్గడం మొదలౌతుంది. ఆ విధంగా కార్మికవర్గం మరింత పేదరికంలోకి దిగజారిపోతుంది.

ప్రస్తుతం భారతదేశ ఆర్థిక వ్యవస్థలో జరుగుతున్నదిదే. ప్రపంచంలోనే అతి వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారతదేశం ఉందని చెప్పుకుంటున్నాం. కాని అదే సమయంలో మన దేశంలో పేదరికంలో మగ్గి పోతున్న వారి సంఖ్య కూడా



ప్రపంచంలోనే అతి వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారతదేశం ఉందని చెప్పుకుంటున్నాం. కాని అదే సమయంలో మన దేశంలో పేదరికంలో మగ్గి పోతున్న వారి సంఖ్య కూడా పెరిగిపోతోంది. మరీ ముఖ్యంగా, మోడీ హయాంలో పేదరికం మరింత ఎక్కువగా పెరిగిపోతోంది. మోడీ అనుసరించే విధానాలకి నయా ఉదారవాద విధానాలే మొత్తంగా సంక్షోభంలో పడడం తోడైంది. ఇటువంటి సమయంలో కూడా ప్రభుత్వాలు ఇంకా వృద్ధిరేటు పెంచడం గురించే ఎందుకు పాకు లాడుతున్నాయి? సంపద వ్యత్యాసాలను తగ్గించడం గురించి, వేతనాల వాటా పెంచడం గురించి మిల్ వంటి ఆర్థికవేత్తలు సూచించిన దానిని ఎందుకు పట్టించుకోవడం లేదు?

పెరిగిపోతోంది. మరీ ముఖ్యంగా, మోడీ హయాంలో పేదరికం మరింత ఎక్కువగా పెరిగిపోతోంది. మోడీ అనుసరించే విధానాలకి నయా ఉదారవాద విధానాలే మొత్తంగా సంక్షోభంలో పడడం తోడైంది. ఇటువంటి సమయంలో కూడా ప్రభుత్వాలు ఇంకా వృద్ధిరేటు పెంచడం గురించే ఎందుకు పాకు లాడుతున్నాయి? సంపద వ్యత్యాసాలను తగ్గించడం గురించి, వేతనాల వాటా పెంచడం గురించి మిల్ వంటి ఆర్థికవేత్తలు సూచించిన దానిని ఎందుకు పట్టించుకోవడం లేదు? ఇది మొదటి ప్రశ్న. పేదరికం పెరుగుతున్న కొద్దీ దేశంలో స్థూల డిమాండ్ తగ్గిపోతున్నది. అటువంటప్పుడు వృద్ధిరేటును కొనసాగించడం ఏవిధంగా సాధ్య పడుతుంది? ఇది రెండో ప్రశ్న.

మొదటి ప్రశ్నకు సమాధానం తేలికే. నయా ఉదారవాదం మిల్ వంటి ఆర్థికవేత్తలు చెప్పిన సూచనలను అంగీకరించదు. నయా ఉదారవాద వ్యవస్థలో సరుకుల, సేవల సంచారం, పెట్టుబడి సంచారం ఎటువంటి ఆంక్షలూ లేకుండా దేశాల ఎల్లలు దాటి యథేచ్ఛగా సాగిపోతూ వుంటాయి. దీని పర్యవసానంగా ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వం జోక్యం చేసుకునే తీరులో మార్పు వస్తుంది. అంతవరకూ ప్రభుత్వ జోక్యంతో కార్మికులకు ఆదాయాలు వున్న దాంట్లో కాస్త మెరుగ్గా పొందే అవకాశం ఉండేది. ఇప్పుడు ప్రభుత్వం కార్మికుల తరఫున ఏవిధంగా జోక్యం కల్పించుకున్నా దానిని నయా ఉదారవాదం అంగీకరించదు. అందుచేత ప్రభుత్వం ఇప్పుడు వృద్ధిరేటును పెంచడం గురించే మాట్లాడుతూ వుంటుంది. ఆ సాకుతో కార్పొరేట్ల ప్రయోజనాలను నెరవేర్చే తన చర్యలను సమర్థించుకోవచ్చు. మరోపక్క వృద్ధిరేటు పెరిగితే ఆటోమేటిక్‌గా ఉపాధి అవకాశాలు పెరిగిపోతాయన్న భ్రమను కూడా ప్రచారంలో పెడుతుంది. ఈ వాదన వాస్తవమా కాదా అన్నది నయా ఉదారవాద వ్యవస్థకు అనవసరం. దానితో నిమిత్తం లేకుండా ఐఎంఎఫ్, ప్రపంచబ్యాంక్, మన ప్రభుత్వం వంటి నయా ఉదారవాద ప్రభుత్వాలు ప్రచారం చేసే ఆర్థిక సిద్ధాంతం ఇది.

ఇక రెండో ప్రశ్న: అసమానతలు, పేదరికం పెరిగిపోతే దాని ప్రభావం తప్పకుండా జీడీపీ వృద్ధిరేటు మీద పడుతుంది. ప్రపంచవ్యాప్తంగా నేడు నయా ఉదారవాదం సంక్షోభంలో పడింది ఇందుకే. దీనివల్లనే ఇప్పుడు వాళ్ళకి దిక్కు తోచడం లేదు. ఎలా బయటపడాలో తెలియడం లేదు. డిమాండ్‌లో పెరుగుదల నిలిచిపోవడంతో అది అధికోత్పత్తికి దారితీసింది. ఇదే పరిస్థితి భారతదేశంలో కూడా నెలకొని వుంది.

మాజీ ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రమణియన్. అశోకా మోడీ, ప్రణబ్ సేన్ (ఇతడు మాజీ ప్రధాన గణాంకాధికారి) వంటి అనేకమంది నిపుణులు మన దేశ వృద్ధిరేటును అతిగా అంచనా వేస్తున్నారన్న సంగతిని అంగీకరిస్తున్నారు. ఎందుకు ఆ విధంగా అతి అంచనాలు వేయడం జరుగుతోందన్న విషయంపై వీరంతా తలా ఒక కారణం చూపిస్తున్నారు.వాటి మాటెలాగున్నా అతి అంచనా వేయడం జరుగు తోందని మాత్రం అందరూ అంగీకరిస్తున్నారు. ఉన్న వృద్ధి రేటుకన్నా ఎంత ఎక్కువగా ఈ అంచనాలు ఉంటున్నాయి అన్నది ఇక్కడ ప్రశ్న. వీరిలో కొందరు వున్న వృద్ధి కన్నా సుమారు 2 శాతం అదనంగా వృద్ధి ఉన్నట్టు చూపిస్తున్నారంటూ చెప్తున్నారు. వీరంటున్నదానిని బట్టి చూసినా ఇప్పటి వృద్ధిరేటు నయా ఉదారవాద పూర్వపు దశ లోని వృద్ధిరేటు కన్నా పెద్ద ఎక్కువేమీ కాదు. దాని గురించి చెప్పుకోడానికేమీ లేదు.

ఇక్కడ ఏ స్థాయిలో వృద్ధిరేటు ఉంది అన్న అంశం కన్నా వృద్ధిరేటు పెరుగుదల వేగం తగ్గుతున్నది ఏ రేటులో ఉంది అన్నదే ప్రధానాంశం. అధికారిక గణాంకాలను బట్టి చూద్దాం. 2001-2012 మధ్య కాలంలో దేశ ఆర్థిక వ్యవస్థ స్థూల విలువ ఏడాదికి 6.7 శాతం చొప్పున పెరుగుదల నమోదు చేసింది. 2012-2019 మధ్య కాలంలో (అంటే కోవిడ్ మహమ్మారి ప్రభావం పడే ముందు వరకూ) ఈ పెరుగుదల రేటు 5.4కి పడిపోయింది. కోవిడ్ ప్రభావం నుండి ఆర్థిక వ్యవస్థ కోలుకున్న అనంతరం, అంటే 2022-23 నాటికి ఈ వృద్ధిరేటు ఇంకా 5.4 శాతమే వుంది. అంటే ఆర్థిక వ్యవస్థ మందగిస్తున్నది.

ఈ మాంద్యం ఆశ్చర్యం కలిగించేదేమీ కాదు. ఆదాయాల అసమానతలు పెరిగిపోతూ, మిగులులో కార్మికుల వాటా తగ్గిపోతూ వున్నప్పుడు దేశంలో స్థూల డిమాండ్ పడిపోతుంది. పెట్టుబడిదారుల దగ్గరకు చేరిన అదనపు సంపదను వాళ్లు మళ్లీ పెట్టుబడి పెట్టి సంపద వృద్ధికి తోడ్పడతారు అని ఆశించడం ఇప్పటి పరిస్థితుల్లో అవాస్తవికమే ఔతుంది. సరుకులకు డిమాండ్ తగినంత పెరుగుతున్నప్పుడే ఏ పెట్టుబడిదారుడైనా అదనంగా పెట్టుబడులు పెట్టడానికి సిద్ధపడతాడు. లేదా ప్రభుత్వం జోక్యం కల్పించుకుని అదనంగా వ్యయం చేయడానికి సిద్ధపడాలి. నయా ఉదారవాద వ్యవస్థ ప్రభుత్వ జోక్యాన్ని అనుమతించదు. పేదరికం పెరుగుతున్నకొద్దీ అదనపు డిమాండ్ తగ్గుతుందే తప్ప పెరగదు. అందుచేత కార్పొరేట్లు దేశ ఆర్థిక వృద్ధిరేటు వేగాన్ని పెంచే సాధనాలుగా వ్యవహరిస్తారు అని చేసే వాదన కొరగానిది. అందుచేత జీడీపీ వృద్ధిరేటు పట్ల ఆరాధన కలిగివుండడం వలన అది నయా ఉదారవాద వ్యవస్థలో పేదరికం పెరుగుదలనేమీ అరికట్టలేదు. కనీసం వున్న వృద్ధి రేటునైనా పడిపోకుండా నిలబెట్టనూ లేదు.

(స్వేచ్ఛానుసరణ)

టర్మినేషన్ విధానం తొలగించాలి : తెలంగాణ సమగ్ర శిక్ష జేఏసీ కరీంనగర్ జిల్లా కమిటీ

నవతెలంగాణ-కరీంనగర్

సమగ్ర శిక్ష ఉద్యోగుల టర్మినేషన్ విధానం తొలగించాలని, పీటీఐలను అందరితో పాటు రీ ఎంగేజ్ చేయాలని తెలంగాణ సమగ్ర శిక్ష జాయింట్ యాక్షన్ కమిటీ కరీంనగర్ జిల్లా శాఖ వారు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యాశాఖలో అనుబంధంగా నడుస్తున్న తెలంగాణ సమగ్ర శిక్షలో దాదాపుగా 22వేలమంది ఉద్యోగులు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో వివిధ కేటగిరీలలో 15, 16 సంవత్సరాలుగా పని చేస్తున్నామని చెప్పారు. చాలీచాలని వేతనాలతో వెట్టిచాకిరి చేస్తూ బతికిడిస్తున్నామని అన్నారు. ఈ విధానాన్ని నిరసిస్తూ ఎన్నో కార్యక్రమాలు గతంలో చేశామని, నిరవధిక నిరసన కార్యక్రమం ప్రధానంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం తరపున గత సంవత్సరం ఆగస్టులో చేశామని చెప్పారు. నిరవధిక నిరసన కార్యక్రమంలో సెప్టెంబర్ 13న హన్మకొండలో శిబిరానికి అప్పటి తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడి హోదాలో ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి విచ్చేసి మన ప్రభుత్వం వచ్చిన 100 రోజులలో సంఘ నాయకులను పిలిపించి మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ప్రస్తుతం దాని ఊసే లేదన్నారు. టెర్మినేషన్ పేరుతో 3-4రోజులు తొలగిస్తూ ఆందోళనకు గురిచేస్తూ, ఆర్థికంగా కూడా నష్టపోతున్నామని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కరించాలని, పీటీఐలను రీ ఎంగేజ్ చేయాలని కోరారు.

ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన కరీంనగర్

- సెకండ్ ఇయర్‌లో 4, ఫస్ట్ ఇయర్‌లో 5వ స్థానం
- రెండింటిలోనూ బాలికలదే హవా
- ర్యాంకుల్లోనూ సత్తాచాటిన విద్యార్థులు

నవతెలంగాణ-కరీంనగర్

ద్వితీయ సంవత్సరం

పరీక్ష రాసిన విద్యార్థులు - 13407 మంది
ఉత్తీర్ణులు - 9974 (74.39%)
బాలికలు - 6492 - ఉత్తీర్ణత 5193(79.99శాతం)
బాలురు -6915 - ఉత్తీర్ణత 4781(69.14శాతం)

ప్రథమ సంవత్సరం

పరీక్ష రాసింది -15058మంది
ఉత్తీర్ణులు - 9548 (63.41%)
బాలికలు - 7064మంది - ఉత్తీర్ణత 5061(71.64%)
బాలురు - 7994 మంది - ఉత్తీర్ణత 4487(56.13%)

బుధవారం వెలువడిన రాష్ట్ర ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో కరీంనగర్ జిల్లా విద్యార్థులు సత్తాచాటారు. ఈ ఏడాది కూడా బాలికలే హవా కొనసాగించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 28 వ తేది నుండి మార్చి 19 వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించారు. గతేడాది కంటే ఈ సారి ఉత్తమ స్థానంలో జిల్లా నిలిచింది. రాష్ట్రంలో కరీంనగర్ జిల్లా ద్వితీయ సంవత్సరంలో 4వ స్థానం, ప్రథమ సంవత్సరం ఫలితాల్లో 5వ స్థానం కైవసం చేసుకుంది. ద్వితీయ సంవత్సరం సంవ్సతరం వృత్తి విద్యాకోర్సులకు సంబంధించి మొత్తం 1543 మంది వృత్తి విద్యా కోర్సులకు సంబంధించి 1437 మంది పరీక్షలకు హాజరు కాగా 828 మంది (57.62శాతం) ఉత్తీర్ణులయ్యారు. బాలురు 849 మంది పరీక్షలకు హాజరు కాగా 376మంది (44.29శాతం) ఉత్తీర్ణులయ్యారు. బాలికలు 588 మంది బాలికలు పరీక్షలకు హాజరుకాగా 452 మంది (76.87)శాతం ఉత్తర్ణీలయ్యారు. వృత్తి విద్యా కోర్సుల్లో కూడా బాలకలు హవా చాటారు.

గత సంవత్సరాల ఫలితాల శాతం..

విద్యాసంవత్సరం	ప్రథమ	ద్వితీయ
2023-2024	63.41	74.39
2021-2022	69	72
2020-2021	100	100
2019-2020	100	100
2018-19	67	69
2016-17	62	71
2015-16	48	58
2014-15	48	56
2013-14	48	59

ప్రథమ సంవత్సరంలోలో ఐదోస్థానం..

ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాల్లో ఈ ఏడాది జిల్లా ఐదవ స్థానంలో నిలిచింది. జనరల్ విభాగంలో మొత్తం 15058 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వీరిలో 9548(63.41శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. ప్రథమ విద్యార్థులు పరీక్షలు రాయగా వారిలో 658 మంది ఉత్తీర్ణులయ్యారు.బాలురు 876 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 264 (30.14శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 667 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 394(59.07శాతం) మంది ఉత్తీర్ణీలైనారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో ర్యాంకుల్లోనూ కరీంనగర్ జిల్లా విద్యార్థులు సత్తా చాటారు.

మే 24 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

నేటి నుంచి మే 2వ తేదీ వరకు రీ వెరిఫికేషన్, రీ వాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. మే 24 నుంచి ఫెయిలైన విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షల జరగనున్నాయి. ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు, మధ్యాహ్నం 2.30 నుండి 5.30 వరకు ద్వితయ సంత్సరం విద్యార్థులకు పరీక్షల నిర్వహిస్తున్నాం.

జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జీ.జగన్‌మోహన్‌రెడ్డి

ఎస్సీఈఆర్టీ సైన్స్ సెమినార్‌లో పేపర్ ప్రజెంటేషన్‌కు పారమిత ఉపాధ్యాయుడు ఎంపిక



నవతెలంగాణ - కరీంనగర్

నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలకు చెందిన గణితశాస్త్ర ఉపాధ్యాయుడు లలిత్ మోహన్ సాహు ఎస్సీఈఆర్టీ తెలంగాణా ఆధ్వర్యంలో 2024 ఏప్రిల్ 25-26 మధ్య జరిగే రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్‌లో సెమినార్ పేపర్‌ను సమర్పించడానికి ఆహ్వానం పొందారు. పాఠశాల అనేది ఆవిష్కరణల కేంద్రం అనే సబ్ థీమ్ కింద, రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్‌ని స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తోంది. కరీంనగర్ జిల్లా నుంచి ఎస్సీఆర్టీ ద్వారా ఎంపిక చేయబడిన ఇద్దరు ఉపాధ్యాయులలో లలిత్ మోహన్ సాహు ఒకరు. ఈ సందర్భంగా సాహుని పారమిత విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు అభినందించారు. పాఠశాల డైరెక్టర్స్ రశ్మిత, ప్రసూన, అనూకర్ రావు, వీయూఎం ప్రసాద్, రాకేశ్, వినోద్ రావు, ప్రిన్సిపాల్ రితేష్ మెహతా, ప్రోగ్రాంహెడ్ గోపికృష్ణ, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు అభినందించారు.

పీటీఐలను వెంటనే రీ ఎంగేజ్ చేయాలి


ప్రభాకర్ వేసిన పీటీఐల చిత్రపటం

నవతెలంగాణ - రామడుగు

సమగ్ర శిక్షలో పని చేస్తున్న పార్ట్ టైం ఇన్ స్ట్రక్టర్లను వెంటనే రీ ఎంగేజ్ చేసి విధుల్లోకి తీసుకోవాలని మండలంలోని రుద్రారం జడ్పీ హైస్కూల్లో ఆర్ట్ టీచర్‌గా పని చేస్తున్న ర్యాకం ప్రభాకర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రతి సంవత్సరం రెండు నెలలు తొలిగించి పాఠశాలలు ప్రారంభానికి రీఎంగేజ్ చేయడం వల్ల ఈ రెండు నెలలు ఉపాధి లేక కుటుంబ పోషణ భారమవుతుందన్నారు.

జయంతి ఉత్సవాలు విజయవంతం..

కొండగట్టు ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్

నవతెలంగాణ-మల్యాల

కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఈ నెల 22 నుంచి 24వ తేదీ వరకు చిన్న హనుమాన్ జయంతి వైభవంగా జరిగిందని ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ తెలిపారు. సుమారు 2 లక్షల మంది భక్తులు వచ్చారని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహించినట్లు తెలిపారు. ఉత్సవాలకు సహకరించిన కలెక్టర్, ఎస్పీ, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, పాత్రికేయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మల్లాపూర్ మండల ప్రీమియర్ లీగ్ విజేతగా సంజీవన్ లయన్స్


ట్రోఫీతో జట్టు సభ్యులు

నవతెలంగాణ-మల్లాపూర్

మండల కేంద్రంలో నెల రోజులుగా కొనసాగుతున్న మల్లాపూర్ మండల క్రికెట్ ప్రీమియర్ లీగ్ రెండవ సీజన్ విజేతగా మండల కేంద్రానికి చెందిన సంజీవన్ లయన్స్ బుధవారం విజయం సాధించారు. ద్వితీయ స్థానంలో చిట్టాపూర్‌కు చెందిన స్టార్ ఈఎస్ టీమ్ నిలవగా, తృతీయ స్థానంలో మండల కేంద్రానికి చెందిన కల్వకుంట్ల సంజయ్ అన్న స్టార్స్, నాలుగో స్థానంలో ముత్యంపేటకు చెందిన స్టార్ హెల్త్ వారియర్స్ నిలిచాయి. గోపిడి రాజారెడ్డి స్మారకార్థం గోపిడి శ్రీనివాస్‌రెడ్డి, రమేష్‌రెడ్డి ప్రథమ జట్టుకు రూ.33333, ద్వితీయ జట్టుకు 22222 నగదు బహుమతి అందజేశారు. అనంతరం ఎంపీల్ సీజన్ 2 క్రీడాకారులకు నీటి సరాపర దాత క్యాతం సురేష్‌రెడ్డిని సన్మానించారు. గెలిచిన జట్లకు అల్లూరి సుమన్ కప్‌లను స్పాన్సర్ చేయగా జట్లకు బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి ప్రైజ్‌మనీ ట్రోఫీలను అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆర్సి శివ శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ ఎల్లాల జలపతిరెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్, రీజియన్ సెక్రెటరీ రుద్ర రాంప్రసాద్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బద్దం గంగాధర్, గోపిడి శ్రీనివాస్‌రెడ్డి, పుప్పాల మహేష్, నల్ల బాపురెడ్డి, లవంగ శివకుమార్ ఉన్నారు.

నువ్వుల పంటల పరిశీలన

నవతెలంగాణ-మల్లాపూర్

మండలంలోని నడికుడ గ్రామంలో నువ్వుల పంటలను మండల వ్యవసాయ అధికారి లావణ్య బుధవారం పరిశీలించారు. ప్రొఫెసర్ జయశంకర్ విశ్వ విద్యాలయం పరిశోధన స్థానం నుండి వచ్చిన జెసిఎస్ 3287 నెంబర్ గల నల్ల రకం పంటలు 90 నుంచి 95 రోజులలో కోతకు వస్తుందని అన్నారు. నల్ల రకం నువ్వులు అధికంగా నూనె శాతం ఉంటుందన్నారు. ఆమె వెంట రైతులు అప్పం పోతారెడ్డి, మెండే శ్రీనివాస్ ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ మృతి

నవతెలంగాణ - మానకొండూర్

మండలంలోని గట్టుదుద్దెనపల్లి గ్రామంలో ఈ నెల 22న జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన దామెర స్వాతి అనే వివాహిత ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందింది. స్థానిక సీఐ రాజ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. హన్మకొండకు చెందిన దామెర తిలక్ - స్వాతి అనే నూతన దంపతులు వారి కుటుంబ సభ్యులతో కలిసి కారులో వేములవాడ వెళ్లి వస్తుండగా మండలంలోని గట్టుదుద్దెనపల్లి గ్రామంలో నిర్మిస్తున్న కల్వర్టు వద్ద కారు టైర్ పగిలి కారు కల్వర్టులోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ప్రయాణిస్తున్న ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కరీంనగర్ అపోలో ఆసుపత్రికి తరలించారు. స్వాతి పరిస్థితి విషమించి బుధవారం తెల్లవారు జామున 3గంటలకు మృతి చెందింది. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

మిస్సింగ్ కేసు నమోదు

నవతెలంగాణ-జమ్మికుంట : జమ్మికుంటలో పోలీసు స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు అయినట్టు పట్టణ సీఐ ఒరగంటి రవి తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. జమ్మికుంట మండలంలోని పాపక్కపల్లి గ్రామానికి చెందిన శనిగరపు పుష్పలత వద్ద తండ్రి మైస రామస్వామి (70) కొన్ని రోజుల నుంచి ఉంటున్నాడు. ఈ నెల 19న ఉదయం పుష్పలత పనికి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చేసరికి తండ్రి కనిపించలేదు. వారి ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్టు సీఐ తెలిపారు.

ఇంటర్ ఫలితాలలో 'అల్ఫోర్స్' చారిత్రాత్మక విజయం


విద్యార్థులతో అల్ఫోర్స్ చైర్మన్ డాక్టర్ నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ - కరీంనగర్

ఇంటర్మీడియట్ మొదటి, రెండో సంవత్సరం ఫలితాలలో అల్ఫోర్స్ విద్యార్థులు అద్భుత మార్కులు సాధించి సంచలనం సృష్టించారు. జూనియర్ ఇంటర్మీడియట్ ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు టి.శృతి, సీహెచ్.శ్రీహిత, వి.ప్రణవి, ఏ.శశిప్రీతమ్, కె.వర్షిత్, కె.రుత్విక్, ఎస్.కార్తికేయ, కె.సృజల్, టి.వర్షిత, ఎం.శ్రీవర్ష , పీజీ. ప్రియామృత, కె.వర్షిణి, ఇ.ప్రసన్న, ఎం.రుత్విక, జి.లక్ష్మీప్రసన్న, కె.అభిలాష్ 468 మార్కులతో 16 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అగ్రస్థానంలో నిలిచి చరిత్ర సృష్టించారు. ఇంతేకాక 65 మంది విద్యార్థులు 467 మార్కులు, 117 మంది విద్యార్థులు 466 మార్కులు సాధించడం విశేషం. జూనియర్ ఇంటర్మీడియట్ బైపీసీ విభాగంలో 440 మార్కులకు బి.నిలీమ 438 మార్కులతో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ స్థానంలో నిలిచారు. 8 మంది విద్యార్థులు 437 మార్కులు, 25 మంది విద్యార్థులు 436 మార్కులతో అత్యున్నత స్థానంలో నిలిచారు. జూనియర్ ఇంటర్మీడియట్ ఎంఈసీ విభాగంలో 500 మార్కులకు టి.అఖిల్ 494 మార్కులతో రాష్ట్ర అగ్ర స్థానంలో నిలిచాడు. ఎం.సహస్రరెడ్డి 493 మార్కులు, వి.అక్షయ్వర్థన్ 493 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్మీడియట్ సీఈసీ విభాగంలో 500 మార్కులకు ఎస్.సృష్టిత 492 మార్కులు సాధించగా బి.గ్రీష్మ 491 మార్కులు సాధించింది. సీనియర్ ఇంటర్మీడియట్ ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు కె.కార్తికాబాబు 993 మార్కులు, టి.సాహిత్య 993 మార్కులతో రాష్ట్రస్థాయిలో అత్యున్నత స్థానంలో నిలిచారు. ఎల్.హర్షిత 992, బి.నిహారిక 992, ఎం.పల్లవి 991, డి.శివాంజలి 991, పి.విశ్వాణి 991, కె.మిశ్రా 991, ఎల్.అస్మిత 991, మారియామావిన్ 991, జి.ఉమాకాంత్ 991 మార్కులు సాధించారు. ఇంతేకాక 20 మంది విద్యార్థులు 990, ఆపై మార్కులు సాధించడం విశేషం. సీనియర్ ఇంటర్మీడియట్ బైపీసీ విభాగంలో 1000 మార్కులకు సీహెచ్.నిఖిల్ 990 మార్కులు, బి.అమిత 990 మార్కులు, ఏ.శ్రీనిధి 990 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో విశిష్ట స్థానంలో నిలిచారు. సీనియర్ ఇంటర్మీడియట్ ఎంఈసీ విభాగంలో 1000 మార్కులకు ఎం.వినమ్రత 974 మార్కులు, జి.మహేష్కుమార్ 974 మార్కులు సాధించారు. సీఈసీ విభాగంలో నిమ్రా అజ్మీ 978 మార్కులు ఎం.నజీర్ 972 మార్కులు సాధించారు. పోటీ పరీక్షలతో పాటు ఐపీఈలో కూడా అల్ఫోర్స్ విద్యార్థులు అద్భుత మార్కులతో ఘన విజయం సాధించడం ఎంతో ఆనందంగా ఉందని అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మెన్ డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.



ఎస్వీజేసీ విద్యార్థుల ప్రభంజనం



నవతెలంగాణ - కరీంనగర్

తెలంగాణ 2023-24 ఫలితాల్లో ఎస్వీజేసీ జూనియర్, సీనియర్ ఇంటర్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మొదటి సంవత్సరం విద్యార్థులలో బైపీసీ ఈ.దిలీప్(438), ఎంపీసీ టీ.లిఖిత్ గౌడ్(467), ఎంఈసీ ఏ.వినయ్(488), సీఈసీ ఎం.వైష్ణవి(481), టి.కళ్యాణి(466), ఆర్.లిఖిత(466), ఎం.స్ఫూర్తి(465), ఎస్.లావణ్య(465), సీహెచ్.తేజ రామ్(465), కే.అక్షర(463), కే.కార్తీక్(463), ఎస్.రక్షిత(463), ఎస్.వర్షిత(463), పి.అనన్య(463) మార్కులు సాధించారు. జూనియర్ బైపీసీ విద్యార్థులలో ఈ.దిలీప్(438), ఈ.హర్షిత(436), డి.స్ఫూర్తి(435), కే.రోహిణి(433), జే.పద్మ శ్రీ(433), ఎస్.రిషిత(433) మార్కులు సాధించారు. ఇంటర్ రెండో సంవత్సరం విద్యార్థులు జి.గణేష్ (989), జే.సంతోష్ (989), బి.రాహుల్(989), జి.సాయి భువన(988), జే.హర్షిత(987), ఏ.అంజుశ్రీ(986), ఎం.శ్రీరామ్(986) మార్కులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఎస్వీజేసీ డైరెక్టర్స్ మహిపాల్, వరప్రసాద్, రామ్‌రెడ్డి, హరికృష్ణ, సంతోష్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.



ఇంటర్ ఫలితాలలో సహస్ర జయకేతనం


విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్

నవతెలంగాణ - కరీంనగర్

స్థానిక సహస్ర జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫలితాలలో ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు విజయ దుంధుభి మోగించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 1000కు కే.శివమణి 988, పి.ఆదిత్య 988, కే.వైభవి లక్ష్మి 976, అమీషా బేగం 975 మార్కులు, బైపీసీ విభాగంలో కే.ప్రియాంక 966, సీఈసీ విభాగంలో పి.అంజలి 945, జి.రచన 931, పి.మనీషా 925, జే.కావ్య 918 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులను బి.సంజన 465, ఎం.రవళి 465, కే.సరస్వతి 460, యూ.మానస్విని 458మార్కులు, బైపీసీ విభాగంలో బి.శ్రీజ 420, ఎం.సహస్ర 420మార్కులు, సీఈసీ విభాగంలో ఎం.శ్వేత 454, ఎస్.ఆనందిత 445 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా వీరిని కళాశాల కరస్పాండెంట్ ఎస్.వెంకట్, డైరెక్టర్లు రమేష్, ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్, రాంచంద్రారెడ్డి, అధ్యాపక బృందం అభినందించారు.

శ్రీ చైతన్య విద్యార్థుల విజయభేరి




విద్యార్థిని అభినందిస్తున్న చైర్మెన్

నవతెలంగాణ - కరీంనగర్

ఇంటర్-2024 ప్రథమ, ద్వితీయ ఫలితాలలో కరీంనగర్ శ్రీ చైతన్య విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయభేరి మోగించారు. బుధవారం శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేష్‌రెడ్డి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పుష్పగుచ్చాలతో సత్కరించారు. రెండో సంవత్సరం ఎంపీసీలో బూక్య హరిక 988, జి.మహాలక్ష్మి 988 మార్కులు, బైపీసీలో ఎం.వివేక్ 987, ఎంఈసీలో టి.హారిక 965, సీఈసీలో జె.ప్రశాంత్ 972 మార్కులు, మొదటి సంవత్సరం ఎంపీసీలో ఆర్.వైష్ణవి 468, 467(జి.శ్రీనిత్య బి.వర్షిత్, బి.అక్షర, ఎస్.విష్ణువర్ధన్), 466(14 విద్యార్థులకు) బీపీసీలో 436 (ఎన్.భార్గవి, ఎస్.మేఘనశ్రీ, ఎ.అభ్యుదయ) 435-(జి.మధుహసిని), ఎంఈసీలో ఆర్.హాన్సిక 473, సీఈసీలో ఎ.మధుమిత 484 మార్కులు సాధించారు. నాణ్యమైన కార్పోరేట్ స్థాయి విద్యను ఉత్తర తెలంగాణ ప్రాంత విద్యార్థులకు అందించాలనే ఉద్దేశ్యంతో శ్రీచైతన్య విద్యాసంస్థలు నడుస్తున్నాయని తెలిపారు. శ్రీచైతన్య గ్రూఫ్ ఆఫ్ జూనియర్ కళాశాలలు స్థాపించినప్పటి నుంచి రాష్ట్ర స్థాయి ర్యాంకులకు కేరాఫ్‌గా నిలవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య కళాశాలల డైరెక్టర్ కర్ర నరేందర్‌రెడ్డి, డీన్ జగన్ మోహన్‌రెడ్డి, జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, రాధాక్రిష్ణ, మోహన్ రావు, ఏజీఎం శ్రీనివాస్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో ట్రినిటీ విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులతో ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణ - కరీంనగర్

ఇంటర్ ఫలితాల్లో ట్రినిటీ జూనియర్ కళాశాలలు కరీంనగర్, పెద్దపల్లి విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు ఏ.యశ్వంత్, సీహెచ్.మణిదీష్, బి.వైశాలి, ఆసియా నూరిన్, జి.అజయ్, ఏ.సాత్విక్, టి.రవళి ఏడుగురు 468 రాష్ట్ర స్థాయి అత్యుత్తమ మార్కులు సాధించారు. షిఫా షకీల్. బి.సాహితి, బి.శ్రావ్య, ఎస్.వైష్ణవి, బి.వైష్ణవి, ఎస్.సంజన, కే.ప్రణతి, పి.శ్రావ్య, బి.హితేష్, డి.మహేష్, బి.డేవిడ్ రాజు, ఆర్.నవదీప్, ఎస్.మేఘన, ఓ.శ్రీచందన, ఏరం నాజ్, 15 మంది 467 మార్కులు, 23 మంది 466 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం బైపీసీ విభాగంలో 440 మార్కులకు బి.సింధు 438 మార్కులు, జే.అంజనీ సుమయ్య ఫాతిమా, అనీకా ఇఫ్రాత్, టీ.ప్రసన్న ఆర్.సృజన కుమార్ ఐదుగురు 437 మార్కులు, అలాగే 9 మంది విద్యార్థులు 436 మార్కులు సాధించారు. సీఈసీ విభాగంలో 500 మార్కులకు జీ.రమ్య 487 మార్కులు, మేఘునాథ్ 485 మార్కులు సాదించారు. ఎంఈసీ విభాగంలో 500 మార్కులకు రిషిక శర్మ 488 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు బి.ప్రశాంత్ 992 మార్కులు, ఎస్.అభినయ 991 మార్కులు, ఎస్.లహరి, పి.శ్రీవిద్య, వి.శ్రీతేజ, టి.ప్రవళిక, జీమహాలక్ష్మి 990 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో నిదా హర్మిస్ కే.రాణి, మెంజబీన్ 990 మార్కులు సాధించారు. అలాగే 989 మార్కులు ఆరుగురు, 988 మార్కులు నలుగురు సాధించారు. సీఈసీ విభాగంలో 1000 మార్కులకు డి.సంజన 976 మార్కులు సాధించారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ఫౌండర్, చైర్మెన్ దాసరి మనోహర్‌రెడ్డి పాల్గొని పటిష్టమైన ప్రణాళికలో నిష్ణాతులైన అధ్యాపకుల పర్యవేక్షణలో ఇలాంటి ఫలితాలు సాధించడం సాధ్యమైందన్నారు. రానున్న కాలంలో మరింత ఉన్నతమైన విదార్థులను తయారు చేయడంలో ట్రినిటీ విద్యా సంస్థలు ముందుటాయని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలల చైర్మెన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యాదాహం అంతులేనిదని, దానికై అహర్నిశలు కషి చేస్తామని తెలిపారు. ఈ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థి నందాల సాయి కిరణ్ యూపీఎస్సీ ఎగ్జామ్‌లో ఆల్ ఇండియా 27 ర్యాంక్ (ఐఏఎస్) సాధించారని తెలిపారు. పరిమిత విద్యార్థులతో ఉత్తమ ఫలితాలు సాధించడం ట్రినిటీ వ్యవస్థలకే గర్వకారణం అని తెలిపారు. వారు ఉత్తమ మార్కులు సాధించిన విద్యారులను, తల్లిదండ్రులను, అధ్యాపకులను అభినందించారు. కార్యక్రమంలో వివిధ కళాశాల ప్రిన్సిపాల్స్, డీన్స్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో సాన్వి డిఫెన్స్ అకాడమీ జూనియర్ కళాశాల జయకేతనం


విద్యార్థులతో అధ్యాపకులు

నవతెలంగాణ - కరీంనగర్

తెలంగాణ ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో కరీంనగర్ రేకుర్తి సాన్వి డిఫెన్స్ అకాడమీ కళాశాల అత్యుత్తమ ఫలితాలు సాధించి డిఫెన్స్ ఉద్యోగం కోసం శిక్షణ పొందే విద్యార్థులు కూడా అత్యుత్తమ మార్కులు సాధించగలరని నిరూపించారు. ద్వితీయ సంవత్సరంలో సాన్వి జూనియర్ కళాశాలకు చెందిన పొగాకు విశాల్ 985, దిడ్డి సాయి చరణ్ 979 విజ్ఞాన్ రెడ్డి 978, నస్పూరి ప్రసిదేర్ 976, లాడే అభిలాష్ 968, ఈశ్వర్ 959, ప్రథమ సంవత్సరంలో రాచకొండ రాజు, శివరాం గౌడ్, రాజకుమార్ మనిచరణ్ తేజ లు 464,458,457 మార్కులు సాధించారు. డిఫెన్స్ కోచింగ్ సంస్థల్లో మొదటి స్థానంలో నిలవడం పట్ల యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల నిర్వాహకులు ఎర్రంశెట్టి మునిందర్, సిరిపురం ప్రసాద్, అధ్యాపకులు అభినందించారు.

వాగేశ్వరిలో 'ఉద్భవ్-2024' వేడుకలు

నవతెలంగాణ- తిమ్మాపూర్

మండలంలోని రామకృష్ణ కాలనీలో గల వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ సి ఎస్ ఈ(ఏఐ,ఎమ్ఎల్)రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థులకు "ఉద్భవ్-2024" పేరుతో ఫ్రెషర్స్ పార్టీ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల జనరల్ సెక్రటరీ డాక్టర్ జి.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కళాశాల జాయింట్ సెక్రెటరీ డాక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి, కళాశాల డైరెక్టర్లు వి. వినోద్, సిహెచ్. ప్రకాష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE
1ST ADDL. DIST. JUDGE
AT SIRICILLA
AS.NO. 12 OF 2023

Between:
Meneni Devender Rao
... Appellant
AND
R4].Gannamaneni Sridevi W/o. Ravinder, R/o. Mankammathota, Karimnagar Town & Dist.
R5]. Chennamaneni Madhavi W/o. Sugunakar, R/o. Sapthagiri Colony, Karimnagar Town & Dist.]
... Respondents

Take notice that, the above named appellant preferred the above appeal against Respondents No.1 to 5 before the Hon'ble 1st Addl. Dist. Judge at Siricilla. The bove appeal is posted to **26-04-2024** for personal appearance or through on agent.

So, you shall appear before the Hon'ble court on **26-04-2024 at 10.30AM,** otherwise the matter will be proceed against you.

(By order of the Court)
Sd/-
KODAM SURESH
Advocate
H.No.6-7-1/2/a, Flat No. 1A, 1st Floor, Surabhi Sukruthi Apartments, By-pass Road, Renukanagar,
Post: SIRICILLA-505301,
Cell: 9440405583.
Date: 24-04-2024

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జగిత్యాల
గురువారం | ఏప్రిల్ 25, 2024 | www.navatelangana.com

వంశీకృష్ణ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాములు గౌడ్

నవతెలంగాణ-పెగడపల్లి

పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర రాములు గౌడ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పెగడపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షుడు రాములు గౌడ్ మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు గత పది సంవత్సరాల పాలనలో దేశానికి చేసిందేమీ లేదని, దేశం అభివృద్ధి పథంలో నడవాలంటే యువత ఆలోచించి అన్ని విధాల ఆదుకునే కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని



పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఒరుగల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చాట్ల విజయభాస్కర్, బండారు శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు ఆకుల విష్ణు, పాల్గొన్నారు.

వరిధాన్యంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

అడిషనల్ కలెక్టర్ రాంబాబు

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం



కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన వరిధాన్యంలో నాణ్యత ప్రమాణాలు పాటించి మిల్లుకు పంపాలని జగిత్యాల అడిషనల్ కలెక్టర్ రాంబాబు అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు గూడూర్ అమ్మకపేట గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆయన సందర్శించారు. అనంతరం నిర్వాహలతో ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో నీడ కోసం రైతులకు షెడ్‌ను ఏర్పాటు చేయాలన్నారు. తాగునీరు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఆయనతోపాటు తహసీల్దార్ ప్రసాద్, వ్యవసాయ అధికారి దీపిక, సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ ఉమాపతి, సీనియర్ ఇన్‌స్పెక్టర్ నిజాముద్దీన్, ఏఈవో నరేష్ సీఈవో సతీష్ తదితరులు ఉన్నారు

ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం



ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఇబ్రహీంపట్నం మోడల్ స్కూల్ జూనియర్ కాలేజీలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు ఎంపీసీ సెకండియర్ ఎస్. మధు శ్రీ 955. బైపీసీ సెకండియర్ ఈ సౌమ్య 911. సిఈసి సెకండియర్ ఏ. నికిత 873 ఎంపీసీ ఫస్టియర్ సాయిప్రియ 433. బైపీసీ ఫస్టియర్ ఎ. నికిత 395. సిఈసి ఫస్ట్ ఇయర్ బి.అఖిల 410 మార్కులతో ప్రతిభ కనబర్చడంతో విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ దాసరి నవీన్ ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో పి. అనన్య 970 ప్రథమ స్థానం. ద్వితీయ స్థానంలో ఏ.రిషిక 961. బైపీసీ ద్వితీయ సంవత్సరంలో డి చందన 945. ప్రథమ స్థానంలో ఎస్.హారిక 937. సిఈసి ద్వితీయ సంవత్సరంలో ప్రథమ స్థానంలో టి.శ్రీయ 911. ద్వితీయ స్థానంలో బి.నికిత 876. హెచ్‌ఈసి సెకండియర్ ఎండి.ఇర్ఫాన్ 874 ప్రథమ స్థానం సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో ఏ.సౌజన్య 453/470 ప్రథమ స్థానం సాధించగా ఏ.రజిత 445/470 ద్వితీయ స్థానంలో, బైపీసీలో పి.సింధు 423/440 ప్రథమస్థానం సాధించగా ద్వితీయ స్థానంలో ఎస్ ధరణి 380/440. సిఈసి ఫస్టియర్ గంగోత్రి 421/500 ప్రథమ స్థానం సాధించగా ద్వితీయ స్థానంలో టి. వర్షిని 362/500. హెచ్‌ఈసి ప్రథమ సంవత్సరంలో బి.వరుణ్ 340/500 మార్కులు సాధించి ఉత్తమ ఫలితాలను అందించారు.

కార్యకర్తల సమావేశం విజయవంతం చేయండి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం



ఈనెల 25న ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ధర్మసాగర్ కాలనీలోని వెంకటేశ్వర ఫంక్షన్‌హాల్‌లో జరిగే కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడా శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్సీ నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి, ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు ఈ సమావేశానికి విచ్చేస్తున్నారని తెలిపారు.

అధికారులు మారిన వెబ్‌సైట్‌లో మారదా..?

నవతెలంగాణ-జగిత్యాల టౌన్

జగిత్యాల జిల్లాలో కొన్ని రోజుల క్రితం జిల్లా స్థాయి అధికారుల బదిలీలు జరిగాయి. బదిలీలలో భాగంగా అధికారులు విధుల్లో చేరారు. విధుల్లో చేరిన అధికారులకు సంబంధించిన వివరాలను జిల్లా అధికారిక వెబ్‌సైట్లో మార్చాల్సి ఉన్న ఇప్పటివరకు కొంతమంది అధికారుల పూర్తి వివరాలను వెబ్‌సైట్లో మార్చకపోవడంతో జిల్లా ప్రజలు గందరగోళానికి గురవుతున్నారు ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి వెబ్సైట్ ను ఆధునికరించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

ఓటు వేయడం మన అందరి బాధ్యత

నవతెలంగాణ-జగిత్యాల:



ఓటు వేయడం మనందరి బాధ్యత అని అర్హత గల ప్రతి ఒక్కరూ రానున్న లోక్‌సభ ఎన్నికల్లో తమ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకోవాలని జిల్లా స్వీప్ అధికారులు కోరారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి శ్రీమతి షేక్ యాస్మిన్ బాషా ఆదేశాల మేరకు మున్సిపల్ 6వ వార్డులో బుధవారం స్వీప్ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సంక్షేమశాఖ సహకారంతో ట్రాన్స్ జెండర్‌లతో ఓటరు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మే 13న జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో అర్హత గల ప్రతి ఒక్కరు నిర్భయంగా తమ ఓటు హక్కునువినియోగించుకోవాలని కోరారు. ఏదైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే సివిజిల్ యాప్, ఓటర్ హెల్ప్ లైన్ యాప్ లను ను వినియోగించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సంక్షేమశాఖ అధికారిణి వాణిశ్రీ, స్వీప్ అధికారులు ఎస్ సి కార్పొరేషన్ ఈ.డి.కె. లక్ష్మీనారాయణ, జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి చిత్రు, స్వీప్ జిల్లా కమిటీ సభ్యుడు సిరిసిల్ల శ్రీనివాస్ తో పాటు అంగన్‌వాడీ ఉద్యోగులు, బీఎల్‌వోలు ఉమెన్ ఎంపవర్ మెంట్ ఉద్యోగులు, జిల్లా ఎన్నికల ఐకాన్, ట్రాన్స్‌జెండర్ నిహారిక, ట్రాన్స్ జెండర్లు పాల్గొన్నారు

పారిశుధ్య పనులను పరిశీలించిన కమిషనర్



నవతెలంగా-కోరుట్ల :

పారిశుధ్య కార్మికులు ఉదయం పట్టణంలో పారిశుధ్య పనులను పురపాలక కమిషనర్ పర్యవేక్షించారు. ఈహరితహారం, నాటిన మొక్కలను మీడియం ప్లాంటెషన్ వాటరింగ్ పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ జవాన్లకు, పారిశుధ్య కార్మికులకు పారిశుధ్యంపైన పలు సూచనలు చేశారు. హరితహారంలో నాటిన మొక్కలు ఎండల తీవ్రతకు ఎండిపోకుండా ప్రతిరోజు నీరు అందించాలని సూచించారు.

కాంగ్రెస్ కార్యకర్తలో అసహనం

- కార్యకర్తలను పట్టించుకోని నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి
- నిజామాబాద్ పార్లమెంట్‌పై దృష్టి సారించకపోతే కష్టమే..?

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం



తెలంగాణలో రెండు పర్యాయాలు బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి పరిపాలన కొనసాగించిన తరుణంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా మునిగిపోయింది అనే తరుణంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చి తెలంగాణలో శాసనసభ ఎన్నికల్లో తనదైన శైలిలో పనిచేసి ఎక్కువ మొత్తంలో ఎమ్మెల్యేలను గెలిపించుకొని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పార్లమెంట్ ఎన్నికలు రావడంతో అధిష్టానం సూచన మేరకు నిజామాబాద్ పార్లమెంటు అభ్యర్థిగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని బరిలోకి దించారు. ఇంతవరకు బాగానే ఉన్నా గత రెండు రోజుల క్రితం జీవన్ రెడ్డి నామినేషన్ వేసే క్రమంలో వచ్చే కార్యకర్తలకు కాసంతైన ఆర్థిక చేయూత ఇవ్వకపోవడంతో కార్యకర్తలు వారు తెచ్చుకున్న కార్లలో వారే డీజిల్ పెట్రోల్ పోసుకోవ డంతో నిరాశతో ఉన్నారు. అంతకుముందు నామినేషన్ వేయడానికి వెళ్లిన వారికి బీఆర్ఎస్ అభ్యర్థి ఒక కారుకు మూడు వేల రూపాయల వరకు ఇచ్చినట్లు గ్రామాల్లో ప్రజలు చర్చించుకుంటున్నారు. అలాగే బీజేపీ అభ్యర్థి నామినేషన్ హంగు ఆర్భాటం లేకుండా వేశారు. కానీ నిజామాబాద్ పార్లమెంటులో ప్రజల్లో కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి గెలుపు ఖాయమని వాదనలు ప్రజల్లో నుండి వినిపిస్తున్నాయి. ఇలాంటి తరుణంలో కార్యకర్తలను నిరసన పర్చకుండా ఆర్థిక చేయూతను అందిస్తే కార్యకర్తలు మెరుగ్గా పనిచేస్తారని వాదనలు గ్రామాల్లో వినిపిస్తున్నాయి. గెలిచే అవకాశం ఉన్నా కార్యకర్తలకు ఎంపీ అభ్యర్థి పట్టించుకోవడం లేదని కార్యకర్తలో ఆసహనం నెలకొంది. కోరుట్ల నియోజక వర్గంలో ఉన్న అగ్ర నాయకులలో ఒకరు తన వర్గానికి కార్యకర్తలు తీసుకొచ్చిన వాహనాలకు డీజిల్ పెట్రోల్ పోయించారని గ్రామాల్లో ప్రచారం జోరుగా సాగుతుంది. ఇప్పటికైనా కాంగ్రెస్ అధిష్టానం దృష్టి సారించి కార్యకర్తల్లో ఉత్సాహం నింపేందుకు ఏవిధంగా ప్రయత్నాలు చేస్తుందో వేచి చూడాలి.

ఉపాధి హామీ పథక నిర్వీర్యానికి బీజేపీ కుట్ర

- ఉపాధి హామీ పనిని వ్యవసాయ రంగానికి అనుసంధానించాలి
- ఉపాధి కూలీ రూ. 400కు పెంచాలి
- నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి



కూలీలలో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి

నవతెలంగాణ-సారంగాపూర్

నిరుపేద వర్గాల ప్రజలకు ఆసరాగా నిలుస్తున్న ఉపాధి హామీ పనిని వ్యవసాయ రంగానికి అనుసంధానించాలని నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్‌రెడ్డి అన్నారు.మంగళవారం సారంగాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పల్లె గ్రామ అటవీ ప్రాంతంలో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీల వద్దకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడుతూ పేదప్రజలకు పని కల్పించేందుకు ఉపాధి హామీ పథకాన్ని సోనియాగాంధీ నేతృత్వంలో 2006లో కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిందన్నారు. అప్పటి పరిస్థితులకు అనుగుణంగా ఈ పథకాన్ని ప్రవేశ పెట్టినప్పటికీ ప్రస్తుత పరిణామాల దృశ్య ఈ పథకంలో కొన్ని సవరణలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఉపాధి హామీ కూలీని ఇప్పుడున్న 300 రూ. నుండి 400 రూపాయలకు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతుందన్నారు. ఇందులో భాగంగానే ఉపాధి హామీ పథకానికి 80 వేల కోట్ల నుండి 72 వేల కోట్లు ఆ పై 60 వేల కోట్లకు కుదించడమే ఇందుకు నిదర్శనమన్నారు. గ్రామాల్లో రేషన్ కార్డు ఉన్నవారికి మాత్రమే జాబ్ కార్డులు ఇచ్చారని, గ్రామాల్లో రేషన్ కార్డు లేని వారికి జాబ్ కార్డు లేక ఉపాధి పొందలేకపోతున్నారని కొందరు కూలీలు జీవన్‌రెడ్డికి మొరపెట్టుకున్నారు. 2006తో పోలిస్తే గ్రామాల్లో కుటుంబాల సంఖ్య పెరిగిందని అందుకు అనుగుణంగా అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందించి తద్వారా ఉపాధి హామీ జాబ్ కార్డులు అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఉపాధి హామీ పథకం కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉంటుందని తనని ఎంపీగా గెలిపిస్తే ఢిల్లీ పార్లమెంటులో ఉపాధి హామీ పథకం పై తన వాని వినిపించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కూలీలకు హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎంపీపీ కోల జమున శ్రీనివాస్,పాక్స్ చైర్మన్ ఎలేటి నరసింహారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోండ్ర రామచంద్రారెడ్డి, తాజా మాజీ సర్పంచులు పాంపర్తి లక్ష్మీ, పాల్గొన్నారు.

ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ ప్రారంభం

ప్రారంభించిన కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ మహమ్మద్ ముస్తఫా

నవతెలంగాణ-జగిత్యాల టౌన్

స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల లక్షెట్టిపేట, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల కరీంనగర్, ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల కరీంనగర్, ఆర్ బివిఆర్ఆర్ మహిళా డిగ్రీ కళాశాల అటానమస్ హైదరాబాద్, డిగ్రీ కళాశాలల అసోసియేషన్ నిర్వహిస్తున్న ఉచిత ఆన్లైన్ కోచింగ్‌ను కాకతీయ విశ్వవిద్యాలయ వృక్షశాస్త్ర విభాగ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్పర్సన్ డాక్టర్ మహమ్మద్ ముస్తఫా బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి జనరల్ సెక్రెటరీ టిజిసిటిఏ విచ్చేసి ఆన్లైన్ కోచింగ్ నిర్వహిస్తున్న కన్వీనర్ డాక్టర్ పడాల తిరుపతి, రిసర్స్ పర్సన్‌లను అభినందించారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై సత్యనారాయణ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ఉచిత ఆన్లైన్ కోచింగ్ ద్వారా వెనుకబడిన ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఆన్లైన్ కోచింగ్ ద్వారా విజ్ఞానాన్ని సమపాధించి వివిధ విశ్వవిద్యాలయంలో సీట్ సాధించారని సందర్భంగా కన్వీనర్ డాక్టర్ పడాల తిరుపతి, రిసార్స్ పర్సన్‌ను అభినందించారు. డాక్టర్ జై కిషన్ ఓజ మాట్లాడుతూ గత సంవత్సరపు ఫలితాలను గమనిస్తే ఆన్లైన్ కోచింగ్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని అనుభవం గడించిన అధ్యాపకులు ఇందులో పాల్గొని విద్యార్థులకు లబ్ధి చేకూర్చాలని ఈ సంవత్సరం కూడా అలాగే మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకి వృక్ష శాస్త్రం పట్ల అభిలాష పెంపొందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బివి ఆర్ఆర్ ఉమెన్స్ కళాశాల శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ రజిని, డాక్టర్ ఏ కవిత, డాక్టర్ పి మంజుల, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాల వృక్ష శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జి చంద్రయ్య, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మసులూరు సుల్తానా, డాక్టర్ కే కిరణ్ మై, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు మిత్ర ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ ప్రారంభం

నవతెలంగాణ-జగిత్యాల :



బుధవారం రోజున అల్లిపూర్ గ్రామంలో అల్లిపూర్ రైతు మిత్ర ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ యొక్క ఆఫీస్‌ను జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడూతా అల్లిపూర్ రైతు మిత్ర ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ గత సంవత్సరం నాబార్డ్ చేత మంజూరు చేయబడిందని, ఈ సంవత్సరం మార్చి నెలలో రిజిస్టర్ కావడం జరిగిందన్నారు. ఈ కంపెనీలో దాదాపు 300 మంది 50 ఫార్మర్స్ అయ్యారు అలాగే దాదాపు 5 లక్షల వరకు షేర్ క్యాపిటల్ కూడా కలెక్ట్ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా ఈ కంపెనీ దాదాపు అల్లిపూర్ చుట్టుపక్కల 6 గ్రామాలకు కవర్ చేస్తుందన్నారు.అలాగే ఈ అల్లిపూర్ కంపెనీలో ముఖ్యమైన పంటలు వరి మామిడి పసుపు కొన్ని రకాల వెజిటేబుల్స్, ఈ FPCL ఏర్పాటు వచ్చిన తర్వాత ఎఫ్ సిఎల్ నాబార్డ్ దఫా దఫాలుగా 43 లక్షలు మూడు నుంచి ఐదు సంవత్సరాలు కాలంలో గ్రాంట్ చెల్లించడం జరుగుతుందని అలాగే ఈ ఎఫ్‌ఓకి ఒక సీఈఓ అకౌంటెంట్ ఉండడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే బిజినెస్ ప్లాన్ కూడా ప్రిపేర్ చేయడం జరుగుతుందదన్నారు. అలాగే రైతులందరూ కూడా సుస్థిర వ్యవసాయం వైపు అడుగులు వేయాలని, వైవిధ్యభరిత పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఒక రైతు తన అవసరాలకు సంబంధించిన అన్ని రకాల ధాన్యాలని కూరగాయలను గాని తనే తన పొలంలో పండించుకునేలా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పీఆర్‌టీయూతోనే సాధ్యం

పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు

నవతెలంగాణ-జగిత్యాల టౌన్



ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో పీఆర్‌టీయూ ముందంజలో ఉంటుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు అన్నారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం కోనాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పైడిపల్లి సత్యనారాయణ రావు పదవి విరమణ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంలో వారు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల మూడు సంవత్సరాల సర్వీస్ పెంపు పీఆర్‌టీయూతోనే సాధ్యమైందని, సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరించే వరకు పీఆర్‌టీయూ పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ జగి త్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యాళ్ల అమర్నాథ్ రెడ్డి, బోయినిపెల్లి ఆనంద రావు, కరీంనగర్ పీఆర్‌టీయూ అధ్యక్షులు ముస్కు తిరుపతిరెడ్డి, పెన్షనర్ సంఘం జిల్లా కార్యదర్శి కరబూజ రవీందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్ సభాధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జమీల్, శ్రీనివాసరెడ్డి వేణుగోపాలరావు, ఏబీఎస్ రాజు, మహేష్, ప్రశాంత్ రెడ్డి, బొమ్మ కంటి శ్రీనివాస్, గోవర్ధన్, ప్రసాద్, మల్ రెడ్డి, రత్నాకర్, విజయరావు, పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్సీ పరామర్శ

నవతెలంగాణ-సారంగాపూర్



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం నరసింహులపల్లి గ్రామానికి చెందిన సూద వినయ్ కుమార్ ఇటీవల సౌదీలో గుండెపోటుతో మరణించారు. మంగళవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వారి గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ మసర్తి రమేష్, వైస్ ఎంపీపీ బల్మూరి లక్ష్మణ్ రావు, మాజీ జడ్పీటీసీ సభ్యులు ముక్క శంకర్ తదితరులు ఉన్నారు.

గడ్డంవంశీని గెలిపించండి

కాంగ్రెస్ మహిళ రాష్ట్ర కార్యదర్శి శోభారాణి

నవతెలంగాణ-పెగడపల్లి



పెగడపల్లి మండల పరిధిలోని బతికేపల్లి గ్రామంలో బుధవారం పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి తాటిపర్తి శోభారాణి కోరారు. గ్రామంలోని ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ చేతి గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని వంశీకృష్ణ గెలుపుతో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని అన్నారు. అనంతరం ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎలగొండ కృష్ణహరి, బాలుసాని శ్రీనివాస్ గౌడ్, పోచంపల్లి రవి, మంద సతీష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ ఫలితాల్లో బాలికలదే పైచేయి

నవ తెలంగాణ-జగిత్యాల టౌన్

బుధవారం విడుదలైన ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండియర్ జనరల్, ఒకేషనల్ ఫలితాలలో బాలికల అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని, రాష్ట్రస్థాయిలో జగిత్యాల జిల్లా మొదటి సంవత్సరం ఫలితాలలో 25వ స్థానంలో, రెండో సంవత్సరం ఫలితాలలో 21వ స్థానంలో నిలిచిందని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి బి. నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ప్రభుత్వం ప్రకటించిన అధికారిక వెబ్‌సైట్ tsbie.cgg.gov.in, results.cgg.gov.in లో విద్యార్థులు తమ మార్కులను తెలుసుకోవచ్చని అన్నారు.

పెన్షనర్ల పెండింగ్ సమస్యల పరిష్కారం

నవతెలంగాణ-జగిత్యాల టౌన్

జిల్లాకు చెందిన పలువురు పెన్షనర్ల పెండింగ్ సమస్యలు తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో పరిష్కారం చేయించినట్లు తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరిఅశోక్ కుమార్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని టీపీసీఏ అసోసియేషన్ కార్యాలయంలో పరిష్కార పత్రాలను పెన్షనర్లకు హరి అశోక్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు మాసాలుగా పెండింగులో ఉన్న 20 మంది పెన్షనర్ల వైద్య ఖర్చుల బిల్లులను హైదరాబాద్ డీఎంఈలో మంజూరు చేయించామన్నారు. పదవీ విరమణ చెందినప్పటికీ వివిధ శాఖల్లో పెండింగులో ఉన్న నలుగురి క్రమశిక్షణ కేసులను, ఏ.జీ. కార్యాలయంలో ఉన్న ఇద్దరి పెన్షన్ పెండింగ్ కేసులను టీ ఉద్యోగ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్యల సహకారం తో పరిష్కరించ బడ్డా యని, తమ అసోసియేషన్ పెన్షనర్ల సమస్యల కోసం అహర్నిశలు కృషి చేస్తోంద న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనా థం, సహాయ అధ్యక్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెలుముల ప్రకాశ్ రావు, ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు పి.అశోక్ రావు,సత్యనారాయణ, పాల్గొన్నారు.

ఎల్‌వోసీ చెక్ అందజేత...

నవతెలంగాణ-మేడిపల్లి

మేడిపల్లి మండలంలోని పోరుమల్ల గ్రామానికి చెందిన ఐలవేణి హనుమాన్లు గత కొన్ని నెలల నుండి అనారోగ్య సమస్యల వలన బాధపడుతుండగా అత్యవసర చికిత్స నిమిత్తం వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు మాదం వినోద్ వారి కుటుంబ పరిస్థితిని తెలపడంతో తక్షణమే స్పందించి నిమ్స్ ఆస్పత్రి వైద్య సిబ్బందితో మాట్లాడారు. వైద్య ఖర్చులకు 2 లక్షల పదిహేను వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎల్‌వోసీ మంజూరు చేయించారు. ఎల్‌వోసీ మంజూరు పట్ల హనుమాన్లు కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు కుటుంబ సభ్యులు తెలిపారు.

గోవిందారంలో ఖండిత కందకాల పనులు

తెలంగాణ-మేడిపల్లి



భీమారం మండలం గోవిందారం గ్రామంలోని పెద్ద జంగం బోర్ నందు జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఉపాధి హామీ కూలీలచే 160 కండిత కందకాల త్రవ్వకాలను మండల ఉన్నత స్థాయి అధికారి బి. చిరంజీవి, ఇంచార్జ్ ఏపీవో నవీన్ ఆదేశాల మేరకు ఫీల్డ్ అసిస్టెంట్ ఎలుగుల నీరజ ఆధ్వర్యంలో ఖండిత కందకాల తవ్వకాల పనులను చేపట్టారు.

ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రంలో మొదటి స్థానం సాధించిన మాస్ట్రో



నవతెలంగాణ-కోరుట్ల



ఇంటర్ రెండో సంవత్సర ఫలితాల్లో రాష్ట్రంలో మొదటి, ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించిన జగిత్యాల జిల్లా కోరుట్ల మాస్ట్రో జూనియర్ కళాశాల విద్యార్థులు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆకుల రాజేష్ మాట్లాడుతూ మొదటి సంవత్సర బైపీసీ లో సైస్త నురాన్, సుష్మా సాయి, ఎంపీసీలో సంకోజు నిహారిక, సీతారెడ్డి, వైష్ణవి, శృతి, మహాలక్ష్మి, శ్రీనిధి, శ్రీవల్లి, అక్షయ, హిందూ ర్యాంకులు సాధించి కళాశాలకు తల్లి దండ్రులకు గురువులకు పేరు తెచ్చారని అన్నారు.

"మేడే"కు అన్ని వర్గాలు బంద్ పాటించాలి

అసిస్టెంట్ లేబర్ కమిషనర్‌కు ఏఐటీయూసీ నేతల వినతి

నవతెలంగాణ-జగిత్యాల టౌన్

కార్మిక దినోత్సవం పురస్కరించుకుని "మే" డే నాడు అన్ని వర్గాలు బంద్ పాటించేలా చూడాలని ఏఐటీయూసీ నాయకులు వెన్న సురేష్, కిరణ్ కుమార్, కోరుకంటి శ్రీనివాస్, ఎండీ అథిక్‌లు అధికారులను కోరారు. బుధవారం ఈమేరకు కార్మికశాఖ సహాయ కమిషనర్‌కు నాయకులు వినతిపత్రం అందజేశారు. మే 1న పరిశ్రమలు, వ్యాపార సంస్థలు, దుకాణాలు అలాగే కార్మికులు పనిచేసే ప్రాంతాలు మూసి ఉండేలా కార్మికశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఘనంగా ఆర్టీసీ డిపో నాలుగు

దశాబ్దాల ఉత్సవాలు

నవతెలంగాణ-జగిత్యాల:

బుధవారం జగిత్యాల డిపో నాలుగు దశాబ్దాలుగా ఎన్నో అవార్డులు రివార్డులు పొందుతూ ఉత్తమ డిపోగా పొందిన 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగిన ఉత్సావాలకు డిపో మేనేజర్ సునీత హాజరయ్యారు. విశ్రాంతి ఉద్యోగులు రాష్ట్ర నాయకులు తొగిటి గంగాధర్ ఆధ్వర్యంలో నాలుగు దశాబ్దాల ఉత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ 40 సంవత్సరాల క్రితం జగిత్యాల డిపో కొన్ని బస్సులతో ప్రారంభమై ఆదర్శ డిపోగా అవార్డు పొంది అందరి మన్ననలు పండుతుందన్నారు. రాష్ట్రంలో మొదటి వరుసలో ఉందని దానికి కారణం డ్రైవర్ కండక్టర్లతో పాటు ప్రతి గ్యారేజ్ సిబ్బంది, సెక్యూరిటీ, ఆఫీస్ సిబ్బందిది కూడా కష్టం దాగి ఉందన్నారు. అందరి కష్టం ఫలితమే జగిత్యాల డిపో ఒక ఆదర్శ డిపోగా మారిందన్నారు. ఈ ఉత్సవాల్లో విజిలెన్స్ అధికారి రవీందర్, అసిస్టెంట్ మేనేజర్ హిమ బిందు, మెకానికల్ ఫోర్ మెను కవిత, డీసీ శేఖర్ తాహెరు, హాకీం, ప్రభాకర్, ఏఎస్ నారాయణ, సదానందం అజీజ్, తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/s Shriram Finance Ltd,Metpally Branch, Dist Jagityal** agreed to accord Loan to **Bhimanathi Bhanuprasad S/o Dharmapuri,** Aged 47 Yrs, Occ:Business, R/o H.No.5-23/1/2, Tadlarampur (V) Yergatla (M),Nizamabad (Dist) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **6 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.
Hence this notice

SCHEDULE OF THE PROPERTY

That the Existing RCC Roofed House bearing G.P.No.5-23/1, admeasuring total site area(66'-0" X 42'-0") = 2772.00 Sq.fts or 308.00 Sq.Yds or 257.51 Sq.Mtrs and RCC Roofed Plinth area (48'-0" X 28'-6")=1368 Sq.Fts or 152.00 Sq.Yds situated at Tadlarampur Village of Yergatla Mandal, Nizamabad Dist, within the limits of Gram Panchayat Tadlarampur, under the jurisdiction of Regn.Sub Dist Bheemgal and Regn.Dist.Nizamabad (Subject Matter of the Regd.Gift Settlement Deed Doct No.1062/2024 Dtd.27.02.2024 SRO Bheemgal)

Boundary as
North: Open Plot of B.Lalitha
South: Open Plot of Ambari Narsimloo
East: Open Plot of Gunda Laxman
West: G.P.Road

(R. JAGADISHWER RAO)
Advocate

గీత కార్మికులకు అండగా ఉంటా : సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్

నవతెలంగాణ - తంగళ్ళపల్లి


ఎమ్మెల్యే కేటీఆర్‌కు వినతిపత్రం ఇస్తున్న గీత కార్మికులు

నిత్యం ఉపాధి పొందే గీత కార్మికుల తాటివనం ప్రమాదవశాత్తు కాలిపోయిందని.. వాటిపై ఉపాధి పొందే గీత కార్మికులందరికీ అండగా ఉంటానని సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. తంగళ్ళపల్లి మండలం తాడూరు గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు కాలిపోయిన తాటివనాన్ని బుధవారం ఆయన పరిశీలించి గీత కార్మికులతో మాట్లాడారు. భారీగానే తాటి వనం కాలిపోయిందని ఇవి మళ్లీ చిగురిస్తాయా అని అడిగి తెలుసుకున్నారు. లేదంటే వాటి స్థానంలో అవి తొలగించి కొత్త చెట్లను ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం గీత కార్మికులు ఆదుకోవాలని కేటీఆర్‌కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం గోపాలరావుపల్లె గ్రామంలో ఎల్లమ్మ సిద్దుగానికి హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. పాపయ్యపల్లె గ్రామంలో పెండ్లికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

ఏజెంట్లపై కేసు..

నష్టపోయిన వారు ఫిర్యాదు చేయండి

సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

నవతెలంగాణ సిరిసిల్ల

జిల్లా పరిధిలో సిరిసిల్ల పట్టణంలో గల యూనిక్ మిక్స్ అనే సంస్థలో విడతలు వారిగా డబ్బుల కట్టి టర్మ్ ముగిసిన తరువాత డబ్బులు చెల్లించకుండా కాలయాపన చేస్తున్న సంస్థకు చెందిన ఇద్దరు ఏజెంట్లపై ఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్టు సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. డబ్బులు పెట్టుకొని మోసపోయిన వారు సబంధిత పోలీస్ స్టేషన్‌లలో త్వరగా ఫిర్యాదు చేయాలని అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేట మాండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన దీకొండ సునీల్ అనే వ్యక్తి సిరిసిల్లలో ఓ యూనిక్ మిక్స్ సంస్థకు ఏజెంటుగా పనిచేస్తూ వెంకటాపూర్ గ్రామానికి చెందిన జక్కు లక్ష్మి దగ్గర నెలకు రెండు వేల రూపాయల చొప్పున 49 నెలలు చెల్లిస్తే మీకు కిస్తీలు అయిపోయిన తరువాత రెండు సంవత్సరాలు పూర్తి కాగానే చెల్లించిన దానికి అదనంగా డబ్బులు వస్తాయి అని నమ్మబలికినాడు. అదే గ్రామానికి చెందిన మరో మహిళ పొన్నం సరితను కూడా ఏజెంటుగా పెట్టుకుని అతను మాకు చెప్పినట్లే వెంకటాపూర్ గ్రామంతో పాటు అగ్రహారం, పోతిరెడ్డిపల్లి గ్రామాలలోని సుమారు 800మందికిపైగా సభ్యులకు నచ్చజెప్పి ఈ సంస్థలో చేర్పించారు. జక్కుల లక్ష్మీ పాలసీ టర్మ్ ఫిబ్రవరి 26తో ముగియగా తనకు ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వాలని సునీల్‌ని అడుగగా స్పందించకపోగా, తనకు ఏమీ తెలియదు కంపనీ వారికే సంబంధం ఉంటది, తాను కేవలం ఏజెంటుగా పనిచేసాను మీరు సిరిసిల్లలోని ఆఫీసుకు వెళ్లి అడగండి అని చెప్పాడు. వారు సిరిసిల్ల లోని ఆఫీస్‌కి వచ్చి అడుగగా అతను మీ ఏజెంటుకు సంబంధం ఉంటుంది మాకు ఏమీ తెలియదు అంటూ వారు బెదిరించి పంపించాగా, సునీల్, సరితా డబ్బులు వస్తాయి అని నమ్మబలికి తమతో నెలనెల డబ్బులు కట్టించుకొని టైం అయిపోయినా కానీ మాకు డబ్బులు చెల్లించకుండా తప్పించుకొని తిరుగుతూ మోసం చేసారని ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు. సంస్థలో డబ్బులు కూడపెట్టుకొని మోసపోయిన వారు సబంధిత పోలీస్ స్టేషన్‌లో త్వరగా ఫిర్యాదు చేయాలని, సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని, ప్రజలు తమ భవిష్యత్ అవసరాల కోసం అనుమతి లేని చిట్ ఫండ్ సంస్థలను నమ్మి, డబ్బులు కూడపెట్టుకుంటారని అవసరానికి వారికి డబ్బులు ఇవ్వకుండా పరిమితులను ఉల్లంఘించిన లేదా గ్రూపు సభ్యులకు సకాలంలో డబ్బు చెల్లించక ఇబ్బందులకు గురి చేసే సంస్థల యాజమాన్యాలకు కఠినమైన చర్యలు తప్పవని ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు.

ఎన్నికలప్పుడే నాన్ లోకల్ అభ్యర్థులు వస్తారు

ప్రజా వ్యతిరేక బీజేపీకి తగిన బుద్ధి చెప్పాలి..

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్


మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

నవతెలంగాణ - వేములవాడ

వేములవాడ పట్టణంలో నాన్ లోకల్ నాయకులు వచ్చి మార్నింగ్ వాక్‌ల పేరిట బాగున్నారా అని మాట్లాడే మాటలను ప్రజలు గమనించాలని, ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న బీజేపీకి తగిన బుద్ధి చెప్పాలని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యుడు ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం వేములవాడ పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 10 సంవత్సరాల బీజేపీ ప్రజా వ్యతిరేక పాలన వాళ్లకు కనిపిస్తుంది కాబట్టే రెచ్చగొట్టే విధంగా వాళ్ళ ప్రకటనలు చేస్తున్నారన్నారు. ప్రజల్లో భావోద్వేగాన్ని నింపి ఓట్లు దండుకోవాలని చూస్తున్న వారికి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ప్రజలందరూ ఓటును చేతి గుర్తుపై వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి తోడ్పాటు అందించాలని కోరారు. ఆయనవెంట మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, పట్టణ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్, నాయకులు దాడి మల్లేశం యాదవ్, అంబడి చందు యాదవ్, మేండే రాజు, ప్రభాకర్ ఉన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట



ఎల్లారెడ్డిపేట మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన భీమరి దేవయ్య (55) ఇటీవల తాటి చెట్టుపైనుండి పడి మృతిచెందాడు. ఆయన కుటుంబానికి బుధవారం జెడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు 5వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, బొప్పాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అందె సుభాష్, వరద సతీష్, గుండ్ల రాజయ్య, గడ్డి సురేష్, దండు సాయి, భీమరి హనుమయ్య, కోలకాని శంకరయ్య పాల్గొన్నారు.

ఘనంగా పెద్దమ్మపెద్దిరాజుల కల్యాణం

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ముదిరాజ సంఘం అధ్యక్షులు దేశ్‌పాండీ ఆంజనేయులు, రవి ఆధ్వర్యంలో బుధవారం శ్రీపెద్దమ్మ దేవాలయంలో పెద్దమ్మ పెద్దిరాజుల కల్యాణం వైభవంగా జరిగింది. గ్రామ పురోహితుడు రాచర్ల కృష్ణమూర్తి శర్మ ఆధ్వర్యంలో పెద్దమ్మ పెద్దిరాజుల అలంకరణ, ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయం నుండి శ్రీ పెద్దమ్మ దేవాలయం వరకు 200 మంది మహిళలు బోనాలతో ఊరేగింపుగా వచ్చారు.ముదిరాజ్ సంఘాల రాష్ట్ర ప్రతినిధి పర్ష హనుమండ్లు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, జెడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, సింగిల్‌విండో అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు బండారి బాల్‌రెడ్డి, మేగి నర్సయ్య, గండికోట రవి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు శ్యామ మంజుల, నాయకుడు పర్శరాములుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కాంగ్రెస్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం

నవతెలంగాణ - గంభీరావుపేట

గంభీరావుపేట మండల కేంద్రంలో సామాజిక సేవా కార్యకర్త హమీద్ తండ్రి ముస్తఫా కమల్ పాషా జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని బుధవారం కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం ప్రారంభించారు. కార్యక్రమంలో చలివేంద్రం నిర్వాహకులు మొహమ్మద్ హమీద్, పట్టణ శాఖ అధ్యక్షుడు పాపగారి రాజు, మండల ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ఇస్మాయిల్, నాయకులు వేషాల వెంకటి, గంజాడపు శంకర్, మల్యాల రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

చెక్‌పోస్ట్‌ల వద్ద అప్రమత్తంగా ఉండాలి

సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

నవతెలంగాణ - రుద్రంగి


వాహనాల తనిఖీ పరిశీలిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

చెక్‌పోస్ట్‌ల వద్ద పోలీసులు అప్రమత్తంగా ఉండి తనిఖీలు చేయాలని సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా రుద్రంగి పోలీస్ స్టేషన్ మానాల క్రాస్‌రోడ్ వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ బుధవారం ఎస్పీ తనిఖీ చేసి చేసి వాహనాల నెంబర్ల నమోదు రిజిస్టర్ పరిశీలించడంతో పాటు, ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును పరిశీలించారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతో పాటు, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి నగదు, మద్యం అక్రమ రవాణాను అరికట్టాలని సూచించారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన రోజు నుండి ఈ రోజు వరకు జిల్లాలో 65,99,900 రూపాయలు స్వాధీనం చేసుకొని జిల్లా గ్రీవెన్స్ కమిటీకి అప్పగించినట్టు చెప్పారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం,ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే డయల్ 100కు లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన, ఎన్నికల నియమావళి ప్రకారం ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పోలీస్ స్టేషన్‌లో తనిఖీ

రుద్రంగి పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ అఖిల్ మహాజన్ తనిఖీ చేసి పరిసరాలతో పాటు పలు రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని త్వరితగతిన వాటిని పూర్తి చేయాలని సూచించారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా విధులు నిర్వహించాలని చెప్పారు. బ్లూకోట్స్ టీమ్‌లు 24గంటలపాటు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించాలని, విలేజ్ పోలీస్ అధికారులు తరచు తమకు కేటాయించిన గ్రామాల్లో పర్యటిస్తూ సమగ్ర సమాచారాన్ని సేకరించాలని అన్నారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజు వాహనాల తనిఖీ డ్రంక్ అండ్ డ్రైవ్‌లు నిర్వహించాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ అశోక్, సిబ్బంది ఉన్నారు.

ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో సిరిసిల్ల జిల్లా 13 స్థానం

- సెకండ్ ఇయర్‌లో 16వ స్థానం

- డీఐఈఓ సీహెచ్ మోహన్

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్

ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో రాజన్న సిరిసిల్ల జిల్లా 13వ స్థానంలో నిలిచిందని డీఐఈఓ సీహెచ్.మోహన్ బుధవారం తెలిపారు. సెకండ్ ఇయర్ ఫలితాల్లో 16 స్థానంలో నిలిచింది. ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలకు బాలురు 1331 మందికి 599 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 45 ఉందని వివరించారు. అలాగే వొకేషనల్ విభాగంలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలకు 272 మంది హాజరు కాగా, 87 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 31.99 ఉందని పేర్కొన్నారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలకు బాలికలు 2211 మంది హాజరుకాగా, 1448 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 65.49 ఉందని డీఐఈఓ తెలిపారు. అలాగే వొకేషనల్ విభాగంలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలకు 191 మందికి 134 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 70.16 ఉందని పేర్కొన్నారు. మొత్తం ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో బాలురు, బాలికలు కలిసి 3542 మంది పరీక్షలకు హాజరు కాగా, 2047 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 57.79 ఉందని వివరించారు. అలాగే వొకేషనల్ విభాగంలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలకు బాలురు, బాలికలు కలిసి 463 మంది పరీక్షలకు హాజరు కాగా, 221 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 47.73 ఉందని వివరించారు.

సెకండ్ ఇయర్‌లో..

ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలకు బాలురు 1154 మంది హాజరుకాగా, 596 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 51.65 ఉందని వివరించారు. అలాగే వొకేషనల్ విభాగంలో సెకండ్ ఇయర్ పరీక్షలకు 235 మంది హాజరు కాగా, 117 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 49.79 ఉందని పేర్కొన్నారు. పరీక్షలకు బాలికలు 2026 మంది హాజరుకాగా, 1487 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 73.04 ఉందని డీఐఈఓ తెలిపారు. అలాగే వొకేషనల్ విభాగంలో పరీక్షలకు 204 మంది హాజరు కాగా, 160 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 78.43 ఉందని పేర్కొన్నారు. మొత్తం ఇంటర్ సెకండ్ ఇయర్‌లో బాలురు, బాలికలు కలిసి 3180 మంది పరీక్షలకు హాజరు కాగా, 2083 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 65.5 ఉందని వివరించారు. అలాగే వొకేషనల్ విభాగంలో పరీక్షలకు బాలురు, బాలికలు కలిసి 439మంది పరీక్షలకు హాజరు కాగా, 277 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 63.1 ఉందని వివరించారు.

కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైంది..

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్

నవతెలంగాణ - వేములవాడ


మార్నింగ్ వాకర్స్‌తో వినోద్ కుమార్

కాంగ్రెస్ పాలనపై నాలుగునెలల్లోనే ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. అధికారంలోకి ఎలాగైనా రామని.. నోటికి ఏది వస్తే అది చెప్పి ఇప్పుడు అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయలేక సీఎం రేవంత్‌రెడ్డి మళ్లీ ప్రజలను మోసం చేసేందుకు దేవుళ్లపై ఒట్లు వేసి ఓట్ల రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. బుధవారం వేములవాడ పట్టణంలో మార్నింగ్ వాకర్స్‌తో వినోద్ కుమార్ మాటా ముచ్చటలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాల పునాదులపై ఏర్పాటైందని, ఆరు గ్యారెంటీలలో అర గ్యారెంటీ కూడా అమలు చేయలేదని అన్నారు. డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తామని.. ఇప్పుడు ఆగస్టు 15వరకు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అనడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం నదుల అనుసంధానం చేసి తమిళనాడుకు నీళ్లను తరలించే కుట్రలు చేస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చి గోదావరి బేసిన్‌లో తెలంగాణ నీళ్ల వాటా ఎంతనో తేల్చాలని అన్నారు. నదుల అనుసంధానంపై రాష్ట్ర ప్రభుత్వం నోరుమెదపడం లేదన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోకి చేరి ఎండకు ఎండి వానకు తడిసిపోతున్నాయని, ప్రభుత్వం కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తోందన్నారు. కరీంనగర్‌లో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటై ఇప్పటి వరకు ఎంపీ అభ్యర్థిని ప్రకటించలేదన్నారు. బండి సంజయ్ మతరాజకీయాలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని కానీ.. ఐదేళ్ల కాలంలో బండి సంజయ్ వేములవాడ రాజన్న గుడికి ఐదు కొత్తలు కూడా తీసుకురాలేదని అన్నారు. ప్రజా సమస్యలపై, తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన ప్రయోజనాల కోసం ప్రశ్నించే గొంతునవుతానని, ప్రజలు ఆశీర్వదించి పార్లమెంట్‌కు పంపాలని అభ్యర్థించారు. ఆయనవెంట బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావు, జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఏనుగు మనోహర్‌రెడ్డి, గూడూరి ప్రవీణ్, తీగల రవిందర్‌గౌడ్, రామతీర్థపు రాజు, కౌన్సిలర్లు గోలి మహేష్, నిమ్మశెట్టి విజయ్, రామచందర్, శంకర్, గజనందరావు, ఈర్లపల్లి రాజు, శ్రీకాంత్‌గౌడ్, రాంబాబు, కందుల క్రాంతి కుమార్, భాస్కర్‌రావు, ప్రసాదరావు పాల్గొన్నారు.

రైతులకు సౌకర్యాలు కల్పించాలి

నవతెలంగాణ - చందుర్తి



ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సౌకర్యాలు కల్పించాలని జిల్లా సహకార సంఘం అధికారి అరుణ్ జ్యోతి అన్నారు. బుధవారం మూడపల్లి, మర్రిగడ్డ గ్రామాల్లోని వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను ఆమె పరిశీలించి పలు సూచనలు చేశారు. రైతులు దళారులకు ధాన్యం విక్రయించి మోసపోవద్దని సూచించారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి : సీఐ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ - చందుర్తి


మాట్లాడుతున్న సిఐ వెంకటేశ్వర్లు

పార్లమెంట్ ఎన్నికల్లో నిబంధనలు పాటించాలని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం సాయంత్రం పలు రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. పోలింగ్ రోజున ఓటర్లకు వాహనాలు పెట్టకూడదని సూచించారు. వాట్సాప్ గ్రూప్‌ల్లో రెచ్చగొట్టే పోస్టులు పెట్టొదన్నారు. ఆయన వెంట ఎస్ఐ శ్రీకాంత్ ఉన్నారు.

నూతన అధికారికి సన్మానం



నవతెలంగాణ-కరీంనగర్

కరీంనగర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డిపార్ట్మెంట్‌గా బాధ్యతలు చేపట్టిన ఎం.రవీందర్‌ను టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం, శాలువాతో సన్మానించారు. ఆయన పూర్వపు కరీంనగర్ జిల్లా ఎలగందులకు చెందిన వాడు కావడంతో పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్, మడిపల్లి కాళీ చరణ్ నగేష్ గౌడ్, మన్మిత్ రాజేశ్వరరావు, సర్దార్ హరేమేందర్ సింగ్, నేరెళ్ల కిషన్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట రామస్వామి రాజశేఖర్ రెడ్డి, కర్ణాకర్ శివ, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభ


ఎమ్‌డి.ఆసీఫ్ | ఎమ్ తిరుమలేష్ | పి.రేఖ | జి.శివాని | ఎన్. ఆదర్శ్

నవతెలంగాణ - చందుర్తి

ఇంటర్ పరీక్ష ఫలితాల్లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. రెండోసంవత్సరంలో యండి.ఆసీఫ్ ఎంపీసీలో 955 మార్కులు సాధించి కళాశాలలో టాపర్‌గా నిలిచాడు. యం.తిరుమలేష్ బైపీసీ-953, పి.రేఖ సీఈసీ-906 మార్కులు సాధించారు. జి.శివాని సీఈసీ-860, ఎన్.ఆదర్శ్ బైపీసీ-830 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో సిహెచ్.రాంచరణ్-450, అశ్విని 445, బైపీసీలో పావని 394, సీఈసీలో గ్రీష్మ 358 మార్కులు సాధించి కళాశాలలో టాపర్‌గా నిలిచారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ మల్లేష్ అభినందించారు.

చిప్పలపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు టాప్



నవతెలంగాణ - ముస్తాబాద్

మండలంలో చిప్పలపల్లి గ్రామంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించి జిల్లాలోనే టాప్ నిలిచారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు 101 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 49.5శాతంతో 50మంది ఉతీర్ణులయ్యారు. రెండవ సంవత్సరంలో 72మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా 30 మంది (41.6శాతం) విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారు. రెండో సంవత్సరం ఎంపీసీలో క్యారం అక్షయ 959 మార్కులు, పాతూరి శ్రీనిధి 929 మార్కులు సాధించి జిల్లాలోనే టాప్‌గా నిలిచారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో కీరవేణి స్ఫూర్తి 452 మార్కులు, బైపీసీలో సుంచు చెందిన 409 మార్కులు, సిఈసిలో సంగీతం శ్వేత 426 మార్కులు సాధించినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అరుణ్ కుమార్ తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు నాయకులు, అధ్యాపకులు అభినందించారు.

ఇంటర్ ఫలితాలలో రాచర్ల కళాశాల విద్యార్థుల విజయకేతనం





నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామంలో గల రాచర్ల జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో విజయకేతనం ఎగరవేశారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో మిట్టపల్లి శ్రీహర్ష 470 మార్కులకు 460, బైపీసీలో షేక్ అజ్మతున్నిసా 440 మార్కులకు 427, సిఈసిలో పెద్దోళ్ల ఐశ్వర్య 500 మార్కులకు 449 సాధించారు. ద్వితీయ సంవత్సర ఫలితాలలో ఎంపిసిలో బాధ రాము 1000 మార్కులకు 959, బైపిసిలో జెల్లా సుప్రియ 1000 మార్కులకు 974 , సిఈసిలో బొందుగుల సుప్రియ 1000 మార్కులకు 914 సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పి.శైలజ మాట్లాడుతూ పటిష్టమైన ప్రణాళికతో విద్యాబోధన చేయడం వల్లనే అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధిస్తూ అధిక మార్కులు సాధించామని తెలిపారు. టాప్ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఏలూరి రాజయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో బద్దెనపల్లి గురుకుల విద్యార్థినుల ప్రతిభ

నవతెలంగాణ - తంగళ్ళపల్లి

బుధవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థినులు ఉత్తమ ఫలితాలను సాధించారు. ద్వితీయ సంవత్సరం బైపిసిలో కే.మాధురి 984, ఎం.నందిని 975, జి.అపరంజిత 961, కె.అక్షిత 970, బి.అంకిత 953 మార్కులు సాధించారు. ఎంపీసీలో జి.సింధుజ 978, బి.యమున977, కె.శృతి 975, బి.స్పందన 971, కె.మానస 967 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం బైపిసిలో బి.మమత 435, ఎం.చందన 429, బి.హరిప్రియ 428, డి.వర్షిని 425, టి.శృతి 418, ఎంపీసీలో బి.నందిని 465, జి.అక్షయ, కె.కీర్తన 460, పి.మానస 457, కె..వర్షిత 456 మార్కులు సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ దర్శనాల పద్మ అభినందించారు. ద్వితీయ సంవత్సరంలో 100శాతం, ప్రథమ సంవత్సరం 95శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.

గంభీరావుపేట ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ - గంభీరావుపేట



గంభీరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ద్వితీయ సంవత్సరం 94శాతం, ప్రథమ సంవత్సరం 80శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ప్రిన్సిపాల్ వెంకట్ నాయక్ తెలిపారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో జ్యోతి 1000కి 914 మార్కులు, ఎంపిసీలో పాపాగారి నిత్య సాధన 912, బైపీసీలో షబానా 911, సీఈసి-వర్షశ్రీ 895, నందిని 890 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో స్వాతి 437, బైపీసీలో కీర్తన 435 మార్కులు సాధించినట్లు తెలిపారు.

ఆటో కార్మికులను ఆదుకోవాలని వినతి

నవతెలంగాణ-కరీంనగర్



తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ల జేఏసీ పిలుపుమేరకు బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న తహసీల్దార్ కార్యాలయాలకు వినతిపత్ర కార్యక్రమంలో భాగంగా కరీంనగర్‌లోని అర్బన్, రూరల్ కార్యాలయాలకు మద్దెల రాజేందర్ అధ్యక్షతన వినతిపత్రాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కరీంనగర్ టౌన్ అధ్యక్షుడు మద్దెల రాజేందర్ మాట్లాడుతూ.. ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో 50 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని, మహాలక్ష్మి పథకానికి మేము వ్యతిరేకం కాదు గానీ ఆ పథకం మా జీవితాలకు గొడ్డలి పెట్టుగా మారిందన్నారు. ప్రత్యామ్నాయ మార్గాలను చూపాలని, సంవత్సరానికి 12000 కాదు నెలకు రూ.12వేలు ఇవ్వాలని, 8000 ఉన్న ఇన్సూరెన్స్ వేయి రూపాయలకు తగ్గించాలన్నారు. ప్రత్యేక ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ఆత్మహత్య చేసుకున్న ప్రతి ఆటో డ్రైవర్ కుటుంబానికి రూ.25లక్షల నష్టపరిహారం ఇవ్వాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈరవేణి కుమార్, కొత్తూరు సత్యనారాయణ, శ్రీనివాస్, వాల్క రమేష్, తదితరులు పాల్గొన్నారు.

లోయర్ మానేరు జలాశయంలో యువతి మృతదేహం లభ్యం

నవతెలంగాణ - తిమ్మాపూర్



మండలంలోని లోయర్ మానేరు జలాశయంలో ఓ మహిళ మృతదేహం బుధవారం ఉదయం లభించింది. స్థానికుల వివరాల ప్రకారం.. కరీంనగర్‌లోని జ్యోతినగర్‌కు చెందిన పుల్లూరి అనూష (32)గా గుర్తించారు. మృతురాలు ఇండియన్ బ్యాంక్ ఉద్యోగిగా పని చేస్తున్నట్లు సమాచారం. మంగళవారం అనూష మిస్ అయినట్లు రెండవ టౌన్ పోలీస్ స్టేషన్లో బంధువులు ఫిర్యాదు చేశారు. కాగా మృతికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మిషన్ భగీరథ నీటిని సక్రమంగా వినియోగించుకోవాలి



మహిళతో మాట్లాడుతున్న డీపీవో

నవతెలంగాణ-రామగిరి

రామగిరి మండలం బుధవారం పేట గ్రామంలో బుధవారం పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి లత ఆకస్మికంగా సందర్శించి త్రాగునీటి వసతలను, పారిశుధ్య పనులను పరిశీలన చేస్తూ, మిషన్ భగీరథ నీటిని సక్రమంగా వినియోగించాలని, వడగాలులు తీవ్రంగా ఉన్నందున ప్రజలు వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మంథని డివిజన్ డీఎల్పీవో శంకర్ రామగిరి మండల ఎంపీవో సమ్మిరెడ్డీ, కార్యదర్శి శ్రీధర్ పాల్గొన్నారు.

గుత్తాధిపత్య బూడిద సామ్రాజ్యానికి శ్రీకాకుళం రాజులు

- బూడిద చెరువులో లొలి
- స్థానికేతర కాంట్రాక్టర్ల ఆధిపత్యం
- స్థానిక సూపర్‌వైజర్ మీద దాడి గాయాలు
- బూడిద తరలింపులో చక్రం తిప్పుతున్న ఆ నలుగురు
- ఏ టెండర్ అయినా ఆ వారికే
- ఇతరులు వస్తే అసహనం, గొడవలు



నిలిచిపోయిన లారీలు

నవ తెలంగాణ-రామగుండం

ఎన్టిపిసి నుంచి విద్యుత్ ను ఉత్పత్తి చేసే క్రమంలో వచ్చే బూడిదను రామగుండం కుందనపల్లిలోని బూడిద చెరువులో నిల్వ చేసి అక్కడి నుంచి లారీల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. దీనికి ఎన్టిపిసి టెండర్లు పిలిచి పనులు కాంట్రాక్టర్ లకు అప్పగిస్తోంది ఈ కాంట్రాక్ట్ ప్రతీసారి తమకే వచ్చేలా నలుగురు వ్యక్తులు చక్రం తిప్పుతూ ఆధిపత్యం చాలాయిస్తున్నారు. తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించేలా నిన్న రాత్రి ఒక చిన్న కాంట్రాక్టర్ వద్ద పని చేస్తున్న సూపర్ వైజర్ మీద దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. గొడవ పెద్దది కావడంతో ఎన్టిపిసి సి. ఐ. ఎస్. ఎఫ్ బలగాలు రంగంలోకి దిగాయి. గొడవ కారణంగా బూడిద రవాణా చేసే లారీలు అన్ని నిలిచి పోయాయి.

సంఘటనా వివరాలు..

బూడిద చెరువులోని ఎస్ 2 ఫెజ్‌లో ఓ కాంట్రాక్టర్ వద్ద సూపర్ వైజర్ గా విధులు నిర్వహించే ఓ యువకుడిపై గుత్తాధిపత్య కాంట్రాక్టర్ మనుషులు దాడికి దిగారు.ఎస్ 2 ఫెజ్ వద్ద ఉన్న ర్యాంప్ రోడ్ తమదే అని ఇతరుల లారీలతో తమ కాంట్రాక్టర్ కు ఇబ్బందిగా మారిందని వెంటనే లారీలు తొలగించాలని మద్యం మత్తులో గొడవకు దిగినట్లు సమాచారం. ఈ గొడవలో తన పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని బాధితుడు వాపోయాడు. తమ కాంట్రాక్టు ముగిసినా అక్రమంగా బూడిద తరలిస్తున్నా రని పలువురు ఆరోపిస్తున్నారు.

బూడిద టెండర్‌లు ఇలా

ఎన్ టి పి సి నుంచి వచ్చే బూడిదని బూడిద చెరువు నుంచి తరలించేందుకు ఆ సంస్థ టెండరు నిర్వహించి ఆ పనులు అప్పగిస్తోంది. కానీ ప్రతీ సారి ఈ పనులు కేవలం నలుగురు మాత్రమే దక్కించుకుని పనులు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఎన్టిపిసి బూడిద ను రోడ్ల నిర్మాణాలకు , సింగరేణి గనుల ఫిల్లింగ్ కు ఇతర పనులకు వినియోగిస్తున్నారు.

ఏ టెండర్ అయినా ఆ నలుగురే..

యాజమాన్యం వేసే ఏటెండర్ అయినా ఆ నలుగురే దక్కించుకునేలా సిండికెట్‌గా చలామణి అవుతు ఆధిపత్యం చెలాయిస్తూ కొత్తగా ఎవరైనా చిన్న చితక కాంట్రాక్టర్ లు వస్తే వీరి దౌర్జన్యం కి ఎదురు నిలవలేక పోతున్నారు.

ఆ నలుగురిలో ఆర్ఎఫ్‌సీఎల్ స్కామ్ బాధ్యులు?

గుత్తాధిపత్య కాంట్రాక్టర్‌లో ఆర్ఎఫ్‌సీఎల్ స్కామ్ బాధ్యుడు బాధితులకు న్యాయం చేసేందుకు వేసిన అనధికార అఖిల పక్ష కమిటీ సభ్యుడు కూడా ఉన్నట్లు కొంతమంది నిరుద్యోగులు ఆరోపనలు వస్తున్నాయి.

నిలిచిన బూడిద రవాణా..

దాడి కారణంగా బూడిద రవాణా నిలిచిపోయినట్లు పలువురు చిన్న కాంట్రాక్టర్ లు తెలిపారు. సిఐఎస్ఎఫ్ బలాగాలు బూడిద చెరువుపై మొహరించారు.

కాంట్రాక్టులు ప్రభావిత ప్రాంత ప్రజలకు ఇవ్వాలి

జూపాక శ్రీనివాస్
సీపీఐఎంఎల్. ప్రజాపంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి



ఎన్టీపీసీ యాజమాన్యం బూడిద కాంట్రాక్టులు ప్రభావిత ప్రాంత నిరుద్యోగ యువతకు కేటాయించాలి. ధనికుల సంపద పెరుగుదలకు ఉత్సా హం చూపించకుండా గతంలో కాంట్రా క్టులు ఇచ్చినవారికి మరల ఇవ్వకుండా చర్యలు చేపట్టాలి. పది పదిహేను యేండ్లుగా కొంతమందికే కాంట్రాక్టులు కేటాయించ దానికి గల కారణాలు సంస్థ యాజమాన్యం బహిర్గతపర్చాలి.

ఇంటర్మీడియట్ ఫలితాల్లో కేజీబీవీ విద్యార్థుల ప్రభంజనం



నవతెలంగాణ-ముత్తారం:



బుధవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ముత్తారం కేజీబీవీ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఇంటర్మీడియట్ ఫస్టియర్ సిఇసిలో 86.6శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, 449 మార్కులతో పి.రక్షిత మొదటి స్థానం లో నిలిచింది. ఫస్టియర్ ఎంపిహెచ్‌డబ్ల్యూలో 88.2 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, ఎస్. వరలక్ష్మి, సిహెచ్.సాత్విక, ఎ.అమూల్యలు 471 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచారు. అదేవిధంగా సెకండియర్ సిఇసిలో 78.26శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, టి.రజిత 952 మార్కులు సాధించిమొదటి స్థానంలో నిలిచింది. అదేవిధంగా సెకండియర్ ఎంపిహెచ్‌డబ్ల్యూలో వంద శాతం విద్యా ర్థులు ఉత్తీర్ణత సాధింగా, ఎం.శ్రావ్య 969 మార్కులతో మొదటి స్థానంలో నిలిచింది. ఆల్ ఓవర్ కళాశాలలో 89శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో సత్తా చాటారు. సెకండియర్ సిఇసిలో బి.రశ్మి త 674, హెచ్ఇసిలో కె.రాము 595, ఎంపిసి సెకండియర్‌లో జి.అభిలాష్ 811చ కె.సుస్మిత 793, బైపిసి సెకండియర్‌లో ఎన్.సంధ్య రాణి 809, ఎ.విష్ణమాచారి 801 మార్కులు సాధించారు. ఓవరాల్‌గా సెకండియర్‌లో 58శాతం, ఫస్టియర్‌లో 25 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా దరియాపూర్ మోడల్ స్కూల్‌లోని జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఎంపిసి ఫస్టియర్‌లో గూట్ల అశ్విత 450, రాపల్లి శ్రావణి 445, సెకండియర్‌లో పత్తి అనిల్ రెడ్డి ఎంపిసిలో 955 మార్కులు సాధించారు.


ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన శ్రీకాకతీయ కళాశాల విద్యార్థులు

నవతెలంగాణ-గోదావరిఖని:

బుధవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో స్థానిక శ్రీ కాకతీయ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ఫస్టియర్ ఎంపిసిలో జి.హాసినీ 467, పి.అమృత వర్షిణి 467, బైపిసిలో హఫ్సా యామిన్ 436, ఆర్.భువన కృతి 436, సిఇసిలో కె.సాహితి 476, జి.అనిరుద్ 476, సెకండియర్ ఎంపిసిలో పి.స్ఫూర్తి 992, కె.సాయి హర్షిత 988, ఆర్.సుప్రియ 985, ఎం.చరిత 982, ఎ.అక్షిత 981, సెకండియర్ బైపిసిలో డి.ఆక్షయ శేఖర్ 982, అమ్రిన్ అఫ్సా 980, సెకండియర్ సిఇసిలో యు.మల్లిక 974 మార్కులు సాధించారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు కళాశాల చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, సిబ్బంది అభినందనలు తెలిపారు.

కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంత పోరాటం

నవతెలంగాణ-గోదావరిఖని:



సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంత పోరాటం చేస్తామని బీఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య అన్నారు. గోదావరిఖనిలోని బీఎంఎస్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా అపరిష్కృతంగా ఉన్న వారసుల ఉద్యోగాలను పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని, మారు పేర్లు మార్పిడికి ఆదేశాలు జారీ చేయాలని, సొంతింటి పథకం అమలుకు ఆదేశములు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల హరిణ్, మాదాసి రవీందర్, పోరండ్ల వెంకటేశం, తాట్ల లక్ష్మయ్య, పల్లె శ్రీనివాస్, నీలం శ్రీనివాస్, తుమ్మ గట్టయ్య, ఎల్లావుల కోటయ్య, కొప్పుల సత్యనారాయణ, బండారి శ్యాంసుందర్, కసిరెడ్డి నరసింహులు తదితరులున్నారు.

ఇసుక డంపును పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

నవతెలంగాణ-ముత్తారం:



రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ మంథని ముత్తారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖమ్మంపల్లి శివారు ప్రాంతం వద్ద ఇసుక డంప్ చేసి, నిల్వ చేశారన్న సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్ఐ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. సుమారు 60 టాక్టర్ల ఇసుక నిలువ ఉంచిన డంపును గుర్తించారు.

ఓడేడు మానేరు వంతెనను సందర్శించిన ఆర్అండ్‌బీ సీఈ

- కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లనే ప్రమాదం
- అధికారుల ప్రాథమిక అంచనా

నవతెలంగాణ-ముత్తారం:



వంతెనను పరిశీలిస్తున్న అధికారులు

ఈదురు గాలుల బీభత్సానికి నేల కూలిన పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామం-జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గర్మిళ్లపల్లి గ్రామాల మధ్య మానేరుపై నిర్మాణంలో ఉన్న వంతెన ఇటీవల నేల కూలిన విషయం విధితమే. ఈ ప్రమాదంపై ఆర్అండ్‌బీ చీఫ్ ఇంజనీర్ (సీఈ) మోహన్ నాయక్ ఉన్నతాధికారు లతో బుధవారం సందర్శించి, ప్రమాదం జరిగిన తీరుపై పరిశీలించారు. వంతెన నిర్మాణం భాగంగా పిల్లర్ల గిర్డర్లు ఏర్పాటు చేసే క్రమంలో గిర్డర్ల కింద చెక్కలను కాంట్రాక్టర్ ఏర్పాటు చేశారని, అయితే దీనికి నెల కాలపరిమితి ఉంచే ఆ చెక్కలను తొలగించి పూర్తి స్థాయి బిగించాల్సి ఉండగా, ఏళ్ల తరబడి అలాగే ఉండటంతో చెక్కలు చెదలు వచ్చి పిల్లర్లపై ఉన్న గిర్డర్లు నేల కూలాయని, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలంగానే ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా అంచనా వేసినట్లు తెలిపారు. అంతేగాకుండా మొత్తం వంతెన నిర్మాణంలో 120 గిర్డర్లు ఏర్పాటు చేయాల్సి ఉండగా, 58 గిర్డర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రస్తుతం మూడు గిర్డర్లు నేల కూలాయని, మిగిత గిర్డర్ల కింద కూడా ఇలాంటి చెక్కల ఏర్పాటుతోనే ఉన్నాయని, వాటిని తక్షణమే తొలగించి, పూర్తి స్థాయి బిగించాలని కాంట్రాక్టర్‌కు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. అంతేగాకుండా క్వాలిటీ ఎలాంటి తప్పున్న శాఖపరమైన చర్యలుంటాయని, అవసరమైతే క్రిమినిల్ కేసులు ఉంటాయని, అంతేగాకుండా సదరు కాంట్రాక్టర్ వేరే చోట పని చేస్తుండగా, అక్కడ నిధుల నుంచి దీనికి జరిగిన నష్టాన్ని వసూలు చేస్తామని హెచ్చరించారు. నాణ్యత లోపాలు ఉంటే ఆ సమయంలో ఇక్కడ విధులు నిర్వహించి, వేరేచోట ట్రాన్స్‌ఫర్ అయిన వారిపై కూడా చర్యలు ఉంటాయని తెలిపారు. సాయి కన్స్ట్రక్షన్ వారు ఇప్పటివరకు చేసిన పనిలో 43 శాతం పనులు పూర్తి చేశారని, పనులకు సంబంధించి 21 కోట్ల పేమెంట్ చేయడం జరిగిందని తెలిపారు. రెండు సంవత్సరాల్లో పూర్తి చేయవలసిన పనిని సరైన సమయంలో పూర్తి చేయకపోవడంతో జనవరిలో టర్నెట్ చేసి, కంపెనీకి సంబంధించిన 1.6 కోట్ల డిపాజిట్‌ని రికవరీ చేశామని తెలిపారు. చేసిన పనులకు కంపెనీ ప్రభుత్వం 60లక్షల రూపాయలు చెల్లించాల్సి ఉందని తెలిపారు. అనుకున్న నిధులతో పనులు పూర్తి స్థాయిలో జరగని కారణంగా దాని బడ్జెట్‌ను 63 కోట్లకు పెంచడం జరిగిందని అన్నా రు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉన్నందువల్ల పనులు పెండింగ్‌లో పడ్డాయని చెప్పారు. ఎన్నికల కోడ్ అయిపోయిన వెంటనే పనులు ప్రారంభిస్తామని చెప్పారు. ఆయన వెంట ఎస్ఈ చందర్ సింగ్, ఈఈ రాములు, డీఈ జాఫర్, ఎఇ జావిద్ ఉన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరుగైన ఫలితాలు

ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన

నవతెలంగాణ-పెద్దపల్లి



ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు మెరుగైన ఫలితాలు సాధించాయని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన బుధవారం తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు 48.95, ప్రయివేట్ జూనియర్ కళాశాలలు 43.36, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ కళాశాలలో 60.6, ప్రయివేటు కళాశాలలో 44.6 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. కమాన్పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన ఆర్.శ్రీనిధి జిల్లా టాపర్‌గా నిలిచి 1000 మార్కులకు గాను 985 మార్కులు సాధించిందని, మొదటి సంవత్సరపు ఇంటర్ ఫలితాలలో గోదావరిఖని జూనియర్ కాలేజ్‌కు చెందిన మునజ్జ అనే విద్యార్థిని 500 మార్కుల గాను 493 మార్కులు, మరో విద్యార్థిని కే.స్ఫూర్తి 486 మార్కులు సాధించారని అన్నారు. అలాగే మంథనిలోని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని, ప్రథమ సంవత్స రంలో ఎంపీసీ 470 మార్కులకు గాను సిహెచ్. సాహిత్య, ఆర్.వైష్ణవి లకు 441 మార్కులు, టి.సౌజన్య 430మార్కులు, బైపీసీ 440 మార్కులకు గాను బి.మనుష, ఎస్.హర్షిత, ఎం.లిపిక 432 మార్కులు, కే.గ్రెస్ 430 మార్కులు సాధించారని అన్నారు. ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలలో ఎంపీసీలో 1000 మార్కులకు గాను ఎస్.అక్షిత 972 మార్కులు, కె.లతా దేవి 935 మార్కులు, బైపీసీలో 1000 మార్కులకు గాను ఎండీ సానియా 980 మార్కులు, నైనా అన్జుమ్ 975 మార్కులు సాధించారని తెలిపారు.

ఉద్యోగ అవకాశాల గురించి తెలుసుకున్నాకే ముందడుగు వేయాలి

- అంతర్జాతీయ న్యాయవాది కావేటి శ్రీనివాస్ రావు - ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో కెరియర్ గైడెన్స్‌పై అవగాహన సదస్సు

నవతెలంగాణ-పెద్దపల్లి



మాట్లాడుతున్న శ్రీనివాస్ రావు

విదేశాలకు చదువుల కోసం, ఉద్యోగాల కోసం వెళ్లే విద్యార్థులు, ఉద్యోగార్థులు అక్కడి అవకాశాలపై పూర్తిస్థాయిలో తెలుసుకున్నాకే ముందడుగు వేయాలని అంతర్జాతీ య న్యాయవాది కావేటి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పెద్దపల్లిలోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కావేటి శ్రీనివాసరావు మాట్లాడుతూ అందరికీ అందుబాటులోకి టెక్నాలజీ వచ్చిన ఈ కాలంలో విద్యార్థులు కెరీర్‌ని సీరియస్‌గా తీసుకొని గొప్ప విజయాలు సాధించాలని కోరారు. రానున్న రోజులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ లాంటి రంగాల్లో అనేక అవకాశాలు ఉంటాయని వీటిని అందిపుచ్చుకోవడానికి యువత సిద్ధంగా ఉండాలని కోరారు. భారత యువత ఎంతో టాలెంటెడ్ అని, సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటే విదేశాల్లో మంచి హోదాల్లో సెటిల్ కాగలుగుతారని తెలిపారు. ఇంటర్నేషనల్ కౌన్సిలర్, ఎడ్యుకేషనలిస్ట్ అయిన విక్ గాఫ్ని (డైరెక్టర్ ఆఫ్ ఇంటర్నేషనల్ లా ఫర్మ్ కావేటి ఇంటర్నేషనల్) మాట్లాడుతూ..ఏ దేశానికి వెళ్లిన అక్కడి చట్టాలను గౌరవించాల్సి ఉంటుందని, అందుకే అక్కడికి వెళ్లే ముందే ఆ దేశానికి సంబంధించిన అన్ని వివరాలను తెలుసుకోవాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల డాక్టర్ అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ మణి గణేష్, నల్లగొండ వివేక్, అల్లా రాధిక, చిలుక అవినాష్, ఆదిత్య, పాల్గొన్నారు.

పకడ్బందీగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ

అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్

నవతెలంగాణ-పెద్దపల్లి



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్‌లాల్ ధర్మారం మండల కేంద్రంలో దొంగతుర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్‌లాల్ మాట్లాడుతూ నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ లలో నమోదు చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-జూలపల్లి



జూలపల్లి మండలం కేజీబీవీ పాఠశా లలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష రాసిన విద్యార్థులు 46 పాసైన వారు 29, 63శాతం పాస్ అయినట్లు ప్రిన్సిపాల్ వరుణ్ జ్యోతి ప్రకటనలో తెలిపారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులు ఎం అక్షిత ఎంపీసీ 463 / 470, ఎం దివ్య ఎంపీసీ 460/470, ఎం.సంధ్య ఎంపీసీ 459/470, అలాగే బైపిసి ప్రథమ సంవత్సర విద్యార్థులు కే దివ్య 418/440, జి వర్షిని 417/440గా విద్యార్థులు ప్రతిభను కనబరిచారని ప్రిన్సిపాల్ వరుణ్ జ్యోతి తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో మంథని గురుకుల ప్రభంజనం

నవతెలంగాణ-మంథని



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదలు చేసిన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో గురుకుల విద్యార్థులు ప్రభంజనం చాటారు. మంథని పట్టణం లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలురు)కు చెందిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో బౌతు అభిషేక్ 1000/956 మార్కులు,విద్యాచరన్ 895 మార్కులు,అభిలాష్ 894 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో ఎల్.పవన్ కుమార్ 1000/893 మార్కులు,అజయ్867 మార్కులు సాధించారు. ఇంటర్మీడి యట్ మొదటి సంవత్సరంలో జెట్టి. శ్రీనివాస్ ఎంపీసీ విభాగంలో 470/458 మార్కులు,జే సంతోష్ 470/446 మార్కులు, ఆర్.రాజకుమార్ 470/441 మార్కులు,బైపీసీ భాగంలో ఎం రామ్ చరణ్ 440/372,అజయ్ 351 మార్కులు సాధించారు.అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ వెంకట్రామిరెడ్డి అభినందించారు.ఉన్నత విద్య కోసం గురుకులాలను సద్వినియోగం చేసుకోగలరని ఆయన కోరారు.రాష్ట్రంలో గురుకులాల ద్వారా నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

వాణీపాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

నవతెలంగాణ-రామగిరి



రామగిరి మండల కేంద్రంలోని వాణి సెకండరీ పాఠశాలలో యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎంఏ ఖయ్యూం మాట్లాడారు. విద్యార్థులలో ఉత్సాహాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించ డమే లక్ష్యంగా ఈ వేడుకలు నిర్వహించామని ఆయన అన్నారు.అలాగే పిల్లలను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్ర చాలా గొప్పదని తెలియజేశారు.కార్యక్రమంలో యూకేజి విద్యార్థులు ఆటపాటలతో కార్యక్రమాన్ని అలరింపజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రేమలీల, పిఈటి బుద్ధుల తిరుపతి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం



నవతెలంగాణ-గోదావరిఖని:

బుధవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో స్థానిక కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. సెకండియర్ ఎంపీసీ విభాగంలో ఇ.నవ్య శ్రీ 990, సిహెచ్.సాత్విక 983, ఎ.అక్షిత రెడ్డి 980, ఎం.హన్సిక 980, సెకండ్ ఇయర్ బైపిసి విభాగంలో బి.భావన తేజస్వి 959, సెకండ్ ఇయర్ సిఈసి విభాగంలో ఎస్.అభినయశ్రీ 914 మార్కులు సాధించారు. అదేవిధంగా ఫస్ట్ ఎంపీసీ విభాగంలో ఓ.యశ్వంత్ 465, ఆర్. మోక్షిత్ 456, ఎస్.రుషికేష్ 455, ఫస్ట్ ఇయర్ బైపిసి విభాగంలో ఎం.దీక్షిత్ గౌడ్ 408, ఫస్ట్ ఇయర్ సీఈసి విభాగంలో ఆర్.అక్షయ 450, తస్మియా ఫాతిమా 440, ఎండి.సాహిల్ 437 మార్కులు సాధించారు. ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా ఇంటర్మీడియట్ ఫలితాల్లో విద్యార్థులు తమ సత్తా చాటడం పట్ల కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల చైర్మన్ డాక్టర్ నాగండ్ల రవికుమార్, డైరెక్టర్ నాగండ్ల జమున, ప్రిన్సిపల్ ఎం.వెంకన్న, అకామెడిక్ ప్రిన్సిపాల్ సందుపట్ల తిరుపతిరెడ్డి కళాశాల అధ్యాపకులు అభినందించారు.

జీడీకే 1 సీహెచ్‌పీని తనిఖీ చేసిన డీఎంఎస్ ఎలక్ట్రికల్

నవతెలంగాణ-గోదావరిఖని:



సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జీడీకే 1 సీహెచ్‌పీని డీఎంఎస్ ఎలక్ట్రికల్ బిశ్వనాథ్ బెహ్రా ఆకస్మికంగా బుధవారం తనిఖీ చేశారు. ఈ కార్యక్ర మంలో ఏజీఎం ఇఅండ్ ఎం ఆర్జీ-1 ఎస్వి.రామమూర్తి, సేఫ్టీ ఏజీఎం ఇఅండ్ఎం కె.అశోక్ కుమార్, డీజీఎం ఇఅండ్ఎం గీతేంద్ర సింగ్, జీడీకే 1,3వ ఇంక్లైన్ మేనేజర్ డి.రమేష్‌బాబు, ఇతర అధికారులు డి.శ్రీనివాస్, పి.శ్రీనివాసరావు,బి.హరీష్,ఇ.రాజేశ్వర రావు, బి.రాజేందరేన, బి.మల్లేశం ఉన్నారు.

పెద్దపల్లి ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు తెలిపిన తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘం

నవతెలంగాణ-గోదావరిఖని:



పెద్దపల్లి ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘం తరుపున అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్ మద్దతు తెలిపారు. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిని తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, పూలబొకే అందజేసి సన్మానించారు. పెద్దపల్లి ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపునకు తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘం తరుపున కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఈ సందర్భంగా చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామిని వారు కోరారు.

పేద విద్యార్థినికి ఆపన్నహస్తం

నవతెలంగాణ-గోదావరిఖని క్రైం:



చెక్ అందజేస్తున్న పింగిళి భాస్కర్ రెడ్డి

అమెరికాలో నివాసముంటున్న ఏనుగు పూజ వివేక్ వర్ధన్ రెడ్డి కూతురు సితార పుట్టిన రోజు సందర్భంగా గోదావరిఖని మార్కండేయ కాలనీకి చెందిన పింగిళి భాస్కర్ రెడ్డి రాణి మనువరాలు సితారకు బర్త్ గిఫ్ట్‌గా జ్యోతి గాంధీ ఫౌండేషన్ నిర్వహణలో కష్టాల్లో ఉన్న తిలక్ నగర్‌కు చెందిన మానస అనే పేద విద్యార్థినికి అపన్న హస్తం అందించారు. మానసకు భాస్కర్ రెడ్డి అర్థిక సహాయం అందజేశారు. అలాగే స్థానిక గణేష్ నగర్‌లోని మదార్సా ఆశ్రమంలో పిల్లల మధ్య బర్త్ డే కట్ చేశారు. ఆశ్రమ పిల్లలకు పాకెట్ మనీ అందించారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

అడిషనల్ కలెక్టర్ పి రాంబాబు

నవతెలంగాణ-మల్లాపూర్

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అడిషనల్ కలెక్టర్ పి రాంబాబు అన్నారు. బుధవారం మండలంలోని ముత్యంపేట సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ధాన్యాన్ని కాంటా చేసిన వెంటనే ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. అనంతరం రైతుల వద్ద ఆధార్ కార్డు పట్టాదార్ పాస్ పుస్తకం బ్యాంక్ అకౌంట్ ను తీసుకొని ఓపి ఎంఎస్ నందు వివరాలను నమోదు చేయాలన్నారు.



సూచనలు చేస్తున్న అడిషనల్ కలెక్టర్

ఆయన వెంట సంఘ అడాప్షన్ ఆఫీసర్ ఎండి నిజాముద్దీన్, డిటి ఉమాపతి, తహసీల్దార్ వీర్ సింగ్, సంఘ సిఈఓ రమేష్, సిబ్బంది రైతులు ఉన్నారు.

ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన శ్రీ విద్యకి సన్మానం

నవతెలంగాణ-కరీంనగర్ రూరల్



ఇంటర్ బైపీసీ మొదటి సంవత్సరం ఫలితాలలో 440 మార్కులకు 436 సాధించిన మనువాడ శ్రీ విద్యను మేలుకో నవతరం సంస్థ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేలుకో నవతరం సంస్థ వ్యవస్థాపకుడు బిరుదుల ప్రవీణ్, మనువాడ వనజా శంకర్, రాములు, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

బీజేపీలో చేరికలు

నవతెలంగాణ-చొప్పదండి



కండువా కప్పుతున్న బండి సంజయ్‌కుమార్

చొప్పదండి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్లో బుధవారం బీజేపీ పట్టణ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్ బిజెపి ఆధ్వర్యంలో పలు పార్టీల నుంచి కరీంనగర్ ఎంపీ, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ సమక్షంలో బీజేపీలో చేరారు. బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు మంద శ్రీరామ్, హనుమండ్ల రాజశేఖర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బీనవేని వెంకటేశం, వర్తక సంఘం మాజీ అధ్యక్షుడు సిరిపురం గంగారం, మంద అంజయ్య ఉన్నారు.

కోరం లేక సమావేశం వాయిదా

నవతెలంగాణ-చొప్పదండి



మాట్లాడుతున్న ఎంపీపీ చిలుక రవీందర్

చొప్పదండి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చిలుక రవీందర్ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా హాజరు కాకపోవడంతో కోరం లేక సమావేశాన్ని వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్ వేణు గోపాల్‌రావు, ఎంపీఓ రాజగోపాల్‌రెడ్డి, ఎంపీడీవో సూపరింటెండెంట్ వి. శ్రవణ్ కుమార్, పీఆర్ఏఈ విజయ సారధి, ఏపీవో రాజు, జూనియర్ అసిస్టెంట్ ప్రభాకర్, టైపిస్ట్ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

ఘనంగా శ్రీసీతారామ చంద్రస్వామి రథోత్సవం

నవతెలంగాణ - గంగాధర



రథం లాగుతున్న గ్రామస్తులు

గంగాధర మండలంలోని గట్టుభూత్కూర్ గ్రామంలో బుధవారం శ్రీ సీతారామ చంద్రస్వామి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని గుట్టపై కొలువుదీరిన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామి స్వయంభుగా వెలిశారు. భక్తులు కోరిన కోర్కెలు తీర్చే స్వామిగా ప్రతీతి చెందగా, ప్రతి యేటా స్వామి వారి ఉత్సవాలు వైభవంగా జరుగుతాయి. భక్తులు భారీ సంఖ్యలో స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ కంకణాల విజేందర్ రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు రాజగోపాల్ రెడ్డి, నాయకులు గంగాధర కనకయ్య, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బీఎస్పీకి వాసాల రామస్వామి రాజీనామా

నవతెలంగాణ-జమ్మికుంట



మాట్లాడుతున్న వాసాల రామస్వామి

బీఎస్పీకి వాసాల రామస్వామి రాజీనామా చేసినట్టు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పదవికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి బుధవారం రాజీనామా చేస్తున్నట్టు తెలిపారు. అలాగే బీఎస్పీ జమ్మికుంట మండల అధ్యక్షులు పంజాల దిలీప్ గౌడ్, వీణవంక మండల అధ్యక్షుడు కొంగల కుమార్ యాదవ్, ఇల్లందకుంట మండల అధ్యక్షుడు మంద శివ శంకర్, మండల కమిటీ బాధ్యులందరూ రాజీనామా చేస్తున్నట్టు తెలిపారు.

ఎస్ఆర్‌కే మిల్క్ డైరీ పార్లర్ అవుట్ లెట్‌ను ప్రారంభించిన తుమ్మేటి

నవతెలంగాణ-జమ్మికుంట

జమ్మికుంట మండలంలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో ఎస్ ఆర్‌కే మిల్క్ డైరీ పార్లర్ అవుట్ లెట్‌ను ఆ సంస్థ చైర్మన్ మారుతితో కలిసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కసుబోసుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పాము కాటుతో మహిళ మృతి

నవతెలంగాణ-మల్లాపూర్

పాముకాటుకు మహిళ మృతి చెందిన ఘటన మండలంలోని నడికూడా గ్రామంలో బుధవారం ఉదయం జరిగింది. పోలీసుల, కుటుంబ సభ్యుల తెలిపిన వివరాల ప్రకారం..ఓబులాపూర్ తండా గ్రామానికి చెందిన భూక్య సునీత (33) సంవత్సరాలు వ్యక్తిగత కారణాలవల్ల గత కొద్ది కాలంగా నడికుడ గ్రామంలో గల తన అక్క అయినటువంటి గుగులావత్ కవిత ఇంటి వద్ద ఉంటుంది. మంగళవారం రాత్రి భోజనం చేసి అనంతరం తన అక్క ఇంటి ముందు నేలపై పడుకుంది. ఆ క్రమంలో ఉదయం అందాద 3 గంటల సమయంలో ఏదో గుర్తు తెలియని పాము కాటు వేసింది. సునీత చేతులు కరవడంతో ఆసుపత్రికి తీసుకు వెళ్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. మృతురాలి అత్త భూక్య దేవ కరుణాబాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినప్పుడు ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు.

ఇంటర్‌లో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన తోకల శృతి

నవతెలంగాణ-మేడిపల్లి



శృతిని అభినందిస్తున్న అల్ఫోర్ అధినేత

భీమారం మండలంలోని గోవిందారం గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నేత తోకల నరసయ్య- రజిత చిన్న కూతురు తోకల శృతి ఇంటర్ ఫస్టియర్ అల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో చదువుతోంది. బుధవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో ఎంపీసీలో 470 మార్కుల గాను 468 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి శృతిని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థినికి స్టేట్ ర్యాంకు రావడం పట్ల గోవిందారం గ్రామస్తులు అభినందించారు.

ఇంటర్ ఫలితాలలో ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-మల్లాపూర్

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాలలో ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ప్రథమ సంవత్సరం సీఈసీలో బి.చంద్రశేఖర్ 433/500, సిహెచ్ శరణ్య 430/500, బి. భావన 422/500, పి. మహేశ్వరి 397/500, ఆర్. అంజలి 366/500 మార్కులు సాధించారు. బీపీసీలో సిహెచ్ సాహితి 385/440, ఎం శివ సంజన 377/440, కే మేఘన 377/440, ఎస్ గంగ తులసి 372/440, ఎంపీసీలో జి. లక్ష్మీనర్సయ్య 452/470, జి. వైష్ణవి 450/470, కే. మనోజ్ కుమార్433/470, కే. మధుమిత 430/470, టీ. భవాని 425/470, బి. కీర్తన 401/470, ఈ. అక్షయ 401/470 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో సీఈసీలో పి. శ్రీను 887/1000, బి. మేఘన 878/1000, పి. రాకేష్ 816/1000, ఏ. నవీన్ 815/1000 మార్కులు సాధించగా, ఎంపీసీలో ఏ శ్రీజ 959, ఈ నందిని 954, జీ రుచిత 938, ఏం నవ్య 931, పి. రుచిత 931, ఎస్ లహరి 931, వీ రసన్య 925, సిహెచ్ నేహ 917, టీ.మంజూష 917, ఏ. అర్షిత 916, ఏ మీనాక్షి 914, ఎం. మధు 913 మార్కులు సాధించారు. బైపీసీలో జె. శ్రీజ 945, యూ. సవిత 885, పి. రజిత 872,ఎస్. రుచిత 871,ఈ రిషిత 856, అబ్దుల్ నేహ 840, ఈ రియ 836 మార్కులు సాధించారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 119 మంది విద్యార్థులకు గాను 104 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 109 మంది విద్యార్థులకు గాను 102 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారు. ప్రిన్సిపల్ అలీముద్దీన్ అభినందించారు.

మండలంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు

నవతెలంగాణ-మల్యాల

ఇంటర్ ఫలితాలలో మల్యాల మండల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మండలంలోని తాటిపల్లి జూనియర్ కళాశాల, టీఎస్ఆర్ఎస్ లో ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపీసీలో కే.గాయత్రి, వి.అక్షర, కే.రిషిత, ఏ.మీనాక్షి 436/440 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు. అలాగే ఎంపీసీలో కే.సాహిత్య 467/470, ఎస్.దీపిక 465/470, కే.సాత్విక 465/470 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో కే.కళ్యాణి 988/1000, మేడి హాసిని 987/1000లు, బైపీసీలో టి.అశ్విత 990/1000 మార్కులు సాధించారని తెలిపారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

నూకపల్లి మాడల్ స్కూల్‌లో..

మల్యాల మండలంలోని నూకపల్లి మాడల్ స్కూల్‌లో ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో వోలపు శ్రీనిజ 439/370, కాడ అక్షయ 418/470, ద్వితీయ సంవత్సరంలో పసుతోటి హరిప్రియ 897, కొక్కుల నవీన్ 873/1000 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ సరితా దేవి తెలిపారు. బైపీసీ ప్రథమ సంవత్సరంలో డి.ఈశ్వరీ 416/440, టి.నిహారిక 402/440, ద్వితీయ సంవత్సరంలో కే.వీణ 900/1000, ఈ.దీపిక 893/1000 మార్కులు, సీఈసీ ప్రథమ సంవత్సరంలో పి.అనిరుధ్ 359/500, ద్వితీయ సంవత్సరంలో సిరిగిరి నర్మద 834/1000 మార్కులు సాధించారు.

ఇంటర్ ఫలితాలలో సీఓఈ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ దేవేందర్

నవతెలంగాణ-తిమ్మాపూర్

ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసిన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కేంద్రం, అలుగునూర్, కరీంనగర్ విద్యార్థులు అగ్రగామిగా నిలిచారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో (9) మంది విద్యార్థులు, గుడుగుంట్ల హారిక, ఎదిగిరాల అశ్విత, యూజమా శజ్మీన్, ఇండ్ల ప్రదీప్, దుప్పటి చరణ్, మాగి కళ్యాణ్, బస్వా రాజశేఖర్, తడిగొప్పుల మణిదీప్ 470 మార్కులకు గాను 466, గంప శ్రావణి 465 మార్కులతో స్టేట్ ర్యాంక్ సాధించారు. బీపీసీలో (5) మంది విద్యార్థులు 440 మార్కులకు గాను పెరికె శరణ్య 437 మార్కులు, బేగరి కృష్ణవేణి 436 మార్కులు దుర్గం సంధ్య 436 మార్కులు గంప ప్రజ్ఞాని 436 మార్కులు, దుర్గం స్వప్న 436 మార్కులు సాధించారు.అలాగే ఇంటర్మీడియేట్ ద్వితీయ సంవస్సరములో 1000 మార్కులకు గాను ఎంపీసీ లో (985) మార్కులు ఆకుల వర్షిణి, (982) మార్కులు కొర్రపాటి వర్శిత సాధించారు. అలాగే బీపీసీలో బండారి సతీష్ కుమార్ 970 మార్కులు, వేలుపుకొండ మేఘన 968 మార్కులు సాధించారు.అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులందరిని కళాశాల ప్రధానాచార్యులు జి.దేవేందర్, అధ్యాపకులు అభినందించారు.

ఉన్నత ఆశయాలను సాధించాలి

- శాతవాహన విశ్వ విద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీరంగ ప్రసాద్
- కిమ్స్ హోటల్ మేనేజ్‌మెంట్ వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ-కరీంనగర్

క్రమశిక్షణతో ఉన్నత ఆశయాలను సాధించి, ఏ రంగంలోనైనా ముందుకు సాగాలంటే విలువలతో కూడిన నైపుణ్యాలను కలిగి ఉండాలని శాతవాహన విశ్వ విద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీరంగ ప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక కిమ్స్ హోటల్‌లో మేనేజ్‌మెంట్ కళాశాలలో 'అడియోస్' పేరుతో వీడ్కోలు సమావేశంలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు మార్గ నిర్దేశం చేశారు. విశిష్ట అతిథిగా కిమ్స్ విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ పెర్యాల రవీందర్ రావు మాట్లాడుతూ..కమ్యూనికేషన్ మెలకువలు, వ్యక్తుల మధ్య నైపుణ్యాలను ఉండాలన్నారు. అలాగే కిమ్స్ విద్యాసంస్థల వైస్ చైర్మెన్ సాకేత్ రామారావు మాట్లాడుతూ..హోటల్ మేనేజ్‌మెంట్ రంగంలో 100 శాతం ప్లేస్‌మెంట్ కల్పిస్తున్న ఏకైక కళాశాల కిమ్స్ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల అని గుర్తు చేశారు. అనంతరం 79 మందికి ప్లేస్‌మెంట్స్ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ సాకేత్ రామారావు, ప్రిన్సిపాల్ అన్నురెడ్డి, ప్యాకల్టీ యశ్వంత్, హరీష్, మనోజ్, సృజన, అనూష, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



అభినందిస్తున్న డాక్టర్ శ్రీరంగ ప్రసాద్

రైతులను ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వం

సర్దార్ రవీందర్ సింగ్

నవతెలంగాణ-కరీంనగర్

ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం రైతులను ఇబ్బందులు పెడుతోందని, కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యానికి తేమశాతం తక్కువగా ఉందని సాకులు చెబుతూ కొనుగోలు చేయడం లేదని బీఆర్ఎస్ నాయకులు సర్దార్ రవీందర్ సింగ్ ఆరోపించారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రం వద్ద ప్రాథమిక సౌకర్యాలు లేకపోవడంతో అకాల వర్షాలకు ధాన్యం తడుస్తోందని, దీంతో వడ్లను మళ్లీ మళ్లీ ఆరబోసి రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద జరుగుతున్న జాప్యం వల్ల గత్యంతరం లేక రైతులు వ్యాపారులకు తెగ నమ్ముకుంటున్నారన్నారు. చాలా ప్రాంతాల్లో క్వింటాల్‌కు రూ.1800లు చొప్పున రైతులు అమ్ముకుంటున్నారని, దీంతో ఒక క్వింటాల్‌పై నాలుగు వందల రూపాయలు నష్ట పోతున్నారని తెలిపారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో 1300 పైగా కేంద్రాలు ఓపెన్ చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని, కానీ కేవలం 420 సెంటర్లు మాత్రమే కొనుగోలు చేస్తున్నాయన్నారు. ఉమ్మడి జిల్లాలో 15 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా వేసిన అధికారులు ఈరోజు వరకు లక్ష టన్నుల ధాన్యం కూడా కొనుగోలు చేయలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అంచనా వేసిన ధాన్యం ఎంత? ఇప్పటివరకు ఎంత కొనుగోలు చేశారు? ఎంత రైతులకు పేమెంట్ చేశారు? ఎన్ని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొంటున్నారో వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, కెమసారం తిరుపతి, మేకల చంద్రశేఖర్ యాదవ్, విద్యార్థి నాయకుడు చైతన్య, తూల భాస్కర్‌రావు, జయంత్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సర్దార్ రవీందర్ సింగ్

ఇంటర్ ఫలితాలలో జగిత్యాల శ్రీ చైతన్య ప్రభంజనం



విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

నవతెలంగాణ-జగిత్యాల టౌన్

బుధవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో జగిత్యాల శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాక్‌లు సాధించినట్టు కళాశాల కరస్పాండెంట్ ముసిపట్ల రాజేందర్ తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఫలితాలలో బైపిసి విభాగంలో 1000 మార్కులకు ముసిపట్ల శ్రీనిధి 991, ఎంపీసీ విభాగంలో తాటిపెల్లి హాసిని 991 మార్కులు, సిఇసి విభాగంలో పలాడీ సుస్మిత 975 మార్కులు, ఎంఈసి విభాగంలో ఏ తరుణ్ 975 మార్కులతో రాష్ట్ర స్థాయిలో నిలిచినట్టు తెలిపారు. ఇంటర్ ఫలితాలలో ప్రథమ సంవత్సరం ఎంపీసీలో మొహమ్మద్ అస్లమ్ 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించారు. సిఇసి విభాగంలో పొలంపెల్లి సాయి కుమార్ 500 మార్కులకు గాను 482, ఎంఈసి విభాగంలో సిహెచ్ హర్షిని 500 మార్కులకు గాను 483 మార్కులు సాధించారు. ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన విద్యార్థులకు ,ఈ విజయానికి కృషి చేసిన అధ్యాపక బృందానికి కరస్పాండెంట్ ముసిపట్ల రాజేందర్ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, కళాశాల డైరెక్టర్ నేరెళ్ల మల్లేశం గౌడ్ పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలలో నవ్య బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినుల ప్రభంజనం



విద్యార్థినులను అభినందిస్తున్న కలెక్టర్

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాల జిల్లాలోని నవ్య బాలికల కళాశాల విద్యార్థినులు ఇంటర్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. ఎంపీసీ 2వ సంవత్సరంలో అట్కాపురం శాలిని 990/1000 సాధించి రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంక్, జూపాక మాధురి 989/1000 స్టేట్ 3వ ర్యాంక్, బైపీసీ మొదటి సంవత్సరంలో గడిపెల్లి హాసిని 435/440 స్టేట్ 3వ ర్యాంక్, సీఈసీ మొదటి సంవత్సరంలో ఆకుల సాత్విక 463/500లు సాధించారు. ఈసందర్భంగా అత్యుత్తమ మార్కులు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చిన విద్యార్థినులను జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేష్, ప్రిన్సిపాల్ గాలిపెల్లి ఈశ్వర్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జగిత్యాల అల్ఫోర్స్ జూనియర్ కళాశాల విద్యార్థుల విజయకేతనం



ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

బుధవారం ప్రకటించిన ఇంటర్మిడియల్ ఫలితాల్లో జగిత్యాల అల్ఫోర్స్ జూనియర్ కళాశాలలకు చెందిన విద్యార్థులు స్టేట్ ర్యాంకులు సాధించారు. ఒకళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ వి.నరేందర్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను పట్నం వర్షిత్ 467, శ్రీపతి సిద్ధార్థ 467, తన్నీరు కృష్ణవేణి 467, రాజారపు లహరిక 467, అల్లే నిషిత 467, భోగ భార్గవి 467, ఇనుగుర్తి అంకిత్ సాయి 466 మార్కులు పొందారు. బైపీసీ విభాగంలో 440 మార్కులకు నగునూరి హర్షిత 437, సలేహా టబసుమ్ 436, మార్కులు, సీఈసీ విభాగంలో 500 మార్కులో గాను కుమ్మరాజుల శివ చరణ్ 490 అతిగా అన్నం 489 మార్కులు సాధించారు. రెండవ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను ఆడ్డగట్ల అన్విత 990, యాస కీర్తి రెడ్డి 988, ముస్కాన్ మెహెక్ 988, సంకీల రవి 987, కదారి రమ్య 987, గుండి సమన్విత 987, అఖిల 987, కాసారపు గాయత్రి 986, చల్ల లావణ్య 986, బైపిసి విభాగంలో 1000 మార్కులకు కొమురవెల్లి సార్వాని 979, సిఇసి విభాగంలో 1000 మార్కులకు గాను మదీహ నజీర్ 976, మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను డాక్టర్ నరేందర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, విద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలలో మెరిసిన పేదింటి విద్యా కుసుమం

ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయి నాలుగో ర్యాంక్ సాధించిన సిద్ధార్థ్

నవతెలంగాణ-జమ్మికుంట

జమ్మికుంట పట్టణానికి చెందిన అనుముల సిద్ధార్థ బుధవారం వెలుబడిన ఇంటర్ పరీక్ష ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో నాలుగో ర్యాంకు సాధించి తన సత్తా చాటారు. తెలంగాణ ఇంటర్ బోర్డు విడుదల చేసిన ఇంటర్ పరీక్ష ఫలితాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న అనుముల సిద్ధార్థ ఎంపీసీలో 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి తన సత్తాను చాటారు. సిద్ధార్థ చిన్నప్పటినుండి కష్టపడి చదువుతూ ప్రతి తరగతిలోనూ మొదటి స్థానంలో ఉత్తీర్ణత సాధించి, సిద్ధార్థ పదవ తరగతి జమ్మికుంట పట్టణంలోని ఒక పాఠశాలలో చదివి 10 జీపీఏ సాధించారు. సిద్ధార్థ తండ్రి ప్రసాద్ కార్పెంటర్‌గా పనిచేస్తూ ఉండగా, తల్లి ఒక ప్రైవేట్ పాఠశాలలో ఆయాగా పనిచేస్తూ సిద్ధార్థను చదివిస్తున్నారు.

శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థుల విజయ దుందుభి



విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్, ప్రిన్సిపాల్

నవతెలంగాణ - చొప్పదండి

చొప్పదండి మండల కేంద్రంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలల విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో విద్యార్థులు విజయదుందుభిని మోగించినట్లుగా కళాశాల కరస్పాండెంట్ రత్నాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ వెంకటరమణలు తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 972, 972, 968, 962, 956, 956, 949, 947, 932, 930, 930, 913, 905, 901, ప్రథమ సంవత్సరంలో466, 457, 457, 451, 447, 437, 437, 430, 428, 423, 409, 400 మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల యజమాన్యం అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఆంజనేయులు, స్వప్న, గంగాధర్ పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో ఎస్.ఆర్ విజయకేతనం



నవతెలంగాణ-తిమ్మాపూర్

కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అలుగునూర్8వ డివిజన్‌లో గల ఎస్ఆర్ కళాశాలలకు సంబంధించిన ఇంటర్ మీడియట్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాల వివరాలను జోనల్ ఇంఛార్జి నేదురు తిరుపతి వెల్లడించారు. అలుగునూర్‌లోని ఎస్ఆర్ మెయిన్ క్యాంపస్‌లో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.ఇంటర్ ప్రథమ, ద్వితీయ ఫలితాల్లో రాష్ట్రంలోనే ఉత్తమ ర్యాంకులు సాధించిందని తెలిపారు. ఇది కేవలం కరీంనగర్ జిల్లాకు చెందిన ఫలితాలు మాత్రమేనని పేర్కొన్నారు. ఎంపీసీ ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో ఆశ్రిత్ పోగుల 468 మార్కులు బండ అక్షయ్, దీక్షిత్, సంధ్య, కావ్య, పావని, వినీల, శ్రీమయి 467 మార్కులు సాధించినట్లు చెప్పారు. అదేవిధంగా ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో గుజ్జుల మణిదీప్ రెడ్డి992, అనుదీప్ హన్సిక 991, వైష్ణవి, వినూత్న, ప్రభ 990 మార్కులు సాధించడమేగాక, ఇంటర్ బైపీసీలో జాహ్నవి, పూజిత, శ్రీహాసినికి 436 మార్కులు ప్రత్యూషకు 435 మార్కులు వచ్చినట్లు తెలిపారు. కరీంనగర్ జోనల్ పరిధిలోనే సుమారు 50మందికి పైగా స్టేట్ ఐదులోపు ర్యాంకులు సాధించినట్లు చెప్పారు. మార్కులు సాధించిన విద్యార్థులను ఎస్ ఆర్ జోనల్ ఇన్‌చార్జితో పాటు విద్యాసంస్థల అధినేత వరదారెడ్డి డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, ప్రిన్సిపాల్ నాగార్జునా రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, మారుతి, శ్రీనివాస్ రెడ్డి అభినందించారు.

సీపీఐ(ఎం) వెంటే మేమంతా..

(మొదటిపేజీ తరువాయి)

సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌కు ప్రజలు ఘన స్వాగతం పలికారు. మహిళలు ఆటపాటలతో ఆదరించి ఆశీర్వదించారు. తమ వెంట మేముంటామని ఆయనతో కలిసి ఊరంతా కలియతిరిగారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, నాయకులు, కార్యకర్తలతో కలిసి జహంగీర్ ప్రజల సాధకబాధకాలు తెలుసుకుని.. ఎన్నికల్లో తమను ఆశీర్వదించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అధ్యక్షత వహించగా జహంగీర్ మాట్లాడారు.

భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నా.. ఓటేసి పార్లమెంట్‌కు పంపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. 30 సంవత్సరాలుగా ప్రజా క్షేత్రంలో ఉంటూ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేస్తున్నానన్నారు. ఈ ఎన్నికలలో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి తనను గెలిపిస్తే పార్లమెంటులో కొట్లాడి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. బీజేపీ, బీఆర్ఎస్ కాంగ్రెస్ అభ్యర్థులు ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తులు కాదన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల బచ్చన్నపేట ప్రాంతానికి నేటికీ సాగునీరు అందక.. భూగర్భ జలాలు అడుగంటిపోయి వేలాది ఎకరాల పంట పొలాలు ఎండిపోతున్నాయన్నారు. జనగామ ప్రాంతానికి పరిశ్రమలు లేక నిరుద్యోగ సమస్య పెరిగిందని, ఉపాధి కోసం పట్టణాలకు వెళ్లి కూలి పనులు చేస్తున్నారని చెప్పారు. ఈ ఎన్నికల్లో సీపీఐ(ఎం)కు అవకాశం ఇస్తే.. జనగామ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. వ్యవసాయ మార్కెట్లో మధ్య దళారీల దోపిడీని అరికట్టడంలో, పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు, పట్టాలు ఇప్పించడంలో కీలకపాత్ర పోషించింది సీపీఐ(ఎం) అని తెలిపారు. తమకు అవకాశం ఇచ్చి గెలిపిస్తే పార్లమెంటులో ప్రశ్నించే గొంతుకనవుతానన్నారు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఈ ప్రాంతంలో అనావృష్టి, వడగళ్ల వర్షంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. జనగామ వ్యవసాయ మార్కెట్ 15 రోజులు మూతపడితే.. సీపీఐ(ఎం) పెద్ద ఎత్తున ఆందోళన చేసి పంటల కొనుగోళ్లు చేయించిందన్నారు. మద్దతు ధర కల్పించి రైతుల పంటలు ప్రభుత్వం కొనుగోలు చేసే విధంగా పోరాటం చేసి విజయం సాధించింది సీపీఐ(ఎం) అన్నారు. మతోన్మాదాన్ని రెచ్చగొట్టి మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తున్న బీజేపీ కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటేనని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అవినీతి కూపంలో కూరుకుపోయిందన్నారు. డబ్బుల సంచులతో వస్తున్న బూర్జువా పార్టీల అభ్యర్థులకు తగిన బుద్ధి చెప్పి.. నిజాయితీగా ప్రజల కోసం పనిచేస్తున్న తమను గెలిపించాలని కోరారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ.. జనగామ ప్రాంతంలో తమ పార్టీ పోరాటాల ఫలితంగా ఇండ్ల స్థలాలు, భూములు సాధించామని, నేడు ఆ ఫలితాలను ప్రజలు అనుభవిస్తున్నారని తెలిపారు. నిజాయితీగా నికరంగా అవినీతికి తావు లేకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం ప్రజలతో మమేకమై పనిచేస్తున్న జహంగీర్‌ను గెలిపించి పార్లమెంట్‌కు పంపించాలని పిలుపునిచ్చారు. జనగామ ప్రాంత ప్రజలకు ఎర్రజెండా పరిపాలన సుపరిచితమని, గతంలో సీపీఐ(ఎం)ను ఆదరించి గెలిపించిన చరిత్ర జనగామ ప్రాంత ప్రజలకు ఉందని వివరించారు. జనగామ ప్రాంత ప్రజలు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి జహంగీర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఇవి అహల్య, సాంబరాజు యాదగిరి, నాయకులు విజేందర్, జోగు ప్రకాష్, బొట్ల శేఖర్, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, సీఐటీయూ రాష్ట్ర నాయకులు యాటల సోమన్న తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు అభ్యర్థుల ఖరారు

(మొదటిపేజీ తరువాయి)

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

లోక్‌సభ ఎన్నికల వేడిరాజుకుని వారాలు గడిచిన తర్వాత...కాంగ్రెస్ తమ అభ్యర్థులను ఆలస్యంగా ప్రకటించింది. కరీంనగర్ లోక్‌సభ స్థానానికి వెలిచాల రాజేందర్‌రావు, ఖమ్మానికి రామసాయం రాఘురామ్‌రెడ్డి, హైదరాబాద్‌కు మహమ్మద్ వలిఉల్లా సమీర్ అభ్యర్థిత్వాలను ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ బుధవారం ప్రకటించారు. వీటితోపాటు వరంగల్, ఖమ్మం, నల్లగొండ గ్రాడ్యుయేట్స్ నియోజవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న పేరును అధిష్టానం ఖరారు చేసింది. త్వరలో ఆ నియోజకవర్గానికి ఉప ఎన్నిక జరగనుంది.

హస్తం పార్టీ ఆ మూడు నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించినా ఎందుకు ఆలస్యం జరిగిందనే చర్చ ఇప్పుడు జోరుగా సాగుతున్నది. దీంతో ఎన్నికల ప్రచారం చేయడంలోనూ వెనుకపట్టు పట్టామనే ఆందోళన నేతల్లో వ్యక్తమవుతున్నది. అభ్యర్థులను ప్రకటించకుండానే ఆ పార్టీ ఆయా స్థానాలకు నామినేషన్లు దాఖలు చేయించడం గమనార్హం. దీంతో కాంగ్రెస్‌లో ఇంత గందరగోళ పరిస్థితులు ఎందుకు వచ్చాయనే చర్చ ఆసక్తి రేకిత్తిస్తోంది. 17 నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించాల్సిన కాంగ్రెస్...ఖమ్మం, కరీంనగర్, హైదరాబాద్ నియోజకవర్గాలకు చివరిదాకా అభ్యర్థులను ప్రకటించకపోవడంతో ఆయా నియోజకవర్గాల నేతలు డీలాపడ్డారు. మిగతా నియోజకవర్గాల్లో ప్రచార హోరు ప్రారంభించిన కాంగ్రెస్ ఆ మూడు నియోజకవర్గాల క్యాడర్‌కు మాత్రం నిరుత్సాహాన్నే మిగిలించింది. అభ్యర్థులను ప్రకటించకపోయినా.....గురువారం నామినేషన్లకు చివరి తేదీ కావడంతో ఆయా నియోజకవర్గాల్లో కొంత మంది ఆశావాహులు నామినేషన్లు వేశారు. హైదరాబాద్ నగర అభ్యర్థి వలీ ఉల్లా ఖాన్ సమీర్‌కు ఎలాంటి ఢోకా లేకపోయినా మిగతా రెండు నియోజకవర్గాల్లో పోటీ తీవ్రంగా కొనసాగింది. ఖమ్మం నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం, ఇద్దరు మంత్రుల మధ్య తీవ్ర పోటీ నెలకొనడంతో అభ్యర్థిని ఖరారు చేయడం రాష్ట్ర నాయకత్వానికి కత్తిమీద సాములా మారింది. మా వాళ్లకు కావాలంటే, మా వాళ్లకు కావాలని వారు పట్టు పట్టడమే ఇందుకు ప్రధాన కారణమైంది. ఖమ్మం సునాయాసంగా గెలిచే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆ ముగ్గురు ఉద్దండులు తమ వారి కోసం పట్టుపట్టారు. దీంతో అధిష్టానం కూడా మీరే తేల్చుకుని రావాలని షరతు పెట్టింది. చిలికి చిలికి గాలి వానలా మారిన ఈ తెగని పంచాయతీ చివరకు కర్నాటక డిప్యూటీసీఎం డీకే శివకుమార్ వద్దకు చేరింది. అప్పటి నుంచి రాఘురామ్‌రెడ్డి పేరు ప్రాచుర్యంలోకి వచ్చినట్టు పార్టీ వర్గాలు అంటున్నాయి. అయితే ఆయన నామినేషన్ కార్యక్రమం మాత్రం సాధాసీదానే జరిగింది. ఆ జిల్లాకు చెందిన మంత్రులు కార్యక్రమానికి హాజరు కాకపోవడం గమనార్హం. కరీంనగర్ నియోజకవర్గ అభ్యర్థి విషయంలోనూ స్థానిక పరిస్థితుల రీత్యా ఆలస్యమైనట్టు తెలుస్తోంది. చివరకు వెలిచాల రాజేందర్ (వెలమ సామాజిక తరగతి) వైపు పార్టీ మొగ్గు చూపింది. ఈ రెండు నియోజవర్గాల్లో సామాజిక సమీకరణాల నేపథ్యంలో కూడా అభ్యర్థుల ప్రకటన ఆలస్యమైందనే ప్రచారం కూడా ఉన్నది. ఖమ్మంలో కమ్మ సామాజిక తరగతికి కరీంనగర్‌లో వెలమ సామాజిక తరగతి ఇవ్వడం ద్వారా ఆయా వర్గాలను ఆకట్టుకోవచ్చు అనేది వ్యూహంగా కనిపిస్తున్నది. కానీ ఖమ్మం మాటలే ఉన్నా కరీంనగర్‌లో కచ్చితంగా వెలమ సామాజికతరగతులకు ఇవ్వడం ద్వారా బీఆర్ఎస్, బీజేపీని దెబ్బకొట్టొచ్చని హస్తం పార్టీ నేతలు అంటున్నారు. ఇవన్నీ ఎలా ఉన్నా...ఈ మూడు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించడంలో ఆలస్యంతోపాటు నిర్లక్ష్యం కూడా జరిగిందనే విమర్శలున్నాయి.

నేడు జేఈఈ మెయిన్ ఫలితాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశంలో ఎన్ఐటీలు, ట్రిపుల్‌ఐటీల్లో ప్రవేశం, ఐఐటీల్లో ప్రవేశాలకు నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు ఎంపిక కోసం నిర్వహించే జేఈఈ మెయిన్ ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) గురువారం విడుదల చేయనుంది. ఈనెల నాలుగు నుంచి 12 వరకు దేశవ్యాప్తంగా నిర్వహించిన జేఈఈ మెయిన్ రెండో విడత రాతపరీక్షలకు 12.57 లక్షల మంది హాజరయ్యారు. జనవరి 27 నుంచి ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు జేఈఈ మెయిన్ మొదటి రాతపరీక్షలను నిర్వహించారు. 12,21,624 మంది దరఖాస్తు చేయగా, 11,70,048 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వారిలో 23 మంది వంద ఎన్టీఏ స్కోర్‌ను సాధించారు. వారిలో పది మంది తెలుగు విద్యార్థులే ఉండడం గమనార్హం. ఇందులో తెలంగాణ విద్యార్థులు ఏడుగురు, ఏపీ విద్యార్థులు ముగ్గురు ఉన్నారు.

కాళేశ్వరం విచారణ షురూ..!

నేటి నుంచి శ్రీకారం

- మరిన్ని వివరాలు కావాలన్న జస్టిస్ పినాకిని ఘోష్
- తొలుత అధికారులతో భేటీ
- కేసీఆర్, హరీశ్ స్టేట్‌మెంట్లు రికార్డు చేసే అవకాశం ?
- ఎన్నికలకు మరింత కాక



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కాళేశ్వరం విచారణ మొదలుకానుంది. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు హైకోర్టు నియమించిన రిటైర్డ్ జస్టిస్ పినాకిని చంద్రఘోష్ బుధవారం హైదరాబాద్ చేరుకున్నారు. ఉన్నతాధికారులు ఆయనకు శంషాబాద్ విమానాశ్రయంలో స్వాగతం పలికారు. రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్సీ జనరల్ బి అనిల్‌కుమార్, ఇతర అధికారులు జస్టిస్ ఘోష్‌ను బూర్గుల రామకృష్ణారావు భవన్(బీఆర్‌ఆర్‌కే భవన్)లోని ఆయన కార్యాలయానికి తీసుకొచ్చారు. సీట్లో కూర్చొపెట్టారు. ఈ సందర్భంగా కొద్దిసేపు స్పెషల్ సెక్రెటరీ, ఈఎన్సీ జనరల్ జస్టిస్ ఘోష్‌తో భేటీ అయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్టు, దానికి సంబంధించిన వివరాలు, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు, పగుళ్లు, సీపేజీలు తదితర అంశాలపై ఘోష్‌కు వివరించారు. విజిలెన్స్‌తోపాటు నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్‌డీఎస్‌ఏ) అధ్యయనానికి సంబంధించిన నివేదికలు సైతం ఇచ్చినట్టు సమాచారం. ఇదంతా పరిశీలించిన ఘోష్, మరిన్ని వివరాలు కావాలని అడిగినట్టు తెలిసింది. గురువారం ఉదయం మరోసారి ఉన్నతాధికారులు, ప్రాజెక్టులో పనిచేసిన సిబ్బందితో ఉదయం 10 గంటలకు భేటీ కావాలని ఘోష్ నిర్ణయించారు. సమగ్ర సమీక్ష అనంతరం మధ్యాహ్నం నుంచి విచారణ చేపట్టే అవకాశం ఉందని తెలిసింది. నిజానికి జస్టిస్ ఘోష్ ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టు లోపాలపై విచారణ ప్రారంభించాల్సి ఉంది. అయితే దాదాపు నెల రోజులు ఆలస్యమైంది. జులై చివరాఖరు వరకు విచారణ సమయాన్ని పెంచే పరిస్థితి ఉన్నట్టు సమాచారం. విచారణ కమిషన్ నివేదికను జూన్ 30లోగా ఇవ్వాలని ప్రభుత్వం చెప్పిన సంగతి తెలిసిందే. ఈమేరకు రాష్ట్ర క్యాబినెట్ తీర్మానం చేసింది. జీవో సైతం జారీ చేసింది. ఈమేరకు గురువారం నుంచి జస్టిస్ ఘోష్ విచారణ అంకాన్ని ప్రారంభించనున్నారు. ప్రాజెక్టు విచారణలో భాగంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు, పంపుహౌజ్‌లు స్వయంగా ఆయన పరిశీలించనున్నారు. ఆయన వెంట సాగునీటి శాఖ ఇంజినీర్లు ఉంటారు. ఆయన అడిగే ప్రశ్నలు, సందేహాలను వారు నివృత్తి చేయాల్సి ఉంటుంది. నేరుగా విజిలెన్స్, ఎన్‌డీఎస్‌ఏ అధికారులతోనూ మాట్లాడే అధికారం జస్టిస్ ఘోష్‌కు ఉంది. అలాగే లేఖలు రాయడం ద్వారా సమాచారం తెప్పించుకోనున్నారు. అవసరమైన వారిని తన కార్యాలయానికి పిలిచి విచారణ చేసే అవకాశమూ ఉంది. విచారణ సందర్భంగా విజిలెన్స్, ఎన్‌డీఎస్‌ఏ విచారించిన వారందరిని జస్టిస్ ఘోష్ సైతం పిలిచే అవకాశం ఉంది. అందరి దగ్గరా స్టేట్‌మెంట్లు తీసుకోనున్నారు. అలాగే మాజీ సీఎం కె.చంద్రశేఖర్‌రావు, మాజీ సాగునీటి శాఖ మంత్రి టి.హరీశ్‌రావు ప్రాజెక్టుకు సంబంధించిన ఆయా అంశాలపై స్టేట్‌మెంట్ రికార్డు చేసే అవకాశాలు ఉన్నాయని విశ్వసనీయ అధికారవర్గాల సమాచారం. అలాగే ఆయా రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలకు సైతం సమయం ఇవ్వనున్నారు. ఫిర్యాదులు సైతం తీసుకోనున్నట్టు తెలిసింది. జ్యుడీషియల్ అధికారాలు కలిగిన ఘోష్ విచారణను వీలైనంత త్వరగా ముగించాలనే తలంపుతో ఉన్నట్టు తెలిసింది.

మరింత పెరగనున్న రాజకీయ వేడి

ప్రస్తుతం రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాజకీయ వేడి భారీగా పెరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టు లోపాలను ఎన్నికల్లో ఎజెండా చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావును కాంగ్రెస్ టార్గెట్ చేస్తున్న విషయం విదితమే. కాళేశ్వరం విచారణ సరిగ్గా ఎన్నికల సమయంలో ప్రారంభం కావడంతో బీఆర్ఎస్ పరిస్థితి ముందు నుయ్యి, వెనుక గొయ్యిలా తయారైంది. ఒకవైపు కల్లకుంట్ల కవిత జైల్లో ఉండటం, జనంలో బీఆర్ఎస్ గ్రాఫ్ దారుణంగా పడిపోయిందనే ప్రచారం నేపథ్యంలో గులాబీ నేతలకు కంటిమీద కునుక లేకపోవడం గమనార్హం. ఆరోపణలు, విమర్శలతో అధికార పార్టీ కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ దాడికి ప్రయత్నం చేస్తున్నప్పటికీ, బీజేపీతో బీఆర్ఎస్‌కు అంతర్లీనంగా ఏదో ఉందనే ప్రచారమూ జరుగుతున్నది. కాళేశ్వరం విచారణ అంకం గురువారం నుంచి ప్రారంభం కానుండటంతో బీఆర్ఎస్‌కు రాజకీయంగా చిక్కులను తెచ్చిపెట్టే అవకాశం ఉందని విశ్లేషకులు అంటున్నారు.

కవిత బెయిల్‌పై తీర్పు రిజర్వ్

(మొదటిపేజీ తరువాయి)

న్యూఢిల్లీ: ఢిల్లీ లిక్కర్ స్కాం ప్రణాళికాబద్ధంగా జరిగిందని ఈడీ ఆరోపించింది. కవితకు వ్యతిరేకంగా బలమైన ఆధారాలు ఉన్నాయని, ఆ ఆధారాలను కోర్టుకు సమర్పించినట్లు తెలిపింది. ఈ కేసుకు సంబంధించి ఆమె ఆధారాలను ధ్వంసం చేయడమే కాకుండా, అప్రూవర్లను బెదిరించారని పేర్కొంది. అందువల్ల ఆమెకు బెయిల్ ఇవ్వొద్దని రౌస్ అవెన్యూ కోర్టును కోరింది. ఈడీ కేసులో కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై మూడో రోజు బుధవారం ఈడీ తరుపున జోహెబ్ హుస్సేన్ దాదాపు గంటన్నర పాటు సుదీర్ఘ వాదనలు వినిపించారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో క్విడ్ ప్రోకో జరిగిందని ఈడీ ఆరోపించింది. ముడుపులు తీసుకొని పాత పాలసీలో 5 శాతంగా ఉన్న కమీషన్‌ను 12 శాతానికి పెంచారని వివరించింది. ఈ స్కాం ద్వారా హెూల్‌సెల్ వ్యాపారంలో దాదాపు రూ. 338 కోట్ల అక్రమ లాభాలు గడించగా, లిక్కర్ వ్యాపారంలో మేజర్ హెూల్‌సెల్లర్‌గా ఉన్న ఇండో స్పిరిట్స్ కంపెనీ రూ.192 కోట్లు లాభం పొందిందన్నారు. ఈ కంపెనీలో కవిత భాగస్వామిగా ఉన్నారని, ఆమె తరపు అరుణ్ రామచంద్ర పిళ్లై ప్రాక్సీగా వ్యవహరించినట్లు నివేదించారు. లిక్కర్ స్కాంతో ప్రజలకు, ప్రభుత్వానికి తీవ్ర నష్టం వాటిల్లిందని వివరించారు. ఆప్ నేతలు విజయ్ నాయర్, మనీష్ సిసోడియా ద్వారా కవిత అనుచరులు బుచ్చిబాబు, అరుణ్ రామచంద్రన్ పిళ్లై వ్యవహారాన్ని నడిపారని తెలిపారు. విజయ్ నాయర్ మద్యం వ్యాపారులతో సమావేశాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ కేసులో ఈడీ వాదనలతో ఏకీభవించిన ట్రయల్ కోర్టు, ఢిల్లీ హైకోర్టు, సుప్రీంకోర్టులు... ఇప్పటికే మనీష్ సిసోడియా, విజయ్ నాయర్, ఇతర సహ నిందితుల బెయిల్ పిటిషన్లు తిరస్కరించినట్లు వివరించారు.

బుచ్చిబాబు లైజేనింగ్ చేశారు

సౌత్ గ్రూప్‌లో కవిత తరపున ఆమె మాజీ సీఏ గోరంట్ల బుచ్చిబాబు లిక్కర్ వ్యాపారాన్ని లైజేనింగ్ చేశారని హుస్సేన్ ఆరోపించారు. కవితకు 33 శాతం వాటాకోసం బుచ్చిబాబు పనిచేసినట్లు తెలిపారు. బుచ్చిబాబు, మాగుంట రాఘవ వాట్సాప్ చాట్స్‌లో సాక్ష్యాధారాలు దొరినట్లు వెల్లడించారు. అనంతరం అప్రూవర్‌గా మారిన మాగుంట రాఘవ సాక్ష్యాలను ధ్రువీకరించారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ముడుపుల ద్వారా ఇండో స్పిరిట్స్ కంపెనీలో కవిత లబ్దిపొందారని స్టేట్మెంట్ ఇచ్చారన్నారు. రాఘవ తన సిబ్బంది గోపీకుమార్‌తో రెండు విడతలుగా రూ.25 కోట్లను బుచ్చిబాబు, అభిషేక్ బోయినపల్లికి ఇచ్చినట్లు అందులో పేర్కొన్నట్లు తెలిపారు. అలాగే లిక్కర్ వ్యాపారంలో భాగం కావాలని శరత్ చంద్రారెడ్డిని అరుణ్ రామచంద్రన్ పిళ్లై సంప్రదించారన్నారు. పిళ్లై సలహాతో శరత్ చంద్రారెడ్డి హైదరాబాద్‌లో కవితను కలిసినట్లు తెలిపారు. లిక్కర్ స్కాంలో అనుకూల మార్పుల కోసం రూ.100 కోట్లు ఇవ్వాలని కేజ్రీవాల్ అడిగినట్లుగా శరత్ చంద్రారెడ్డికి కవిత వివరించారని వాదించారు. రూ.100 కోట్లలో కొంత మొత్తాన్ని ఇచ్చేందుకు శరత్ చంద్రారెడ్డి ముందుకు వచ్చారని ఆధారాలను చూపారు.

ఆ విషయం మాకు అనవసరం

ఎవరు ఏ పార్టీ నుంచి పోటీ చేస్తున్నారు, ఎవరు ఏ పార్టీకి ఎలక్టోరల్ బాండ్లు ఇచ్చారనేది ఈ కేసులో అనవసరమని ఈడీ స్పష్టం చేసింది. అయితే కోర్టు అనుమతితోనే నిందితులు అప్రూవర్లుగా మారారని హుస్సేన్ వాదించారు. అప్రూవర్లను ప్రలోభపెట్టారని అనుమానించడం అంటే, కోర్టు నిర్ణయాన్ని తప్పుపట్టడమే అన్నారు. కవితకు నోటీసులు ఇచ్చాకే అరుణ్ పిళ్లై తాను ఇచ్చిన స్టేట్మెంట్స్ వెనక్కి తీసుకున్నారని నొక్కి చెప్పారు. కవిత ఒత్తిడితోనే అరుణ్ రామచంద్రన్ పిళ్లై వెనుకడుగు వేశారని ఆరోపించారు. అంతేకాక కవిత, కేజ్రీవాల్, మనీష్ సిసోడియా మధ్య అవగాహన ఉందని బుచ్చిబాబు స్టేట్మెంట్ ఇచ్చారు. విజయ్ నాయర్‌తో కలిసి లిక్కర్ పాలసీ తయారు చేశారు. డ్రాఫ్ట్ లిక్కర్ పాలసీ వీళ్ళ దగ్గరకు వచ్చిందన్నారు. ఈ కాపీని విజయ్ నాయర్ బుచ్చిబాబుకి పంపించారని, ఫైనల్‌గా కవిత చెప్పిన అంశాలే లిక్కర్ స్కాంలో పొందుపరిచారని వివరించారు. అలా సౌత్ గ్రూప్ ద్వారా ఇండో స్పిరిట్‌లో అరుణ్ పిళ్లై ద్వారా కవిత లిక్కర్ వ్యాపారంలో భాగమయ్యారని ఆరోపించారు.

కవిత మేనల్లుడిని ఉద్యోగిగా పెట్టారు

కవిత తన మేనల్లుడు మేకా శ్రీ శరన్‌ను ఇండో స్పిరిట్‌లో ఉద్యోగిగా పెట్టారని ఈడీ ఆరోపించింది. ఒక్కరోజు ఉద్యోగానికి హాజరుకాకపోయిన నెలకు రూ.లక్ష జీతం చెల్లించినట్లు తెలిపింది. అయితే ఈ కేసు విచారణ సందర్భంగా ఆయనను విచారణకు పిలిస్తే... 7,8 రోజుల పాటు హాజరు కాలేదని పేర్కొంది. మరోవైపు ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరబిందో కంపెనీ డైరెక్టర్ శరత్ చంద్రారెడ్డి అమాయకుడు కాదని, ఈ వ్యాపారంలో ఆయన ప్రధాన లబ్ధిదారుడని ఈడీ పేర్కొంది. ఈ స్కాంలో రూపకల్పనతో ఆయన ఐదు రిటైల్ జోన్లు పొందారని తెలిపింది. మధ్యలో కవిత తరపు న్యాయవాది రాణా జోక్యం చేసుకొని బుచ్చిబాబు లైజెనింగ్ చేస్తే, ఆయనను ఎందుకు ఈడీ అరెస్ట్ చేయలేదని వాదించారు. దీనికి బదులిస్తూ... బుచ్చిబాబును సీబీఐ అరెస్టు చేసిందని ఈడీ తరపు హుస్సేన్ వివరించారు. జ్యుడీషియల్ కస్టడీలోనే బుచ్చిబాబును జైలు సూపరింటెండెంట్ సమక్షంలో విచారించి స్టేట్మెంట్ రికార్డ్ చేసినట్లు తెలిపారు.

అప్రూవర్లను బెదిరిస్తున్నారు

ఈ కేసులో అప్రూవర్‌గా మారిన సహ నిందితులను తమ వాంగ్మూలాలను వెనక్కి తీసుకోవాలని కవిత బెదిరిస్తున్నారని ఈడీ ఆరోపించింది. సాక్ష్యాలను ధ్వంసం చేశారు, సాక్ష్యులను బెదిరించారని ఆరోపిస్తూ... తన సుదీర్ఘ వాదనలను ముగించింది. అయితే కవిత తరపు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. దాదాపు మూడు రోజులుగా ఈడీ వాదనలు కొనసాగించడంపై అభ్యంతరం తెలిపారు. తాము తన వాదనలను లిఖితపూర్వకంగా రిజాయిండర్ రూపంలో కోర్టుకు సమర్పిస్తామని చెప్పారు. దీంతో ఇరువైపు వాదనలు ముగిస్తున్నట్లు స్పెషల్ జడ్జ్ కావేరి బవేజా వెల్లడించారు. ఈ బెయిల్ పిటిషన్ పై తీర్పును మే 6కు రిజర్వ్ చేశారు.

విదేశాలకు వెళ్లేందుకు అనుమతివ్వండి

ఢిల్లీ లిక్కర్ స్కాంలో అప్రూవర్ గా మారిన కవిత మాజీ సిఏ గోరంట్ల బుచ్చిబాబు ట్రయల్ కోర్టును ఆశ్రయించారు. తాను విదేశాలకు వెళ్లేందుకు అనుమతించాలని కోర్టులో అప్లికేషన్ దాఖలు చేశారు. దీనిపై తర్వలో న్యాయస్థానం ఉత్తర్వులు వెలువరించనుంది.

మే 13న వేతనంతో కూడిన సెలవు : ఎన్నికల కమిషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

లోకసభ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ రోజైన మే 13న వేతనంతో కూడిన సెలవు వర్తిస్తుందని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లోని 17 పార్లమెంటరీ నియోజకవర్గాలు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రయివేటు సంస్థలు, విద్యాసంస్థల్లో పని చేసే సంఘటిత, అసంఘటిత కార్మికులందరికి ఈ సెలవు వర్తిస్తుందని పేర్కొన్నారు. ప్రజాప్రాతినిధ్య చట్టంలోని 135 బి సెక్షన్ ప్రకారం, సంస్థలు, యాజమాన్యాలు ఉత్తర్వులను ఉల్లంఘించి ఉద్యోగులు, కార్మికులకు వేతనం చెల్లించకుంటే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పూసుగుప్ప అడవుల్లో ప్రమాదవశాత్తు పేలిన ఏకే 47

- విధుల్లో ఉన్న 81 సీఆర్పీఎఫ్ డీఎస్పీ మృతి



నవతెలంగాణ-చర్ల

గుప్పాడుల్లో ప్రమాదవశాత్తు ఏకే 47 పేలి సీఆర్పీఎఫ్ 81 బెటాలియన్‌కు చెందిన అసిస్టెంట్ కమాండెంట్ శేషగిరిరావు(47) మృతిచెందారు. పోలీసు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం మావోయిస్టు యాంటీ ఆపరేషన్‌లో భాగంగా అడవుల్లో కూంబింగ్ కోసం జవాన్ల బృందం వెళ్లింది. తిరిగి వస్తున్న క్రమంలో సీఆర్పీఎఫ్ 81 బెటాలియన్ క్యాంపుకు కేవలం 500 మీటర్ల దూరంలో జవాన్ శేషగిరిరావు జారి కింద పడిపోయారు. ఈ క్రమంలో తన చేతిలో ఉన్న ఏకే 47 గన్ మిస్ ఫైర్ అయి కమాండెంట్ ఛాతీ కింద భాగంలో నుంచి బుల్లెట్ దూసుకెళ్లింది. వెంటనే అతన్ని జవాన్లు క్యాంప్‌కు, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం సుమారు 73 కిలోమీటర్లు దూరంలో ఉన్న భద్రాచలం ఏరియా ఆస్పత్రికి తీసుకెళుండగా మార్గమధ్యంలో మృతిచెందారు. కాగా, ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. శేషగిరిరావు స్వస్థలం ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపూర్ జిల్లాగా తెలిసింది. అయితే, భార్య ఉద్యోగరీత్యా సాఫ్ట్‌వేర్ కావడం వారు హైదరాబాద్‌లో స్థిర నివాసం ఏర్పరచుకున్నట్టు సమాచారం. 81 బెటాలియన్ అధికారుల ఫిర్యాదు మేరకు చర్ల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. విధుల పట్ల ఎంతో అంకితభావంతో ఉండే కమాండెంట్ ప్రమాదవశాత్తు మృతిచెందడంతో 81 బెటాలియన్ కమాండెంట్ మీనాతో పాటు 151 బెటాలియన్ కమాండెంట్ ప్రద్యుమెన్ కుమార్, చర్ల సీఐ రాజు వర్మ, ఎస్ఐలు టివిఆర్ సూరి, నర్సిరెడ్డి సిబ్బంది తీవ్ర దిగ్భ్రాంతిని తెలియజేస్తూ కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

- మరో ఇద్దరికి గాయాలు




నవతెలంగాణ-పీఏపల్లి

కారు అదుపు తప్పి రోడ్డు పక్కన మెట్రో వాటర్ గేట్‌వాల్‌కు ఢీకొట్టడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. మరో ఇద్దరికి గాయాలైన సంఘటన నల్లగొండ జిల్లా పీఏపల్లి మండలంలోని కోదాడ- జడ్చర్ల హైవేపై ఘణపురం స్టేజి సమీపంలోని ఏఎమ్మార్పీ కాల్వ వద్ద బుధవారం జరిగింది. గుడిపల్లి ఎస్ఐ నర్సింహ్మలు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాదులోని యాకూత్ పురాకుచెందిన మహమ్మద్ జహీర్(23) అతని స్నేహితురాలు మధిహ, అతని షాప్ యజమాని మహమ్మద్ అజార్, సమీరా బేగంతో కలిసి బుధ వారం ఉదయం నాగార్జునసాగర్‌కు వెళ్తున్నారు. మార్గమధ్యంలో పీఏపల్లి మండలం ఘణపురం స్టేజి సమీపంలో ఏఎమ్మార్పీ కాల్వ కల్వర్టు వద్ద కారు అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న మెట్రో వాటర్ గేట్‌వాల్ దిమ్మెకు బలంగా ఢీకొట్టింది. వాహనం నడుపుతున్న అజార్(32), సమీరా బేగం(25) అక్కడికక్కడే మృతిచెందారు. జహీర్, అతని స్నేహితురాలు మధిహకు తీవ్ర గాయాలు కావడంతో దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాదుకు తరలించారు.అజర్ అన్న మహ్మద్ ఫరీద్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తులో ఉంది.

మానేరు డ్యామ్‌లో మునిగి తండ్రీకొడుకు మృతి

- కరీంనగర్ జిల్లా గుండ్లపల్లిలో విషాదం



నవతెలంగాణ - తిమ్మాపూర్

ఇద్దరు కుమారులకు ఈత నేర్పించేందుకు తండ్రి డ్యామ్‌కు వెళ్లగా.. విషాదం వెంటాడింది. నీటిలో తండ్రీకొడుకు మునిగిపోయి మృతిచెందారు. ఈ విషాద ఘటన కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని లోయర్ మానేరు డ్యామ్‌లో బుధవారం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గన్నేరువరం మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన ఎస్ఆర్‌కే పాఠశాల కరస్పాండెంట్ చాడ రంగారెడ్డి(46) ఇద్దరు కొడుకులతో కలిసి తిమ్మాపూర్ మండలం వచ్చునూరు గ్రామ సమీపంలోని మానేరు డ్యాంలో ఈతకు వెళ్లారు. పెద్ద కొడుకు ఒడ్డుపై కూర్చోగా, చిన్న కొడుకు చైతన్యానంద(9), రంగారెడ్డి నీటిలోకి దిగారు. ఈత కొడుతుండగా ప్రమాదవశాత్తూ ఇద్దరూ నీటిలో మునిగిపోయారు. గమనించిన పెద్ద కొడుకు కేకలు వేయగా స్థానికులు అక్కడికి చేరుకున్నారు. అప్పటికే నీటమునిగి చనిపోయిన వారిని బయటికి తీశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

తడిసిన ప్రతి ధాన్యం గింజనూ కొంటాం

రైతులు అధైర్యపడొద్దు

- మద్దతు ధరకు కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి
- కొనుగోళ్లలో కోతలు విధిస్తే కఠిన చర్యలు : రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ, ఫుడ్ అండ్ సివిల్ సప్లైస్ కమిషనర్ డీఎస్ చౌహాన్
- ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన



నవతెలంగాణ-జనగామ

"అకాల వర్షాలకు పంట తడిసిన రైతులు ఆందోళన చెందొద్దు.. తడిసిన ప్రతి ధాన్యం గింజనూ కొనుగోలు చేస్తాం.. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధరకు అమ్ముకోవాలి. వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకుని మోస పోవద్దు.. కేంద్రాల్లో నిర్వహించే కొనుగోళ్లలో కోతలు విధిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం" అని రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ, ఫుడ్ అండ్ సివిల్ సప్లైస్ కమిషనర్ డీఎస్ చౌహన్ అన్నారు.జనగామ జిల్లాలో బుధవారం కమిషనర్ విస్తృతంగా పర్యటించారు . పెంబర్తి, లింగాలఘణపురం మండ లంలోని నెల్లుట్ల గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్‌తో కలిసి కమిషనర్ డీఎస్ చౌహన్ సందర్శించి, ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పర్యవేక్షించారు. పెంబర్తి పీఏసీఎస్ కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. తదనంతరం రిజిస్టర్‌లను తనిఖీ చేసి, బుర్రి చంద్రమౌళి అనే రైతుకు తానే స్వయంగా ఫోన్ కాల్ చేసి అమ్మిన ధాన్యానికి డబ్బులు జమ చేయబడ్డాయా..? ఏమైనా కోతలు జరిగాయా..? కొనుగోలు కేంద్రంలో ఏమైనా ఇబ్బందులు ఎదుర య్యాయా..? అని అడిగారు. ఆ రైతు స్పందిస్తూ సకాలంలో డబ్బులు పడ్డాయని, కొనుగోలు కేంద్రంలో ఎటువంటి ఇబ్బందులు కలగలేదని తెలిపారు.

లింగాలగణపురం మండలం నెల్లుట్ల ఐకేపీలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలుకు సంబంధించిన రిజిస్టర్‌లను పరిశీలించి, రైతు అడ్రస్సు,సెల్ నెంబరు నమోదు చేయాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉన్న ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, రైతులతో మాట్లాడారు. రైతుల విజ్ఞప్తి మేరకు అదనంగా సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం,సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్‌తో కలిసి రాష్ట్ర సివిల్ సప్లైస్ కమిషనర్ డీఎస్ చౌహన్ డీపీసీ అధికారులు, డీపీఎంలు, ఏపీఎంలు, సీఈఓలు, రైస్ మిల్లర్లలతో ధాన్యం కొనుగోళ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 7 వేల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.

ఇప్పటి వరకు ఎనిమిది లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, రైతులు ఎలాంటి ఆందోళన చెందొద్దని తెలిపారు. తడిసిన ప్రతి ధాన్యం గింజనూ మద్దతు ధరకే కొనుగోలు చేస్తామన్నారు. ధాన్యాన్ని మిల్లర్లకు తరలించడమే కాకుండా రైతు ఖాతాలో నగదు జమయ్యే వరకు అధికారులు బాధ్యత వహించాలన్నారు. జిల్లాలో రా రైస్ మిల్లులు 42, బాయిల్డ్ రైస్ మిల్లులు 18తో మొత్తంగా 60 రైస్ మిల్లులు ఉన్నాయన్నారు. సీఎంఆర్ లక్ష్యాలను వేగవంతం చేయాలని, ధాన్యంలో కోతలు పెట్టకూడదని మిల్లర్లను ఆదేశించారు. మిల్లుల్లో హమాలీలను అధిక సంఖ్యలో నియమించుకొని ధాన్యం బస్తాలను అన్ లోడింగ్ చేయాలని తెలిపారు. అదే విధంగా ధాన్యం విక్రయాలపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కేంద్రం నిర్వాహకులు అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా వాతావరణ పరిస్థితులను బట్టి రైతులకు సూచనలు ఇస్తూ నిరంతర పర్యవేక్షణ చేపట్టాలన్నారు.తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. డీపీసీ అధికారులు టీంల వారీగా మండలంలోని నాలుగు పీపీసీ కేంద్రాలను సందర్శించి,అక్కడి రైతులకు ధాన్యం కొనుగోళ్లు, తేమ శాతం, విక్రయాల పై అవగాహన కల్పించాలన్నారు. కొనుగోళ్లు చేసిన వెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని సూచించారు.కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ.. జిల్లాలో ఐకేపీ ద్వారా 109, ప్రాథమిక సహకార సంఘాల ద్వారా 86 మొత్తంగా 195 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఇప్పటివరకు 6,049 రైతుల వద్ద 33,696 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, 2,029 మంది రైతులకు 24.22 కోట్ల నగదును వారి ఖాతాలలో జమ చేశామని తెలిపారు. అలాగే 4,395 టార్పాలిన్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో వానాకాలం సీఎంఆర్ డెలివరీ 47 శాతంతో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉందని తెలిపారు.

బియ్యానికి బదులు గోధుమ రవ్వ...

తృణధాన్యాలను అన్నానికి బదులుగా ఆహారంలో తీసుకోవాలని నిపుణులు చెబుతుంటారు. మధుమేహం ఉన్నవారు ఎక్కువగా బ్రౌన్ రైస్ తీసుకుంటూ ఉంటారు. అలాగే రాత్రి భోజనానికి అన్నం తగ్గించి చపాతీలను, పుల్కాలను తీసుకుంటూ ఉంటారు. గోధుమ రవ్వలో ఫైబర్, ప్రొటీన్, మాంగనీస్, మెగ్నీషియం, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. ఇవి జీర్ణశక్తి స్థాయిని పెంచుతాయి. దీనిని తీసుకోవడం వల్ల కలిగే లాభాల గురించి తెలుసుకుందాం.

బరువు తగ్గేందుకు..

గోధుమ రవ్వలోని అధిక ఫైబర్ బరువు పెరగకుండా పనిచేస్తుంది. ఆకలిని తగ్గిస్తుంది. అతిగా తినడం కంట్రోల్ కాగానే బరువు కూడా తగ్గే అవకాశం ఉంటుంది. అలాగే ఇందులోని సంక్లిష్ట కార్బోహైడ్రేట్లు శక్తిని అందిస్తాయి.



ఎముకల ఆరోగ్యానికి..

గోధుమ రవ్వలో మెగ్నీషియం, భాస్వరం వంటి ముఖ్యమైన ఖనిజాలు ఉన్నాయి. ఇవి ఎముకల దృఢత్వానికి ఎంతో ఉపయోగపడ్తాయి.

ఉల్లిగడ్డను ఇలా వాడితే..

'ఉల్లి చేసిన మేలు తల్లి కూడా చేయదు' అనే సామెత ఊరికే రాలేదు. అంతలా ఉల్లిగడ్డలో మంచి ఔషధ గుణాలున్నాయి. అందులోనూ జుట్టు రాలిపోతుందనే వారికి చక్కటి పరిష్కారం ఉల్లిగడ్డ. దీన్ని ఆయుర్వేదంలో కూడా ఎన్నో వాటికి ఉపయోగిస్తారు. ఇందులో ఉండే సల్ఫర్ వల్ల జుట్టు బాగా పెరుగుతుంది. ఈ సల్ఫర్ రక్త ప్రవాహాన్ని పెంచడంతో పాటు కొల్లాజెన్ ఉత్పత్తిలో ముఖ్యమైన



పాత్ర పోషిస్తుంది.

ఉల్లి రసం, బాదం నూనె మిశ్రమాన్ని జుట్టుకు బాగా పట్టించి మసాజ్ చేసి ఓ అరగంట పాటు అలా వదిలేయాలి. ఆ తర్వాత గాఢత తక్కువగా ఉన్న షాంపూతో తలస్నానం చేయాలి. ఇలా క్రమం తప్పకుండా చేస్తే మీకు చక్కటి ఫలితం కనిపిస్తుంది. అలాగే ఉల్లి రసం జుట్టును సాఫ్ట్ చేయడంతో పాటు జుట్టు రాలడాన్ని నివారిస్తుంది.

ఉల్లి రసం, ఆలీవ్ ఆయిల్ కూడా జుట్టు రాలడాన్ని నివారిస్తుంది. ఈ మిశ్రమాన్ని తలకు బాగా రాసి, మసాజ్ చేసి ఓ 30 నిమిషాలు అలా వదిలేయండి. ఆ తర్వాత తేలికపాటి షాంపూతో శుభ్రం చేసుకోవాలి. వారానికి ఒక్కసారైనా ఇలా చేస్తే మీకు మంచి ఫలితం కనిపిస్తుంది.

ఉల్లి రసం, నిమ్మరసం కాంబినేషన్ కూడా జుట్టుకు మంచి కండీషనర్‌గా పని చేస్తుంది. దీంతో జుట్టు రాలడంతో పాటు మృదువుగా తయారవుతాయి. ఈ మిశ్రమాన్ని తలకు రాసి, మసాజ్ చేసి ఓ 15 నిమిషాలు అలా వదిలేయాలి. ఆ తర్వాత షాంపూతో జుట్టును కడిగేయాలి.

ఉల్లిపాయ-పెరుగు కాంబినేషన్ కూడా జుట్టు రాలడాన్ని తగ్గించి సాఫ్ట్‌గా తయారుచేస్తుంది. ఈ రెండింటి మిశ్రమాన్ని తలకు రాసి ఓ 45 నిమిషాలు అలా వదిలేయాలి. ఆ తర్వాత షాంపూతో తలస్నానం చేయాలి.

పోషకాల గని

క్యాబేజీలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి మూలకాలకు క్యాబేజీ ఒక స్టోర్‌హౌస్. ఇంకా విటమిన్ సి, థయమిన్, నియాసిన్, ఫోలేట్ వంటి పోషకాలూ ఎక్కువే. ఇందులో ఫైబర్ కంటెంట్ కూడా ఉంది. రెగ్యులర్‌గా దీనిని తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్ స్థాయి తగ్గుతుంది. ఈ కూరగాయలు తరచూ తింటే గుండె జబ్బులు రాకుండా అడ్డుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. హైబీపీ ఉన్నవారు క్యాబేజీని ప్రతిరోజు తినాలి. దీనిలో పొటాషియం అధికంగా ఉంటుంది. రక్తనాళాల్లో రక్తం ప్రశాంతంగా ప్రవహించేలా చేస్తుంది. కాబట్టి హైబీపీ అదుపులో ఉంటుంది. అంతేకాదు చర్మ సౌందర్యానికి క్యాబేజీ మేలు చేస్తుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహించి చర్మాన్ని కాపాడుతుంది. ఈ పోషకాల గనితో కొన్ని వంటకాలు మీ కోసం...



క్యాబేజీ 65.. :



కావలసిన పదార్థాలు : పొడుగ్గా తరిగిన క్యాబేజీ పావు కిలో, కార్న్ ఫ్లోర్ మూడు టీ స్పూన్లు, మైదాపిండి మూడు టీ స్పూన్లు, శనగపిండి రెండు టీ స్పూన్లు, అల్లం వెల్లుల్లి పేస్ట్ ఒక స్పూన్. ఉప్పు తగినంత, కారం ఒక టీ స్పూన్, గరం మసాలా అర టీ స్పూన్, కరివేపాకు ఒక రెమ్మ, తరిగిన పచ్చిమిర్చి మూడు, నూనె డీప్ ఫ్రై కి సరిపడా..

తయారీ విధానం : ముందుగా ఒక గిన్నెలో క్యాబేజీ తురుముని తీసుకోవాలి. అందులో శనగపిండి, అల్లం వెల్లుల్లి పేస్టు, ఉప్పు, కారం, గరం మసాలా వేసి, కొద్దిగా నీళ్ల వేసి పకోడీ పిండిలాగా కలుపుకోవాలి. తరువాత బాండీలో నూనె పోసి వేడి చేయాలి. నూనె బాగా కాగిన తర్వాత తగినంత క్యాబేజీ మిశ్రమాన్ని తీసుకుంటూ మీడియం మంటపై ఎర్రగా కరకరలాడేలాగా వేపుకోవాలి. తర్వాత అదే నూనెలో పచ్చిమిర్చి, కరివేపాకు వేయించుకోవాలి. వేయించి పెట్టుకున్న క్యాబేజీ 65లో కలుపుకోవాలి. దీనిని భోజనంలోకి సైడ్ డిష్ గాను తీసుకోవచ్చు.. సాయంత్రం పూట స్నాక్స్ గాను తినొచ్చు. పిల్లలు ఎంతో ఇష్టంగా తింటారు.

క్యాబేజీ కంది పచ్చడి :

కావాల్సిన పదార్థాలు : క్యాబేజీ - రెండున్నర కప్పులు, పచ్చికొబ్బరి - పావు కప్పు, చింతపండు - చిన్న నిమ్మకాయ సైజు, వెల్లుల్లి - నాలుగైదు రెబ్బలు, కరివేపాకు - రెండు రెబ్బలు. కందిపప్పు - పావు కప్పు, ధనియాలు, జీలకర్ర - కొద్దిగా, పచ్చిమిర్చి - పది, వెల్లుల్లి - నాలుగు రెబ్బలు.

తయారీ విధానం : క్యాబేజీని సన్నగా తరుక్కొని అయిదు నిమిషాలు ఉడికించుకోవాలి. తర్వాత స్టవ్ మీద కళాయి పెట్టి కొద్దిగా నూనె వేసి వేయించి తీసుకోవాలి. అదే కళాయిలో కందిపప్పు, ధనియాలు, వెల్లుల్లి, జీలకర్ర, పచ్చిమిర్చి సన్న సెగ



మీద వేయించుకోవాలి. అవి ఎర్రగా వేగాక తీసి మిక్సీ జార్లో వేయాలి. ఆ మిక్సీ జార్‌లో పచ్చి కొబ్బరి, చింతపండును కూడా వేసి మిక్సీ పట్టాలి. తర్వాత వేయించిన క్యాబేజీని కూడా వేసి మరీ మెత్తగా కాకుండా గ్రైండ్ చేసుకోవాలి. పచ్చడి మరీ మెత్తగా చేస్తే అంత టేస్టు ఉండదు. కాబట్టి కాస్త బరకగానే గ్రైండ్ చేసుకోవాలి. ఆ తర్వాత పచ్చడిని తాలింపు పెడితే... ఎంతో టేస్టీగా ఉండే క్యాబేజీ కంది పచ్చడి రడీ. ఇది వేడి అన్నంలో కలుపుకొని తింటే రుచి అదిరిపోతుంది.

క్యాబేజీ ఆమ్లెట్ :

కావాల్సిన పదార్థాలు : క్యాబేజీ తురుము - ఒక కప్పు, గుడ్లు - మూడు, శనగపిండి - పావు కప్పు, కార్న్ ఫ్లోర్ - రెండు స్పూన్లు, ఉల్లిపాయల తరుగు - పావు కప్పు, పచ్చిమిర్చి - మూడు, కొత్తిమీర తరుగు - మూడు స్పూన్లు, మిరియాల పొడి - చిటికెడు, ఉప్పు - రుచికి సరిపడా.

తయారీ విధానం : క్యాబేజీని సన్నగా తురుము కోవాలి. ఆ తురుమును ఒక గిన్నెలో వేయాలి. అదే గిన్నెలో ఉల్లిపాయల తరుగు, పచ్చిమిర్చి తరుగు కూడా వేసి బాగా కలపాలి. అందులోనే శనగపిండి,



కార్న్ ఫ్లోర్, కొత్తిమీర తరుగు, రుచికి సరిపడా ఉప్పు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంలో కోడిగుడ్లను కొట్టి బాగా గిలకొట్టాలి. ఇప్పుడు స్టవ్ మీద పెనం పెట్టి నూనె వేయాలి. నూనె వేడెక్కాక మొత్తం మిశ్రమాన్ని ఆమ్లెట్లా వేసి పైన మిరియాల పొడిని చల్లాలి. మూత పెట్టి ఆమ్లెట్‌ను ఉడకనివ్వాలి. రెండో వైపు కూడా కాల్చుకుని తీసి సర్వ్ చేసుకోవాలి.

క్యాబేజీ ఇడ్లీ :

ఎక్కువమంది అల్పాహారంగా తినేది ఇడ్లీనే. ఎప్పుడూ ఒకే రకమైన ఇడ్లీ తినే కన్నా.. ఒకసారి క్యాబేజీ ఇడ్లీని ప్రయత్నించండి. ఇది చాలా టేస్టీగా ఉంటుంది.

కావాల్సిన పదార్థాలు : ఇడ్లీ పిండి - ఒక కప్పు, క్యాబేజీ తురుము - అరకప్పు, జీలకర్ర - అర స్పూను, ఉల్లిపాయ - ఒకటి, పచ్చిమిర్చి - రెండు, పసుపు - చిటికెడు, అల్లం వెల్లుల్లి పేస్టు - అర స్పూను, శనగపప్పు - ఒక స్పూను, ఉప్పు - రుచికి సరిపడా, నూనె - తగినంత

తయారీ విధానం : క్యాబేజీని సన్నగా తరిగి



పక్కన పెట్టుకోండి. ఇప్పుడు స్టవ్ మీద బాండీ పెట్టి కాస్త నూనె వేయండి, ఆ నూనె వేడెక్కాక క్యాబేజీ తురుమును వేయించి దగ్గరగా అయ్యాక తీసి పక్కన పెట్టుకోండి, ఇప్పుడు అదే బాండీలో ఒక స్పూన్ నూనె వేసి ఎండుమిర్చి, శనగపప్పు, మినపప్పు, ఆవాలు, జీలకర్ర వేసి వేయించండి. అలాగే సన్నగా తరిగిన ఉల్లిపాయలు, పచ్చిమిర్చిని వేసి వేయించండి. అందులో పసుపు పొడి, అల్లం వెల్లుల్లి పేస్టు వేసి బాగా కలపండి. తర్వాత ముందుగా వేయించి పెట్టుకున్న క్యాబేజీని కూడా వేసి బాగా కలపండి. రుచికి సరిపడా ఉప్పు, కారం వేసుకొని బాగా కలపండి. పైన మూత పెట్టి ఐదు నిమిషాలు ఉడికించండి. క్యాబేజీ మెత్తగా అయ్యి దగ్గరగా అవుతుంది. ఇప్పుడు కొత్తిమీర జల్లుకొని స్టవ్ ఆఫ్ చేయాలి. ఈ కూర చల్లారాక ముందుగా రెడీ చేసుకున్న ఇడ్లీ పిండిలో ఈ క్యాబేజీ మిశ్రమాన్ని కలిపి పది నిమిషాల పాటు పక్కన వదిలేయండి. ఇప్పుడు ఇడ్లీ ప్లేట్లకు నూనె రాసుకుని ఇడ్లీ పిండి మిశ్రమాన్ని వేయండి. వాటిని ఆవిరిపై ఉడికించండి. ఇడ్లీ కుక్కర్‌ను వాడినా మంచిదే. పది నిమిషాల తర్వాత చూస్తే ఇడ్లీలు రెడీ అవుతాయి.

క్యాబేజీ ఫ్రైడ్ రైస్ :

అన్నం - ఒక కప్పు, తరిగిన క్యాబేజీ - రెండు కప్పులు, పచ్చి బఠానీలు - పావు కప్పు, పచ్చి మిర్చి - రెండు, నూనె - రెండు టేబుల్ స్పూన్లు, వెల్లులి రెబ్బలు - రెండు లేదా మూడు, వెనిగర్ - అర టీస్పూన్, కారం - అర టీస్పూన్, ఉప్పు - రుచికి తగినంత.

తయారీ విధానం : ముందుగా కళాయిలో నూనె వేసి వేడి చేయాలి. నూనె వేడయ్యాక తరిగిన వెల్లుల్లి, పచ్చిమిర్చి వేసి వేయించాలి. తర్వాత క్యాబేజీ తురుము, పచ్చి బఠానీలు కూడా వేసి రెండు మూడు నిమిషాలు వేయించాలి. ఇప్పుడు కొద్దిగా వెనిగర్ వేసి క్యాబేజీ కొద్దిగా బంగారు రంగులోకి వచ్చే వరకు వేయించాలి. అనంతరం అన్నం, కారం, ఉప్పు వేసి బాగా కలుపుతూ రెండు నిమిషాలు వేయించాలి. తర్వాత కొద్దిగా కొత్తిమిరతో గార్నిష్ చేస్తే క్యాబేజీ ఫ్రైడ్ రైస్ రెడీ.

అమ్మాయిలదే హవా

(మొదటిపేజీ తరువాయి)

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ వార్షిక ఫలితాలను బుధవారం హైదరాబాద్‌లోని ఇంటర్ బోర్డులో విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా విడుదల చేశారు. ఈ ఫలితాల్లో అమ్మాయిలే హవా కొనసాగించారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరంలోనూ వారే పైచేయి సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 4,78,723 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 2,87,261 (60.01 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. ఇందులో 2,41,682 మంది అమ్మాయిలు పరీక్షలకు హాజరుకాగా, 1,65,190 (68.35 శాతం) మంది ఉత్తీర్ణత పొందారు. 2,37,041 మంది అబ్బాయిలు పరీక్షలు రాస్తే, 1,22,071 (51.50 శాతం) మంది పాసయ్యారు. అంటే అబ్బాయిల కంటే అమ్మాయిలు 16.85 శాతం మంది అధికంగా ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం జనరల్ విభాగంలో 4,30,413 మంది పరీక్షలు రాస్తే, 2,62,829 (61.06 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. ఇందులో 2,17,716 మంది అమ్మాయిలు పరీక్షలకు హాజరుకాగా, 1,49,331 (68.59 శాతం) మంది ఉత్తీర్ణత పొందారు. 2,12,697 మంది అబ్బాయిలు పరీక్షలు రాయగా, 1,13,498 (53.36 శాతం) మంది పాసయ్యారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఒకేషనల్ విభాగంలో 48,310 మంది పరీక్ష రాస్తే, 24,432 (50.57 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. ఇందులో 23,966 మంది అమ్మాయిలు పరీక్షలు రాయగా, 15,859 (66.17 శాతం) మంది ఉత్తీర్ణత పొందారు. 24,344 మంది అబ్బాయిలు పరీక్షలు రాస్తే, 8,573 (35.21 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు.

ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 5,02,280 మంది పరీక్షలకు హాజరుకాగా, 3,22,432 (64.19 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. ఇందులో 2,47,358 మంది అమ్మాయిలు పరీక్షలు రాస్తే, 1,79,412 (72.53 శాతం) మంది ఉతీర్ణత పొందారు. 2,54,922 మంది అబ్బాయిలు పరీక్షలు రాయగా, 1,43,020 (56.10 శాతం) మంది పాసయ్యారు. ద్వితీయ సంవత్సరంలోనూ అబ్బాయిల కంటే అమ్మాయిలు 16.43 శాతం మంది అధికంగా ఉత్తీర్ణత పొందారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం జనరల్ విభాగంలో 4,01,445 మంది పరీక్షలకు హాజరుకాగా, 2,78,856 (69.46 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. ఇందులో 2,05,381 మంది అమ్మాయిలు పరీక్షలు రాయగా, 1,55,500 (75.71 శాతం) మంది ఉత్తీర్ణత పొందారు. ఒకేషనల్ జనరల్ విభాగంలో 42,723 మంది పరీక్షలు రాస్తే, 27,287 (63.86 శాతం) మంది విద్యార్థులు పాసయ్యారు. ఇందులో 21,853 మంది అమ్మాయిలు పరీక్షలకు హాజరు కాగా, 17,327 (79.28 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. 20,870 మంది అబ్బాయిలు పరీక్షలు రాయగా, 9,960 (47.72 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ బోర్డు పరీక్షల నియంత్రణాధికారి (సీవోఈ) జయప్రదబాయి, జాయింట్ సెక్రెటరీ వై శ్రీనివాస్, సీజీజీ డైరెక్టర్ జనరల్ రాజేంద్ర నిమ్జే తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి సప్లిమెంటరీ ఫీజు చెల్లింపు ప్రారంభం

ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు వచ్చేనెల 24 నుంచి ప్రారంభం కానున్నాయి. జూన్ ఒకటో తేదీ వరకు నిర్వహిస్తారు. ప్రతి రోజూ ఉదయం, మధ్యాహ్నం రెండు విడతల్లో పరీక్షలు జరుగుతాయి. గురువారం నుంచి పరీక్ష ఫీజు చెల్లింపు ప్రక్రియ ప్రారంభం కానుంది. ఫీజు చెల్లింపునకు తుది గడువు వచ్చేనెల రెండో తేదీ వరకు ఉన్నది. గురువారం నుంచి రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమవుతుంది. దరఖాస్తు చేసేందుకు తుది గడువు వచ్చేనెల రెండో తేదీ వరకు ఉన్నది. రీకౌంటింగ్ కోసం ప్రతి పేపర్‌కూ రూ.100, రీవెరిఫికేషన్ కోసం ప్రతి పేపర్‌కూ రూ.600 చెల్లించాల్సి ఉంటుంది. విద్యార్థులు http://tsbie.cgg.gov.in వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ సేవలను వినియోగించుకోవాలని ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా తెలిపారు. మార్కుల మెమోలను బుధవారం సాయంత్రం నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. షార్ట్ మెమోలను కాలేజీ లాగిన్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఆ వెబ్‌సైట్ నుంచి కలర్ ప్రింట్‌ఔట్ తీసుకోవాలని కోరారు.

ఫస్టియర్‌లో రంగారెడ్డి, సెకండియర్‌లో ములుగు అగ్రస్థానం

ఇంటర్ ఫలితాల్లో ప్రథమ సంవత్సరంలో రంగారెడ్డి, ద్వితీయ సంవత్సరంలో ములుగు జిల్లాలు అగ్రస్థానంలో నిలిచాయి. ఇంటర్ ప్రథమ సంవత్సరం జనరల్ విభాగంలో రంగారెడ్డి నుంచి 71,297 మంది పరీక్షలు రాయగా, 51,121 (71.7 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. ఇందులో 37,576 మంది అబ్బాయిలు పరీక్షలు రాస్తే, 25,242 (67.18 శాతం) మంది పాసయ్యారు. 33,721 మంది అమ్మాయిలు పరీక్షలకు హాజరుకాగా, 25,879 (76.74 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. 71.58 శాతం ఉత్తీర్ణత సాధించి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రెండో స్థానంలో నిలిచింది. ఈ జిల్లా నుంచి 64,828 మంది పరీక్షలు రాయగా, 46,407 (71.58 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. 70.01 శాతంతో ములుగు జిల్లా మూడో స్థానంలో ఉన్నది. ఈ జిల్లా నుంచి 1,717 మంది పరీక్షలు రాస్తే, 1,202 (70.01 శాతం) మంది పాసయ్యారు. 34.81 శాతం ఉత్తీర్ణతతో కామారెడ్డి జిల్లా అట్టడుగున నిలిచింది. ఈ జిల్లా నుంచి 7,658 మంది పరీక్షలకు హాజరుకాగా, 2,666 (34.81 శాతం) ఉత్తీర్ణత నమోదైంది. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఒకేషనల్ విభాగంలో 72.96 శాతం ఉత్తీర్ణతతో నారాయణపేట జిల్లా అగ్రస్థానంలో, 39.9 శాతం ఉత్తీర్ణత సాధించి సూర్యాపేట జిల్లా చివరిస్థానంలో నిలిచాయి.

ఇంటర్ ద్వితీయ సంవత్సరం జనరల్ విభాగంలో 82.95 శాతం ఉత్తీర్ణతతో ములుగు జిల్లా అగ్రస్థానంలో నిలిచింది. ఈ జిల్లా నుంచి 1,695 మంది పరీక్షలు రాస్తే, 1,406 (82.95 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. ఇందులో 928 మంది అబ్బాయిలు పరీక్షలు రాయగా, 729 (78.56 శాతం) మంది ఉత్తీర్ణత పొందారు. 767 మంది అమ్మాయిలు పరీక్షలకు హాజరుకాగా, 677 (88.27 శాతం) మంది పాసయ్యారు. 79.31 శాతం ఉత్తీర్ణతతో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రెండో స్థానంలో ఉన్నది. ఈ జిల్లా నుంచి 58,933 మంది పరీక్షలకు హాజరైతే, 46,742 (79.31 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. 77.63 శాతం ఉత్తీర్ణతతో రంగారెడ్డి జిల్లా మూడో స్థానంలో నిలిచింది. ఈ జిల్లా నుంచి 64,759 మంది పరీక్షలు రాస్తే, 50,273 (77.63 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం జనరల్ విభాగంలో 44.29 శాతం ఉత్తీర్ణత సాధించి కామారెడ్డి జిల్లా అట్టడుగున నిలిచింది. ఈ జిల్లా నుంచి 7,234 మంది పరీక్షలు రాస్తే, 3,204 (44.29 శాతం) మంది ఉత్తీర్ణత పొందారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ విభాగంలో 80.44 శాతం ఉత్తీర్ణతతో నారాయణపేట జిల్లా ప్రథమ స్థానంలో ఉన్నది. 52.48 శాతం ఉత్తీర్ణతతో నిజామాబాద్ జిల్లా అట్టడుగున నిలిచింది.

జెండర్ వారీగా ఇంటర్ ఫలితాలు

ఫస్టియర్	హాజరు	ఉత్తీర్ణత	శాతం
అమ్మాయిలు	2,41,68	1,65,190	68.35
అబ్బాయిలు	2,37,04	1,22,071	51.50
మొత్తం	4,78,723	2,87,261	59.9
సెకండియర్			
అమ్మాయిలు	2,47,358	1,79,412	72.53
అబ్బాయిలు	2,54,92	1,43,020	56.10
మొత్తం	5,02,280	3,22,432	64.31

ఇంటర్ జనరల్ విభాగం ఫలితాలు (శాతంలో...)

సంవత్సరం	ఫస్టియర్			సెకండియర్		
	హాజరు	ఉత్తీర్ణత	శాతం	హాజరు	ఉత్తీర్ణత	శాతం
2024	4,30,413	2,62,829	61.06	4,01,445	2,78,856	69.46
2023	4,33,082	2,72,208	62.85	3,80,920	2,56,241	67.27
2022	4,14,380	2,68,763	64.85	3,92,258	2,69,431	68.68
2021	2,09,911	4,09,911	100	4,07,684	4,07,684	100
2020	4,31,358	2,63,464	61.08	3,74,492	2,60,806	69.64

కోర్సుల వారీగా ఇంటర్ ఫలితాలు

కోర్సు	ఫస్టియర్			సెకండియర్		
	హాజరు	ఉత్తీర్ణత	శాతం	హాజరు	ఉత్తీర్ణత	శాతం
ఎంపీసీ	2,19,782	1,50,597	68.52	2,17,829	1,60,865	73.85
బైపీసీ	93,363	62,875	67.34	1,04,180	70,338	67.52
సీఈసీ	92,682	38,676	41.73	1,06,915	47,904	44.81
హెచ్ఈసీ	9,859	3,113	31.57	9,699	4,220	43.51
ఎంఈసీ	14,296	7,221	50.51	16,533	9,909	59.93

గ్రేడ్ల వారీగా వివరాలు

గ్రేడ్	ఫస్టియర్	సెకండియర్
ఎ	1,86,025	1,94,311
బి	68,985	78,003
సి	23,968	25,900
డి	8,283	8,020

ఇంటర్ ఫలితాల వివరాలు

	హాజరు	ఉత్తీర్ణత	శాతం	ఫెయిల్
ప్రథమ	4,78,723	2,87,261	60.01	1,91,462
ద్వితీయ	5,02,280	3,22,432	64.19	1,79,848
మొత్తం	9,81,003	6,09,693	62.1	3,71,310

రాష్ట్రంలోని పది విశ్వవిద్యాలయాలకు ఉపకులపతుల (వీసీ)లకు గడువు ముగిసేలోపు సకాలంలో కొత్త వీసీలను నియమిస్తామని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లో తనను కలిసిన విలేకర్లతో ఆయన మాట్లాడుతూ వచ్చేనెల 13న పార్లమెంటు ఎన్నికల పోలింగ్ తర్వాత కసరత్తును వేగవంతం చేస్తామన్నారు. ఈసీ అనుమతితో సెర్చ్ కమిటీలను వేస్తామని అన్నారు.

జిల్లాల వారీగా ఇంటర్ ఫలితాలు (జనరల్ విభాగం)

జిల్లా	ఫస్టియర్ శాతం	జిల్లా	సెకండియర్ శాతం
1. రంగారెడ్డి	71.7	1. ములుగు	82.95
2. మేడ్చల్	71.58	2. మేడ్చల్	79.31
3. ములుగు	70.01	3. రంగారెడ్డి	77.63
4. ఖమ్మం	63.84	4. కరీంనగర్	74.39
5. కరీంనగర్	63.41	5. ఖమ్మం	74.2
6. హన్మకొండ	62.41	6. హన్మకొండ	73.23
7. హైదరాబాద్-1	62.14	7. కొమరంభీం	72.06
8. కొమరంభీం	61.55	8. జయశంకర్	69.89
9. ఆదిలాబాద్	61.05	9. భద్రాద్రి కొత్తగూడెం	69.73
10. హైదరాబాద్-2	59.06	10. నల్లగొండ	68.45
11. జయశంకర్	58.61	11. హైదరాబాద్-1	67.12
12. హైదరాబాద్-3	58.52	12. నిర్మల్	66.17
13. సిరిసిల్ల	57.79	13. ఆదిలాబాద్	65.75
14. నల్లగొండ	57.2	14. హైదరాబాద్-3	65.59
15. భద్రాద్రి కొత్తగూడెం	56.39	15. సంగారెడ్డి	65.57
16. నిర్మల్	56.05	16. రాజన్న సిరిసిల్ల	65.5
17. మహబూబాబాద్	55.72	17. మహబూబాబాద్	65.14
18. సంగారెడ్డి	55.29	18. జనగామ	64.99
19. జనగామ	55.18	19. హైదరాబాద్-2	64.85
20. మహబూబ్‌నగర్	53.94	20. వనపర్తి	64.75
21. జోగులాంబ గద్వాల	53.48	21. జగిత్యాల	64.29
22. వికారాబాద్	53.11	22. మహబూబ్‌నగర్	64.21
23. వనపర్తి	52.78	23. జోగులాంబ గద్వాల	62.82
24. వరంగల్	51.69	24. సూర్యాపేట	62.74
25. జగిత్యాల	51.69	25. యాదాద్రి భువనగిరి	62.64
26. యాదాద్రి భువనగిరి	51.04	26. వరంగల్	62.27
27. నిజామాబాద్	49.95	27. వికారాబాద్	61.42
28. సూర్యాపేట	49.42	28. సిద్ధిపేట	61.08
29. సిద్ధిపేట	48.77	29. నిజామాబాద్	59.59
30. మెదక్	47.18	30. మంచిర్యాల	59.53
31. పెద్దపల్లి	46.31	31. పెద్దపల్లి	59.32
32. మంచిర్యాల	46.29	32. నాగర్‌కర్నూల్	59.06
33. నాగర్‌కర్నూల్	45.57	33. మెదక్	57.49
34. నారాయణపేట	44.3	34. నారాయణపేట	53.81
35. కామారెడ్డి	34.81	35. కామారెడ్డి	44.29

ఓడిస్తారనే కాంగ్రెస్ ప్రమాణాలు

నాలుగు నెలల పాలనలో ముఠా రాజకీయాలు.. తిట్లు

- నామినేషన్ గడువు ముగుస్తున్నా అభ్యర్థిని ప్రకటించలేని స్థితి
- నామను గెలిపిస్తే నెత్తినున్న కాంగ్రెస్ కండ్లు దిగుతాయి
- మోడీకి భయపడే మంత్రివర్గంలో మైనార్టీకి నో చాన్స్ : బీఆర్ఎస్ అభ్యర్థి నామ నామినేషన్ సభలో మాజీ మంత్రి హరీశ్‌రావు



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఆరు గ్యారంటీలను అమలు చేయలేని కాంగ్రెస్‌ను లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు తుక్కు తుక్కుగా ఓడిస్తారనే భయంతోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దేవునిపై ప్రమాణాలు చేస్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. నామినేషన్ల గడువు గురువారంతో ముగుస్తున్నా అభ్యర్థిని ప్రకటించలేని స్థితిలో ఆ పార్టీ ఉందని ఎద్దేవా చేశారు. నాలుగు నెలల పాలనలో ముఠా రాజకీయాలు.. తిట్లు తప్ప మరేవీ లేవన్నారు. రేవంత్‌రెడ్డి.. ఆగస్టు 15వ తేదీలోపు రుణమాఫీ చేయకపోతే రాజీనామా చేయాలన్నారు. బీఆర్ఎస్ ఖమ్మం లోక్‌సభ అభ్యర్థి నామ నాగేశ్వరరావు నామినేషన్ సందర్భంగా బుధవారం స్థానిక సీక్వెల్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన పార్లమెంటరీ ముఖ్యనాయకుల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. ఖమ్మం ప్రజలు తాగు, సాగునీటి కోసం అల్లాడుతుంటే వీరు మాత్రం టిక్కెట్ల కోసం ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడుతున్నారన్నారు. జిల్లాలో నీటి ఎద్దడి రావద్దనే తమ పాలనలో సీతారామ ప్రాజెక్టుకు నిధులు కేటాయించామన్నారు. కాంగ్రెస్ వస్తే మార్పు వస్తుందనుకుంటే ఈ జిల్లాలో ముగ్గురికే నౌకరీ వచ్చిందన్నారు. నెత్తికెక్కిన కాంగ్రెస్ కండ్లు దిగాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావును గెలిపించాలని పిలుపునిచ్చారు.

'బస్సు' తప్ప మిగతావన్నీ తుస్సే..!

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ విస్మరించింది.. ఒక్క ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం తప్ప మిగతావన్నీ తుస్సే అని హరీశ్‌రావు అన్నారు. అధికారంలోకి రాగానే రూ.4వేలు ఇస్తామన్న పింఛన్ ఏమైందని ప్రశ్నించారు. మహిళలకు రూ.2,500 ఇస్తా అన్నారు.. ఆ మేరకు ఒక్కో మహిళకు కాంగ్రెస్ రూ.10వేల బాకీ పడిందని తెలిపారు.

రేవంత్ వచ్చాక రాష్ట్రంలో లక్ష పెండ్లిళ్లు అయ్యాయి. ఆ వధువులందరికీ లక్ష తులాల బంగారం ఈ ప్రభుత్వం బాకీ పడిందన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గడగడపకు వెళ్లండి.. ప్రజలు మిమ్మల్ని ఆదరిస్తారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఒక్క మైనార్టీ మంత్రి కూడా లేరన్నారు. మోడీకి భయపడే రేవంత్ తన క్యాబినెట్‌లో మైనార్టీలకు అవకాశం ఇవ్వలేదని గమనించాలన్నారు. లంబాడీలు సైతం నిర్లక్ష్యానికి గురయ్యారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఒక్క ఎంపీ టిక్కెట్ కూడా మాదిగలకు కేటాయించ లేదన్నారు. తనను తాను ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా చెప్పుకునే రేవంత్ ఎప్పటికైనా బీజేపీలోకి వెళ్లే అవకాశం ఉందని ఆరోపించారు. ప్రజాపాలన అన్న సీఎం ఒక్కరోజు ప్రజలను కలిసి ఆ తర్వాత గేట్లు మూయించారని చెప్పారు.

బీఆర్ఎస్ బీజేపీకి బీ టీమైతే కవిత జైల్లో ఉండేది కాదు

మాజీ మంత్రి పువ్వాడ, వద్దిరాజు, నామ

పథకాలపై ప్రశ్నిస్తే కాంగ్రెస్ ఎన్నికల కోడ్‌ను సాకుగా చూపుతోందని మరో మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలనే కేసీఆర్ బస్సు యాత్ర చేపట్టారని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. బీఆర్ఎస్ బీజేపీకి ఎప్పుడూ బీ టీమ్‌గా లేదు.. అలా ఉంటే కవిత జైల్లో ఉండేవారు కాదన్నారు. అందరం కలిసి మే 13 వరకు కష్టపడాలని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ, జిల్లా పార్టీ అధ్యక్షుడు తాతా మధుసూదన్, జెడ్పీ చైర్మెన్ లింగాల కమల్‌రాజ్, మేయర్ పునుకొల్లు నీరజ, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, కందాల ఉపేందర్‌రెడ్డి, వనమా వెంకటేశ్వర్లు, మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

దేవుండ్లపై కాదు.. కుటుంబ సభ్యులపై ఒట్టేయ్

నవతెలంగాణ- మహబూబ్‌నగర్

"ఓట్ల కోసం దేవుడి మీద ఒట్టు వేయడం కాదు.. మీ కుటుంబ సభ్యులపై ఒట్టు వేసి నిజం చెప్పు రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ హామీలన్నీ బోగస్ హామీలే.. ఇవాళ కాంగ్రెస్ అన్ని వర్గాల్లో నమ్మకాన్ని కోల్పోయింది" అని బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే.అరుణ విమర్శించారు. మహబూబ్‌నగర్‌లోని తన స్వగృహంలో బుధవారం మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. అధికారం కోసం హామీలు ఇవ్వడం.. మోసం చేయడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందని విమర్శించారు. హామీలు అమలు చేయని కాంగ్రెస్‌కు ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్నా రేవంత్‌రెడ్డి ఆరుసార్లు పాలమూరు జిల్లాకు వచ్చారంటే కాంగ్రెస్‌కు ఓటమి భయం మొదలైందన్నారు. రేవంత్ రెడ్డి జిల్లాకు ఏం చేశారో చెప్పకుండా.. తనపై అడ్డగోలుగా మాట్లాడుతున్నారని, ఆయన తిట్టడమే కాకుండా.. ఆయన చెంచాలతో నీతి వాక్యాలు పలికిస్తున్నారని అన్నారు. ఓట్ల కోసం దేవుళ్ల మీద ఒట్లు వేస్తారా.. ఇదెక్కడి నీచ రాజకీయం అంటూ ఆమె ప్రశ్నించారు.

'పిరమైన' ప్రధాని మోడీ

ఎన్డీఏ కూటమికి 200, ఇండియా కూటమికి 150 సీట్లు కూడా దాటవు

- బీజేపీని ఓడించే దమ్ము లేకే కేరళ నుంచి రాహుల్ పోటీ
- 'మల్కాజిగిరి' బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులు వలస పక్షులు : రోడ్డు షోలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

నవతెలంగాణ-సిటీబ్యూరో


మోడీ అధికారంలోకి వచ్చాక అన్ని ధరలూ పెరిగాయి.. అందుకే ఆయన్ను ప్రజలందరూ ప్రియమైన ప్రధాని కాదు.. పిరమైన ప్రధాని అని అంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. బీజేపీ, కాంగ్రెస్ తరపున 'మల్కాజిగిరి' పార్లమెంట్ బరిలో నిలిచిన ఎంపీ అభ్యర్థులిద్దరూ వలస పక్షులే అని, వారికి ఓట్లేస్తే గెలిచిన తర్వాత కనబడరని ఈటల రాజేందర్, పట్నం సునితా మహేందర్‌రెడ్డిని ఉద్దేశించి అన్నారు. ఆలోచించి ఓటేయాలని ప్రజలను కోరారు. బీఆర్ఎస్ మల్కాజిగిరి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ సందర్భంగా బుధవారం మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్ సమీపంలో జరిగిన రోడ్డు షోలో కేటీఆర్ మాట్లాడారు. బీజేపీని అడ్డుకునే దమ్ము ఒక్క బీఆర్ఎస్‌కే మాత్రమే ఉందని, 2014, 2019లోనూ తామే అడ్డుకున్నామని గుర్తు చేశారు. గడిచిన పదేండ్లలో తెలంగాణ, హైదరాబాద్‌కు బీజేపీ ఏమీ చేయలేదన్నారు. తమ ప్రభుత్వం గడిచిన పదేండ్లలో 36 ఫ్లైఓవర్లు కడితే, ఉప్పల్, అంబర్‌పేట రెండు ఫ్లైఓవర్లను కూడా కట్ట చేతకాని బీజేపీకి ఓట్లు అడిగేందుకు సిగ్గు ఉందా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చాక సిలిండర్ ధర రూ.1100 అయిందని, లీటర్ రూ.70 ఉన్న పెట్రోల్ రూ.110 అయిందని, అన్ని ధరలూ పెరిగాయన్నారు. మోడీ 400 సీట్లు వస్తాయని బిల్డప్ ఇస్తున్నారని, పోటీ చేసేదే 420 సీట్లలో అన్నారు. ఎన్డీఏ కూటమికి 200, ఇండియా కూటమికి 150 సీట్లు కూడా దాటవని జోస్యం చెప్పారు. దొంగలను శ్రీరాముడు గెలిపించమనడు అన్నారు. తాము ఓట్ల కోసం మతాన్ని వాడుకోలేదని, మైనార్టీలు తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని కోరారు. మోడీ అక్షింతలు పంపిస్తే.. కేసీఆర్ దేశం మొత్తం తినడానికి బియ్యం పంపించారన్నారు. రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్‌కు 10 పార్లమెంట్ స్థానాలు ఇస్తే.. వాళ్లే మనల్ని బతిమిలాడే పరిస్థితి వస్తుందని, మళ్లీ రాష్ట్రంలో కేసీఆరే రాజకీయాలను శాసించే పరిస్థితి వస్తుందని చెప్పారు.

మోడీకి మేలు చేసేందుకు కాంగ్రెస్ డమ్మీ అభ్యర్థులు

బడే భాయ్ మోడీకి మేలు చేసేందుకు చోటే భాయ్ రేవంత్ రెడ్డి మల్కాజ్‌గిరితోపాటు చాలా చోట్ల డమ్మీ అభ్యర్థులను బరిలో దింపారని కేటీఆర్ అన్నారు. రాహుల్ గాంధీ చౌకిదార్ చోర్ హై అంటే.. రేవంత్ రెడ్డి మోడీ హమారా బడే భాయ్ అంటారని వ్యాఖ్యానించారు. బీజేపీని ఓడించే దమ్ములేని కాంగ్రెస్‌కు ఓటు వేసి వృథా చేయొద్దన్నారు.













Printed And Published By Nandayala Narsimha Reddy On Behalf Of Navatelangana Printers Private Limited, Printed At Nava Telangana Printers Private Limited Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State, Published At Navatelangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State. Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60887.